

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

15-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 315, పేజీలు : 10+6 వెల : 6.50



ద.మ రైల్వేకు ఆరు ఇంధన పరిరక్షణ అవార్డులు

అడవులు పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి


# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

## • యువతకు మరింతగా ఉద్యోగావకాశాల కోసం కొత్త ఐటి పాలసీ • వ్యవసాయ రంగంలో మార్కెటింగ్‌కు ఐటి టెక్నాలజీ వినియోగం • గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంటర్నెట్: సిఎం జగన్



**విజయవాడ.డిసెంబరు14ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఐటిపాలసీ అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఐటి రంగంలో విశేషంగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటుగా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వృద్ధి చేసేందుకు కార్యచరణ చేపట్టింది. ఐటి రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఈరంగంపట్ల ఆసక్తిని చూపే విద్యార్థుల కోసం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి చొరవతో మూడు ఐటి సిటీలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా విశాఖ, తిరుపతిలతో పాటుగా ఏపీ పరిధిలో బెంగళూరుకు సమీపంలో ఐటి సిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. అవసరమైన భూసేకరణ, ఆయా ప్రముఖసంస్థలతో ఒప్పందాలు చేస్తున్నారు. ఈ విషయంలో సిఎం జగన్ తరచు సంబంధిత అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. వారికి ఐటి రంగ విస్తరణపై పలుమార్గదర్శకాలు జారీ చేసారు. ఇందుకు సంబంధించి సమాచారశాఖ, రాష్ట్ర సాంకేతికాభివృద్ధిశాఖల అధికారయంత్రాంగం నుంచి అందిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో నిర్దిష్ట కాలవ్యవధిలో ఐటి కాన్సెప్ట్ సిటీలు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలను జారీ చేసారు.

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతిచెందాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ, ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్క్ ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ ≫2

# కన్నాతో నాదెండ్ల భేటీ



## వైఎస్సార్సీ ప్రభుత్వంపై పోరాటానికి చర్చలు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిత్యంపై మరో కొత్త ఆలోచన తలెత్తింది. ఆయన జనసేన పార్టీ వైపుకు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం విస్తృతం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్ బుధవారం సాయంత్రం గుంటూరులో ఆయన ఇంటి వెళ్లి స్వయంగా కలిసారు. ఇది రాజకీయంశాలకు సంబంధించిన కలయిక కాదని, ఆయన తమ మిత్ర పక్షమైన భారతీయ జనతాపార్టీ నేత కావడమే కాకుండా వ్యక్తిగత తనకు మంచిమిత్రుడైనందున ఆయన కలిసినట్లు నాదెండ్ల మనోహర్‌ను కలిసిన అనంతరం మీడియాతో వ్యాఖ్యానించారు. కన్నా లక్ష్మీనారాయణ గతంలో బిజెపి అధ్యక్షుడుగా పనిచేసారు. పార్టీ అధిష్టానం ఆయనను అప్పట్లో అర్ధాంతరంగా ఆ పదవిలో నుంచి తొలగించి సోము వీర్రాజుకు బాధ్యత అప్పగించింది. కన్నా పార్టీ ప్రయోజనాలకన్నా టిడిపి మార్గదర్శనంలో నడుస్తూ ఆ పార్టీ నుంచి వచ్చిన ఎంపీలతో సన్నిహితంగా ఉంటున్నారనే విమర్శలను ఆయన ఇంటబయట ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన పదవిని కోల్పోయి, ఆయనకన్నా ముందుగా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని పొందుతున్నారనుకున్న సోము వీర్రాజు తప్పని సరి పరిస్థితుల్లో ≫2

# రూ. 6వేల కోట్లతో టిడ్కో ఇళ్లు

## మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి



డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీలక్ష్మి

**మంగళగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** గతంలోలేని విధంగా 6వేల కోట్లతో టిడ్కో గృహాల అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీలో రూ.కోటి 38లక్షలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో గృహాల నిర్మాణాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలు మీడియాకు వివరించారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేవలం ఐళ్ళు ఇళ్ళు మాత్రమే నిర్మించారని కేంద్రం చేసిన వ్యాఖ్యలను పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తోసిపుచ్చారు. గత మూడేళ్ళలో లక్షన్నర ఇళ్ళు నిర్మించామని శ్రీలక్ష్మి చెప్పారు. టిడ్కో ఇళ్లల్లో మౌలిక వసతులు పూర్తిచేసిన తర్వాతే లబ్ధిదారులకు వాటిని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ టిడ్కో ఇళ్ళల్లో సమస్యలున్నా...వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 566 ఆరోగ్య కేంద్రాలకు గాను ఇంకా 22మాత్రమే నిర్మించాల్సి ఉందని శ్రీలక్ష్మి తెలిపారు. రాష్ట్రంలో 95శాతం అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణం పూర్తయిందని ఈ అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో ఇళ్ళ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్స్, మున్సిపల్ అధికారులతో పాటు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారని ఆమె అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 566 అర్బన్ హెల్త్ సెంటర్స్ రికార్డు స్థాయిలో పూర్తిచేయడం జరిగిందని ఇవి కాకుండా 189హెల్త్ సెంటర్స్ మరమ్మత్తులు కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ హెల్త్ సెంటర్స్‌లో చిన్నచిన్న వ్యాధులతో పాటు ప్రధానమైన వ్యాధులకు వైద్యులు అందుబాటులో ఉండడంతోపాటు ల్యాబ్స్, ఫార్మసీ, ఆపరేషన్ విధానం, లేబర్ రూమ్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని శ్రీ లక్ష్మి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 62వేల టిడ్కో గృహాలు నిర్మాణం చేయడం జరిగిందని, లబ్ధిదారుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బ్యాంక్‌ల నుండి రుణాలు ఇప్పించి చాలా వరకు లక్షా 50వేల గృహాలు లబ్ధిదారులకు స్వాధీనం చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఇక గతంతో పోల్చుకుంటే గడిచిన ఏడాదిన్నర కాలంలో ముఖ్యమంత్రి 6వేల కోట్లతో టిడ్కో గృహాలను ఓ ప్రత్యేక విధానంలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. ఈ గృహాలలో మౌలిక వసతులులేవని భావించే లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం ≫2

# ఓటమి భయంతో జగన్

## 'ముందస్తు'పై సిఎం ఆలోచనలు

## ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం : చంద్రబాబు



**మంగళగిరి, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీ చిత్తుగాఓడిపోవడం వందకు వెయ్యి శాతం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ మొదలు పెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ వర్గం ఈ వర్గం అని కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇదేం ఖర్మ అంటూ ≫2








బుధవారం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌తో కలసి నడుస్తున్న ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్

## 66 మంది తహసీల్దార్లకు డి. కలెక్టర్లుగా పదోన్నతి

**విజయవాడ, డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 66 మంది తహసీల్దార్, సెక్షన్ అధికారులు, సూపరింటెండెంట్ క్యాడర్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలక్టర్లుగా పదోన్నతులు ఇచ్చింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ జీవోఎంఎస్ నంబరు 747 జారీ చేసారు. వివిధ శాఖల్లో డిప్యూటీ కలెక్టరు క్యాడర్ అధికారుల అవసరం పెరగడం, కొత్తగా 24 రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ శాఖలో 66 కొత్త డిప్యూటీ కలెక్టర్ పోస్టులను మంజూరుచేసింది. ప్రస్తుతం జిల్లాల్లో పనిచేస్తున్న తహసీల్దార్లు, రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర హెచ్‌వోడి కార్యాలయాల్లో పనిచేస్తున్న సెక్షన్ అధికారులు. సూపరింటెండ్‌లకు పదోన్నతులు ఇచ్చి ఈ పోస్టుల్ని భర్తీ చేసింది. పదోన్నతుల కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లను ఎంపిక చేసి 198 మందితో 2022-23 ఆర్థిక సంవత్సరం అడ్‌హక్ ప్యానల్ తయారు చేసింది. ఈ నెల 8న తేదిన జరిగిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) సమావేశంలో జాబితా నుంచి 66 మందిని డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపిక చేసారు. ఆ జాబితాను ప్రభుత్వం ఆమోదించింది. పదోన్న తులు తాత్కాలికమని జీవీలో పేర్కొన్నారు. పదోన్నతులు ≫2

## పిఎసి సభ్యుడిగా విజయసాయి



**విశాఖపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త :** పబ్లిక్ అకౌంట్ కమిటీ(పిఎసి) సభ్యుడుగా వైఎస్సార్సీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నెరవేర్చడంతో పాటు నా వంతు సహకారం అందిస్తానని ట్వీట్టర్ వేదికగా ఆయన తెలియజేశారు.

## ఇప్పటం గ్రామస్థులకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామస్తులకు ఆక్రమణల తొలిగింపు వ్యవహారంలో మరో సారి హైకోర్టులో చుక్కెదురైంది. గతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధించి అధికారులు షోకాజ్ నోటీసును ఇచ్చినప్పటికి, విషయాన్ని గోప్యంగా ఉంచి మధ్యంతర ఉత్తర్వులు పొందడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో 14 మంది ఇప్పటం గ్రామస్తులకు రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆ గ్రామస్తులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసారు. తాజాగా విచారించిన హైకోర్టు ధర్మాసనం గ్రామస్తుల పిటిషన్ డిస్మిస్ చేసింది. సింగిల్ బెంచి తీర్మానాన్ని అమలు చేయాలని ఆదేశించింది.

ఇప్పటంలో రహదారి విస్తరణ పేరుతో అధికారులు తమ ఇళ్ళు, ప్రహరీ గోడలను కూల్చివేస్తున్నారని, ఈ ప్రయత్నాలను నిలుపుదల చేయించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకట నారాయణతో పాటు 13మంది గత నెల 4న హైకోర్టులో అత్యవసర ఫిర్యాదును దాఖలు చేసారు. దాంతో హైకోర్టు తొందరపాటు చర్యలు వద్దని అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. ఇటీవల ఈ వ్యాజ్యం విచారణకు వచ్చింది. ఈ సందర్భంలో ఫిర్యాదు దారులందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వ ≫2



బుధవారం న్యూఢిల్లీలో జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు బహూకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఓటమి భయంతో జగన్

≫ బయటకు వచ్చి తమ సమస్యలపై వర్రిస్తున్నారని అన్నారు. రివర్స్ పాలనపై నేడు యావత్తు రాష్ట్రమే ఇదేం ఖర్మ అని ఆవేదన చెందుతోందని...అందుకే పార్టీ తలపెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని పేర్కొన్నారు.రోజురోజుకు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్న విషయం జగన్‌రెడ్డికి అర్థం అయిందని అందుకే ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు కూడా ఆలోచన చేస్తున్నారని అన్నారు.మేలో ఎన్నికలకు వెళ్లాలా, అక్టోబర్‌లో వెళ్లాలా...లేక 2024వరకు ఆగాల అనే అంశంలో జగన్ ఆలోచనలో పడ్డారని చెప్పారు.రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయడంతో అర్హులకు పెన్షన్లు,ఇతర పథకాలు నిలిపేసి కోతలు పెడుతున్నారన్నారు.నష్టపోయిన వారందరికీ టిడిపి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.జగన్ విధానాలతో అటు రాష్ట్రం,ఇటు ప్రజలు వ్యక్తిగతంగా అప్పుల పాలయ్యారని అన్నారు.13వ తేది వచ్చినా నేటికి ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి గతంలో ఎన్నడూ తలెత్తలేదని గుర్తుచేశారు.నాటి టిడిపి ప్రభుత్వం 12లక్షల ఇళ్ల నిర్మిస్తే...వైస్సార్సీపీ ప్రభుత్వం మూడున్నరేళ్లలో పేదలకు కేవలం 5 లక్షలఇళ్ల మాత్రమే కట్టిన విషయాన్ని ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజలతో చర్చించాలని సూచించారు. దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయంలో అన్ని రాష్ట్రాలకంటే ఏపి వెనుకబడిపోవడానికి కారణం జగన్‌రెడ్డి విధానాలే అని చంద్రబాబు అన్నారు.జగన్‌రెడ్డి వైఫల్యాలు,దోపిడిల కారణంగా వర్గం ఎలా నష్టపోయిందనే విషయాన్ని ఇదేంఖర్మ కార్యక్రమంలో చర్చచేయాలని చంద్రబాబు నాయుడు నేతలకు సూచించారు.

# నాదెండ్ల భేటీ

≫ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు.ఈ పరిణామాల నడుమ కన్నా పార్టీ కార్యకలపాల్లో నామ మాత్రంగా పాల్గొంటున్నారు. సోముతో అంటి ముట్టని వైఖరిలో ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆయన బిజెపి అధ్యక్షునిపై అసంతృప్తికి సంబంధించి రోడ్డెక్కారు.అయితే ఆయన అంతరంగిక జనసేనతో మంతనలు జరుపుతున్నారనే ప్రచారం జరిగింది.ఈ పరిణామాల నడుమ నాదెండ్ల మనోహర్ ఆయనను కలుసుకున్నారు.బిజెపి తమ మిత్రపక్షమైనందున ఇక ఉద్యమాల్లో తమకు అండగా ఉండాలని కన్నాను మర్యాదపూర్వకంగా కలుసుకుని చెప్పానని నాదెండ్ల మీడియాకు తెలిపారు.కన్నా కుడా తాను బిజెపిలోనే ఉన్నానని నాదెండ్ల తనకు మిత్రుడని అందుకు కలిసారానన్నారు.బిజెపితో సఖ్యంగానే ఉంటునే సీనియర్‌నేతలు తమ పార్టీలోకి చేర్చుకునే సంప్రదయానికి తెర తీయాలని ఇటీవల జనసేన భావిస్తోంది.అందులో భాగంగానే కన్నా జనసేనపై ఆసక్తి చూపిస్తున్నట్లు కొందరు ఆయన అనుచరుల సమాచారాన్ని అనుసరించి మనోహర్ నాదెండ్లను కలిసినట్లు చెబుతున్నారు.జనసేన తాజా ఆలోచన విధానానికి సంబంధించి రాజకీయాల్లో తాజా సంఘటన సంచలనం సృష్టించింది.

# 3 ఐటి సిటీలు

≫ వరకు సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కేబుల్ తీసుకుని వెళ్లే విధంగా ఆలోచన చేసి.ముందుకు సాగాలన్నారు.గ్రామ పంచాయతీవరకు అన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్లాలన్నారు.వినియోగదారుడు ఏ సామర్థ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాలన్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.దీనిపై నిర్దిష్టమైన కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు.గ్రామాల్లో నెట్‌వర్క్ పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు.దీని వల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.మానవ జీవన విధానాల్లో ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అత్యంత అవశ్యకంమైనదని ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధిత వ్యవస్థ ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంతాలు ఆధునిక సాంకేతికాంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు.మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై మార్కెటింగ్ పై అవగాహన పెరుగుతుందన్నారు. రైతు ఏ పంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి,సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు.అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు.కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్,ఐటీ,ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్సు ఇవన్ని కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్కులోనే ఉంటాయన్నారు.

విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్,బ్లాక్ చైన్ టెక్నాలజీస్,డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం,నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు.దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు.నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు.పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు,రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.అన్ని అంశాలపై ఆలోచనలు చేసిమంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. కోవిడ్‌లాంటి మహ్మమారి బాగా విస్తృతిలోకి వచ్చిందనుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు. దీనిని కుడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారుఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తూ ఐటీ కాన్సెప్‌సిటీలు ఏర్పాటు చేస్తున్న చోట్ల స్థలసేకరణ జరగాలనా న్నరు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు.వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నారు.

రాష్ట్రంలోని యువతీయువకులందరికి మంచి ఉద్యోగాలను కల్పించే దిశలోనే నూతన ఐటీ -ఎలక్ట్రానిక్ పాలసీని అమలు చేసు_న్నామన్నారు.విశాఖ పట్టణాన్ని దేశంలోనే అతి పెద్ద ఐటీ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిశలో చర్యలు చేపట్టామన్నారు.వైజాగ్ నగరంలోనే హైఎండ్ ఐటీ స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామనా న్నరు.డిజిటల్ లైబ్రరీలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకుని వస్తూ,వర్క్‌ఫ్రం హోమ్ అంశాన్ని బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఐటీ,ఎల క్ట్రానిక్స్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పైన,ఐటీ- ఎలక్ట్రానిక్ పాలసీపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఐటి రంగం లోను,ఎలక్ట్రానిక్స్ రంగంలోను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే పిల్లలకు హైఎండ్ స్కిల్స్ నేర్పించాల్సి వుందన్నారు.హైఎండ్ స్కిల్స్ నేర్పించే కంపెనీలకు,సంస్థలకు పాలసీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీని వల్ల పిల్లల్లో అంతర్జాతీయ స్థాయిలో పని అనుభవం, నైపుణ్యాలు పెరుగు తాయన్నారు.

మనం అమలు చేస్తున్న ఐటీ -ఎలక్ట్రానిక్ పాలసీలో భాగంగా ఏపీలో ఏర్పాటు అయ్యే కంపెనీలకు ప్రతి ఏడాది కుడా ఇన్సెంటివ్ చెల్లిస్తామన్నారు. మొదటి ఏడాది పూర్తవ్వగానే ఆ కంపెనీకి ఇన్సెంటీవులు చెల్లింపులు ప్రారంభమగుతాయన్నారు,మరో మూడేళ్లల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.



బుధవారం ఢిల్లీలో బిఆర్‌ఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

# పదోన్నతి

≫ పొందిన అధికారులంతా వెంటనే వెలగపూడి సచివాలయంలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్‌లో రిపోర్టు చేయాలని జీవోలో స్పష్టం చేసారు.ఒకోసారి ఇంతమంది తహసీల్దార్ క్యాడర్ అధికారులకు పదోన్నతులురావడం రెవెన్యూ శాఖలో చర్చనీయాంశంగా మారింది.గత ఏడాది డిప్యూటీ తహశీల్దార్ల నుంచి తహశీల్దార్లుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున పదోన్నతులు ఇచ్చింది.వీటి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారికి సీఎం జగన్ ప్రభుత్వం కలనెరవేర్చినట్లుగా ప్రమోషన్లు అందజేసింది.

# చుక్కెదురు

≫ న్యాయవాది కోర్టుకు వివరించారు.వారు ఈ విషయాన్ని అపిడవిట్‌లో పేర్కొనలేదని న్యాయమూర్తి దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ క్రమంలో న్యాయమూర్తి ఈ విషయం ఎందుకు అఫిడవిట్‌లో వివరించలేదని ఫిర్యాదుల తరపు న్యాయవాదిని ప్రశ్నించారు.అధికారులు ఫిర్యాదుదారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయం వాస్తవమేనని వారి తరపు న్యాయవాది టీ సాయి సూర్య హైకోర్టులో అంగీకరించారు.ఈ క్రమంలో ఫిర్యాదుదారులు హైకోర్టును తప్పుద్రోవ పట్టించారనే అభియోగంపై వారొక్కరికి రూ.లక్షను న్యాయమూర్తి జరిమానా విధించారు.సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పుపై ఇప్పటం గ్రామస్తులు డివిజన్ బెంచ్‌కు వెళ్ళారు.వారి రిట్ పిటిషన్ డివిజన్ బెంచి కొట్టివేసింది.

# ఇద్దరు మహిళలు దారుణహత్య

**కర్నులు,( ఓర్వకల్ ) డిసెంబరు 14,ప్రభాతవార్త :** ఓర్వకల్ మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు బుదవారం దారుణ హత్యకు గురయ్యారు. బంధువులు,పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ గోగన్న కుమారుడు పెద్ద రామగోవిందు, చిన్న రామగోవిందులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. పోలంపనులో భాగంగా ఈ అన్నదమ్ముల భార్యలు రేణుక, రామేశ్వరమ్మలు పశువుల గడ్డికోసం ఉదయం పోలానికి వెళ్లారు. అయితే సాయంత్రానికి కూడా ఇంటికి రాక పోవడంతో అన్నదమ్ములు వెతుకుంటూ పోల్లానికివెళ్లారు కందిపోలంలో ఇద్దరి భార్యలు మృతదేహాలు పడి వుండడంచూసి బోరున విలపించారు. ఒక మహిళను గోంతు కోసి చంపగా మరోమహిళను తలపై రాళ్లతో కోట్టిచంపారు. మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారా లేదా ఎమైనా కుంటుంబ కలహాలు ఉన్నాయా అనేకోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

15-12-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె జ్యేష్ఠ

సప్తమి రా.08-53; పుబ్బ తె.03-51

వర్జ్యం ఉ.10-34 ల 12-17

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:165 | DAY - KUIL SERIES Dr No:165 |
| 1st Prize Rs.100000/- 485721 | 1st Prize Rs.100000/- 846463 |
| 2nd Prize Rs.7000/- 12700 | 2nd Prize Rs.7000/- 32283 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06358 09751 10258 17390 24950 | 04204 09883 15975 17081 25372 |
| 79103 79993 84850 87514 99633 | 38956 41082 90665 99560 99582 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0107 0227 0709 2602 6608 7747 7785 | 1137 1705 3235 3378 4196 6058 6468 |
| 8016 8227 8435 | 9093 9565 9881 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3271 4632 4899 5665 6409 7611 7937 | 0260 1847 2749 3442 3707 5223 5390 |
| 7997 8368 8777 | 5770 5971 8057 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 2446 4106 5688 6999 7841 8815 | 0163 1626 3388 5007 6761 7525 8622 |
| 0242 2617 4196 5786 7015 7940 8844 | 0207 1651 3466 5082 6764 7565 8709 |
| 0399 2626 4220 5904 7064 8032 8858 | 0313 1864 3512 5514 6893 7622 8714 |
| 0467 2749 4259 6031 7132 8128 8895 | 0480 2048 3845 5625 6926 7699 8800 |
| 0528 2775 4594 6062 7145 8148 9025 | 0509 2108 3993 5756 6977 7733 8847 |
| 0609 2851 4712 6109 7259 8155 9221 | 0541 2112 4013 5763 7065 7856 9041 |
| 1016 2895 4842 6148 7270 8219 9383 | 0609 2254 4016 6031 7138 7892 9192 |
| 1176 2962 4846 6199 7282 8352 9493 | 0864 2350 4043 6231 7208 7938 9229 |
| 1329 3549 4886 6200 7307 8413 9553 | 0947 2531 4339 6292 7352 8013 9414 |
| 1340 3779 4949 6276 7474 8541 9671 | 0973 3033 4549 6474 7391 8121 9877 |
| 1645 3867 5071 6423 7478 8624 | 1284 3066 4584 6557 7403 8218 |
| 1684 3894 5224 6549 7613 8636 | 1319 3071 4614 6639 7406 8291 |
| 1690 3916 5228 6625 7650 8690 | 1386 3224 4653 6674 7427 8427 |
| 2066 3942 5231 6788 7759 8693 | 1479 3265 4709 6702 7436 8496 |
| 2400 4045 5446 6996 7804 8703 | 1537 3343 4899 6758 7448 8558 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:165 | DAY - VAIRAM SERIES Dr No:24 |
| 1st Prize Rs.100000/- 911760 | 1st Prize Rs.50000/- 369534 |
| 2nd Prize Rs.7000/- 17653 | 2nd Prize Rs.7000/- 22895 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11990 20815 25924 31528 50350 | 08574 09578 11752 15904 33312 |
| 54236 72026 74280 76897 88244 | 41936 63470 89436 92695 96564 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0207 1255 1271 1536 1607 4382 5716 | 0042 2063 2081 2485 6004 6166 7671 |
| 7342 7646 8931 | 8501 8723 8944 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1017 1063 1267 2046 3865 4084 6158 | 0089 1105 1236 2329 2427 2571 6934 |
| 7807 8067 8922 | 7006 7015 8200 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0277 1615 3059 4891 5935 7541 9097 | 0010 0975 2486 3681 5843 7033 8624 |
| 0375 1658 3232 4907 6094 7560 9383 | 0148 1099 2578 4015 5872 7035 8842 |
| 0659 1876 3291 5032 6101 7587 9427 | 0207 1261 2667 4086 5922 7129 8910 |
| 0771 1924 3366 5096 6279 7624 9537 | 0438 1275 2810 4092 5984 7150 8956 |
| 0817 1926 3409 5177 6285 7817 9748 | 0470 1290 2881 4422 6214 7161 9319 |
| 0959 2079 3662 5184 6411 7910 9752 | 0561 1374 2898 4624 6224 7516 9361 |
| 1004 2102 3759 5258 6616 7980 9793 | 0564 1525 3018 4669 6226 7849 9542 |
| 1043 2246 3887 5272 6689 8145 9860 | 0618 1709 3061 4779 6266 7902 9661 |
| 1047 2418 3931 5484 6783 8203 9880 | 0620 1844 3193 4986 6423 8003 9681 |
| 1084 2583 4021 5535 7288 8417 9973 | 0697 1848 3204 5145 6492 8146 9959 |
| 1110 2648 4023 5596 7379 8449 | 0754 2140 3209 5221 6535 8159 |
| 1264 2696 4177 5606 7386 8484 | 0839 2157 3275 5338 6583 8224 |
| 1280 3001 4341 5631 7436 8573 | 0864 2319 3484 5500 6640 8293 |
| 1297 3005 4358 5661 7439 8646 | 0925 2404 3549 5744 6786 8317 |
| 1610 3035 4551 5819 7443 9064 | 0965 2476 3561 5791 6956 8338 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:165 | DAY - VISHNU SERIES Dr No:165 |
| 1st Prize Rs.50000/- 657842 | 1st Prize Rs.50000/- 132153 |
| 2nd Prize Rs.7000/- 45345 | 2nd Prize Rs.7000/- 85517 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01242 05809 09632 12120 17847 | 06296 06847 10767 13974 27548 |
| 27341 30286 36577 60112 96925 | 29886 38096 39236 62263 98395 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0468 1789 2218 3121 3650 4683 4976 | 0389 1800 1981 5676 6233 6652 6814 |
| 7478 8968 9473 | 6999 9458 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0443 1290 1393 3668 4446 6674 6696 | 1032 3553 4320 5763 6170 6363 7512 |
| 9534 9775 9912 | 7641 8510 9275 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1236 2869 4264 6083 7947 9061 | 0023 1492 3373 4638 5905 7249 9008 |
| 0217 1328 2938 4783 6122 8074 9114 | 0051 1504 3385 4825 6009 7434 9075 |
| 0340 1351 2992 4848 6275 8082 9129 | 0109 1535 3389 4860 6293 7508 9268 |
| 0441 1665 3123 4917 6278 8095 9193 | 0468 1563 3503 5028 6299 7622 9338 |
| 0478 1866 3157 4967 6461 8097 9219 | 0476 1676 3652 5119 6359 7736 9407 |
| 0594 1941 3274 5007 6548 8262 9242 | 0518 1730 3668 5145 6386 7788 9493 |
| 0667 1965 3307 5045 6692 8718 9343 | 0519 1757 3863 5230 6456 7937 9645 |
| 0739 2087 3588 5047 6901 8744 9689 | 0729 1991 3932 5362 6495 8024 9765 |
| 0890 2190 3844 5376 7005 8752 9712 | 1006 2334 4005 5367 6557 8189 9801 |
| 0898 2241 3922 5435 7092 8906 9783 | 1027 2425 4279 5450 6600 8250 9955 |
| 0977 2499 4134 5441 7389 8928 | 1130 2795 4322 5464 6637 8359 |
| 0990 2535 4170 5457 7424 8932 | 1174 2885 4340 5508 7019 8474 |
| 1123 2740 4175 5844 7687 8943 | 1231 2904 4446 5605 7127 8571 |
| 1184 2753 4185 5983 7712 9021 | 1325 2973 4472 5657 7164 8744 |
| 1193 2852 4200 6005 7945 9036 | 1462 3305 4575 5878 7172 8754 |

| ROSA DEER PEARL WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:165 | DAY - DEER SERIES Dr No:165 |
| 1st Prize Rs.100000/- 527846 | 1st Prize Rs.100000/- 838529 |
| 2nd Prize Rs.7000/- 03705 | 2nd Prize Rs.7000/- 43069 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03216 23965 25799 29255 41662 | 06135 06584 12312 30283 52851 |
| 45923 54981 55868 77863 99690 | 56617 62719 91319 92503 94873 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0657 1290 2276 3459 4895 5344 5906 | 1442 3470 4390 4833 6001 6025 7185 |
| 7575 7895 7927 | 7569 8042 9197 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0854 1668 1918 2669 4512 5100 6689 | 0286 1736 2040 5370 5978 6565 7151 |
| 7235 8506 9589 | 7389 7626 8020 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1497 3110 4481 5441 7298 8851 | 0171 1423 3127 4859 6474 7545 9074 |
| 0029 1572 3514 4497 5468 7309 8877 | 0181 1434 3157 4990 6773 7571 9082 |
| 0093 1657 3516 4582 5540 7358 9028 | 0219 1485 3194 5143 6870 7605 9372 |
| 0181 1725 3601 4625 5639 7596 9039 | 0333 1809 3293 5268 6896 7646 9417 |
| 0271 1943 3790 4632 5679 7649 9114 | 0355 1876 3594 5389 6908 7836 9506 |
| 0313 2071 3795 4643 5843 7790 9200 | 0387 1943 3598 5465 6984 7840 9520 |
| 0455 2123 3919 4697 6212 7891 9304 | 0447 2069 3618 5538 7105 7956 9596 |
| 0499 2192 3952 4715 6385 7966 9343 | 0493 2158 3713 5539 7210 7962 9645 |
| 0637 2253 3954 4745 6422 8301 9512 | 0581 2173 3748 5562 7223 7987 9701 |
| 0893 2486 3958 4833 6488 8358 9981 | 0696 2279 3774 5696 7399 8075 9801 |
| 0925 2553 4105 4921 6595 8390 | 0860 2297 3896 5931 7402 8526 |
| 1028 2657 4322 5097 6639 8426 | 0881 2347 4133 6065 7421 8551 |
| 1363 2791 4442 5120 6722 8442 | 1040 2585 4155 6236 7468 8737 |
| 1407 3020 4455 5253 7132 8593 | 1226 2945 4803 6330 7512 8738 |
| 1480 3105 4468 5264 7277 8671 | 1363 3030 4820 6469 7533 8885 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:165 | DAY - MANI SERIES Dr No:24 |
| 1st Prize Rs.50000/- 318206 | 1st Prize Rs.50000/- 356593 |
| 2nd Prize Rs.7000/- 18314 | 2nd Prize Rs.7000/- 82611 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08298 15307 21932 47420 64714 | 07359 09442 09615 14126 24103 |
| 68973 71258 78382 90254 90700 | 31127 31878 51177 69543 72773 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0275 0588 0782 3261 3936 5166 5816 | 1367 1977 4172 4576 5062 7024 7640 |
| 7548 7914 8593 | 7860 9344 9844 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0748 0926 0932 3340 3462 6864 7115 | 1923 2171 3466 3516 4299 5365 6499 |
| 8059 8207 9585 | 6879 8031 8455 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1433 3427 4599 6450 7295 8931 | 0036 1469 3061 4913 6218 7371 8719 |
| 0261 1463 3446 4723 6473 7361 9001 | 0172 1482 3342 5015 6255 7397 8865 |
| 0311 1502 3491 4767 6474 7530 9160 | 0225 1502 3491 5073 6305 7505 8900 |
| 0370 1661 3516 4828 6505 7729 9267 | 0574 1943 3725 5150 6376 7650 9104 |
| 0390 1737 3593 4836 6551 7829 9354 | 0690 1963 3796 5320 6385 7665 9125 |
| 0467 1979 3685 4891 6630 7921 9422 | 1012 1966 4008 5358 6472 7744 9175 |
| 0548 2026 3791 4952 6670 7934 9435 | 1077 2072 4091 5432 6555 7806 9274 |
| 0618 2079 4004 4959 6842 7977 9517 | 1117 2361 4138 5433 6903 7961 9466 |
| 0709 2660 4025 5108 6881 8044 9596 | 1139 2380 4363 5445 6998 8037 9470 |
| 0752 2784 4107 5158 6995 8240 9973 | 1221 2383 4586 5464 7153 8061 9654 |
| 0753 2825 4189 5199 7016 8438 | 1243 2437 4611 5530 7211 8182 |
| 0866 2846 4311 5331 7059 8673 | 1256 2642 4697 5531 7245 8348 |
| 1130 2882 4508 5705 7167 8689 | 1294 2716 4767 5620 7275 8398 |
| 1222 2996 4552 5988 7268 8776 | 1359 2976 4882 5823 7324 8575 |
| 1388 3288 4566 6009 7292 8839 | 1452 3054 4886 5971 7328 8583 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:14/12/22 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:165 | DAY - LION SERIES Dr No:24 |
| 1st Prize Rs.50000/- 742801 | 1st Prize Rs.50000/- 952638 |
| 2nd Prize Rs.7000/- 84240 | 2nd Prize Rs.7000/- 85931 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18340 29441 29706 31241 42403 | 17415 28379 39153 39971 41317 |
| 54541 64697 75803 86817 97927 | 52804 63647 74494 85544 96335 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0255 0916 1048 1478 1785 1815 5630 | 1406 4609 4669 4836 5084 5921 6792 |
| 7687 8622 9077 | 7969 9329 9624 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0314 1361 3344 4022 4045 6323 6801 | 0127 1765 3207 4356 5588 5761 7400 |
| 7214 9321 9646 | 8041 8432 9972 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0271 1447 3819 4978 6347 7479 9383 | 0062 2515 4169 5638 6863 8189 9339 |
| 0427 1611 3841 5198 6405 7514 9427 | 0098 2712 4260 5765 6915 8257 9361 |
| 0551 1865 3881 5205 6472 7544 9555 | 0374 2792 4290 5853 6918 8267 9498 |
| 0845 1962 3944 5233 6538 7659 9604 | 0377 3005 4302 5857 7034 8315 9550 |
| 0933 2054 4324 5262 6588 7702 9648 | 0525 3152 4323 6052 7050 8368 9674 |
| 0962 2064 4337 5431 6589 7975 9705 | 1122 3296 4663 6077 7105 8477 9747 |
| 0971 2101 4379 5516 6723 8296 9787 | 1229 3373 4738 6123 7199 8594 9754 |
| 0987 2360 4484 5533 6737 8409 9812 | 1345 3442 4864 6204 7202 8664 9789 |
| 0992 2512 4608 5617 6827 8428 9900 | 1391 3455 5008 6230 7548 8713 9924 |
| 0999 2646 4636 5844 6851 8477 9976 | 1436 3518 5041 6297 7829 8748 9946 |
| 1121 3217 4838 5861 6915 8644 | 1515 3672 5105 6313 7913 8936 |
| 1134 3412 4841 5863 7135 8772 | 2168 3687 5314 6361 7920 9065 |
| 1185 3515 4883 6086 7206 8847 | 2232 3695 5340 6561 7988 9081 |
| 1232 3676 4945 6155 7241 9239 | 2387 3868 5482 6746 8027 9103 |
| 1438 3748 4952 6180 7399 9248 | 2444 4001 5564 6749 8089 9321 |

# రాహుల్ జోడో యాత్రలో రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేతలు, శ్రేణులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులూ పాల్గొంటున్నారు. తాజాగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా జోడో యాత్రలో పాల్గొని రాహుల్‌తో కలిసి నడిచారు. బుధవారం ఉదయం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ నుంచి రాహుల్ జోడో యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో పాల్గొన్న రాజన్ నడుస్తూనే రాహుల్‌తో పలు అంశాలను చర్చించారు. గతంలో నోట్ల రద్దును వ్యతిరేకించడంలో కాంగ్రెస్‌కు రఘురామ్ రాజన్ మద్దతిచ్చిన విషయం విదితమే. రాజన్ కూడా పలుమార్లు ఈ నోట్ల రద్దుపై బహిరంగంగానే విమర్శలు చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్ల దీర్ఘకాల ప్రయోజనాలకు ఆటంకం కలుగుతుందని తాను రాసిన ఓ పుస్తకంలో పేర్కొన్నారు. ఇక భారత ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటుపైనా ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ యేడాది కాంగ్రెస్‌కు చెందిన ఓ సదస్సు లోనూ పాల్గొన్న ఆయన, రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని వ్యాఖ్యనించారు. ఇక సెప్టెంబరు 7న కన్యాకుమారిలో మొదలైన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. వచ్చే యేడాది జనవరి చివరి నాటికి కశ్మీర్ చేసుకోనుంది. పలు రాష్ట్రాలను దాటుకుంటూ కొనసాగుతోన్న ఈ యాత్రలో పలువురు సినిమా సెలబ్రిటీలు, ప్రభుత్వ మాజీఅధికారులు, సామాజికహక్కుల కార్యకర్తలు పాల్గొంటున్నారు.

# టిడ్కో ఇళ్లు

≫ లేదని ఈ గృహాలు మున్సిపాలిటి పరిధిలో ఉంటే ఆయా మున్సిపాలిటీ చూసుకుంటుందని చెప్పారు.ప్రతి టిడ్కో గృహాన్ని ప్రత్యేక విధానంలో నిర్మాణాలను ఓ సవాల్‌గా తీసుకొని ఎన్‌జిటి ప్రమాణాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

గుడివాడలో 9,500గృహాలు 80శాతం పూర్తి కాబడినవని తెలిపారు.సీఆర్డీఏ పరిధిలో రాష్ట్ర సచివాలయానికి వెళ్లే మార్గంలో కూడా ఈ గృహాల నిర్మాణం జరిగింది.అయితే ఇక్కడ గృహాల విషయానికి వస్తే అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు అయ్యాకనే లబ్దిదారులకు ఇళ్ళు స్వాధీనం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, మునగాల మల్లేశ్వరరావు, పలువురు వైఎస్సార్సీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 14:** భారత దేశ రాజకీయ యవనికపై సరికొత్త అధ్యాయానికి తొలి అడుగు పడింది. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా ఢిల్లీ నడిబొడ్డున బిఆర్‌ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ఆవిర్భవించింది. దేశ రాజధానికి చేరిన తెలంగాణ అస్తిత్వ రాజకీయం నుంచి భవిష్యత్తు జాతీయ పాలనకు ముందడుగు పడింది. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) జాతీయ కార్యాలయం ప్రారంభమైంది. సర్దార్ పటేల్ మార్గ్‌లోని రోడ్డు నెంబర్ 5లో బిఆర్‌ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. తొలుత అక్కడ రాజశ్యామల, నవ చండీయాగాలు నిర్వహించారు. ఈ యాగాల్లో కెసిఆర్, ఆయన సతీమణి శోభరాణి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఇతర నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్న 12 గంటలకు అక్కడికి చేరుకున్న సిఎం కెసిఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. యాగంలో కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి, యుపీ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, తమిళనాడు వీసికె పార్టీ అధ్యక్షుడు,ఎంపీ తిరుమావళవన్,జాతీయ కిసాన్ నేత గుర్నామ్ సింగ్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. యాగ పూర్ణాహుతి అనంతరం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల 37 నిమిషాలకు పార్టీ గులాబీ జెండాను అధినేత కెసిఆర్ ఆవిష్కరించారు. ఆ తర్వాత అతిథులు, పార్టీ ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కెసిఆర్ బిఆర్‌ఎస్ పార్టీ జాతీయ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం కార్యాలయం మొదటి అంతస్తులో తనకు కేటాయించిన ఛాంబర్‌లో సిఎం కెసిఆర్ జాతీయ అధ్యక్షుని హోదాలో కుర్చీలో ఆసీనులయ్యారు. బిఆర్‌ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా భారత్ రాష్ట్ర కిసాన్ సమితి(బిఆర్‌ఎస్ కిసాన్ సెల్) ఏర్పాటు చేశారు. బిఆర్‌ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా,హర్యానా కురుక్షేత్రకు చెందిన జాతీయ రైతు సంఘం నేత,గుర్నామ్ సింఘ్ చడూని నియామకం చేశారు. కార్యాలయ కార్యదర్శిగా రవి కొహార్ నియామకం చేశారు. జాతీయ అధ్యక్షుని హోదాలో తొలి నియామక పత్రాలను సిఎం కెసిఆర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పలువురు జాతీయ,రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**భావోద్వేగాలతో దద్దరల్లిన ఢిల్లీ కార్యాయం**

అనంతరం ఎంపీ నామా నాగేశ్వరరావు తన నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనానికి సిఎం కెసిఆర్‌తోపాటు ముఖ్య అతిథులు. ఇతర ప్రముఖులు,రాష్ట్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులంతా హాజరయ్యారు. ఆహ్వానితులు పార్టీ నేతలు శ్రేణుల భావోద్వేగాలతో ఢిల్లీ పార్టీ కార్యాలయ పరిసరాలు నిండిపోయింది. సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు వెల్లువ కొనసాగింది. జై భారత్, జై బిఆర్‌ఎస్ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది. బిఆర్‌ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ రాజకీయ చరిత్రలో మహోజ్వల ఘట్టంగా నిలిచింది. బిఆర్‌ఎస్ పార్టీ నూతన జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సర్దార్‌పటేల్ రోడ్డు జై కెసిఆర్, జై భారత్, జై బిఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తింది. బిఆర్‌ఎస్ పార్టీ ఫ్లెక్సీలు,కటౌట్లతో గులాబి మయమైంది. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు,పలు పార్టీలకు చెందిన నాయకులు,బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఉత్సాహవంతమైన వాతావరణం నెలకొంది.

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పెట్టుబడులను వాయిదా వేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ప్రముఖులతో పరిచయం.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**కన్య:** కుటుంబ ఖర్చులు అధికం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ యోగం.

**తుల:** ఊహించని వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. బ్యాంకు రుణాలు మంజూరు.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహన యోగం.

**కుంభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** సొంతింటి కల నెరవేరుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.51 కోట్లు

మరణాలు-66.62 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 152

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 6

మృతులు -0

# రూ.140కే పద్మావతి విశ్రాంతి భవనంలో రుచికర భోజనం!

## త్వరలో కార్యాచరణతో అందుబాటులోకి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థంవిచ్చేసే ప్రముఖులతోబాటు అనుచరులు, సహాయకులకు మరింత రుచికరమైన భోజనం అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యా చరణ రూపొందిస్తోంది. ఇందుకు సరసమైన ధరతో మధ్యాహ్నం,రాత్రి భోజనం 140 రూపాయలకే నాణ్యతతో, రుచికరమైన ఆహారపదార్థాలు వడ్డించనుంది. గతంలో తిరుమల పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్)లో టిటిడి ఉద్యోగులు, కొండపై విధులు నిర్వహించే పలు విభాగాల ఉద్యోగులు, సిబ్బందితోబాటు అశ్వనీ ఆస్పత్రిలో సేవలందించే వైద్య సిబ్బందికి, నాదనీరాజనం వేదికపై కార్యక్రమాలు చేసే కళాకారులకు ఉచితంగా భోజనం అందించేవారు. ఎవరైనా ప్రముఖులు, వారి అనుచరులు వచ్చినరోజుల్లో ముందుగా ఆర్డర్ చేసిన సమయంలో ఆహారపదార్థాలు తయారుచేసి అందరికీ ఒకేరకమైన భోజనం వడ్డించేవారు. లేకుంటే ప్రముఖులు తిరుమలలోని ప్రైవేటు హోటళ్ల భోజనం స్వీకరిస్తున్నారు.

ఇదీ అనాదిగా జరిగేతంతు. ఇక కొందరు ప్రముఖులతో బాటు ప్రతిరోజూ 60 వేల మంది వరకు సామాన్యభక్తులు ఏడుకొండలస్వామి దర్శనానంతరం పవిత్రంగా భావించే మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యతతో తయారుచేసే ఉచిత అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భక్తులు,యాత్రికులు ఒకరోజు తిరుమలలో బసచేసినా ఒకపూట మాత్రమే ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకు ఇష్టపడుతుంటారు. మిగిలిన వేళల్లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ భోజనంపై ఆసక్తి చూపుతున్నారు. ఇదే విషయం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో వెల్లడించారు. దీనిపై సమగ్రంగా చర్చించి ఆలోచనచేయడంతో టిటిడి సముచిత నిర్ణయం తీసుకుంది. పద్మావతి విశ్రాంతి భవనం (మెయిన్)లో సాధారణంగా రాజ్యాంగ హోదాలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు బసచేస్తుంటారు. అదేగాక పద్మావతిఏరియాలో పలు అతిథి గృహాలు ,విశ్రాంతి భవనాలు ఉన్నాయి. వీటిల్లో ఎక్కడా భోజన సౌకర్యంలేదు. సమీపంలోని అనుబంధంగా ఉన్న ప్రైవేటు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై ఆధారపడవలసి వస్తోంది. ఈ నేపథ్యంలో పద్మావతి విశ్రాంతి భవనంలోనే మంచి నాణ్యతతో, రుచికరంగా సరసమైన ధరకు ముందుగా ఆర్డర్‌పై భోజనం తయారుచేసి వడ్డించేందుకు సిద్ధమవుతోంది.

**రూ.140కే రుచికరమైన భోజనం:**
దేవదేవుడు తిరుమలేశుని దర్శనార్థం రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో రోజూ 10వేలమంది నుంచి 15వేలమంది వరకు ప్రముఖులు ఉంటున్నారు. వీరంతా పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిథిగృహాలు, విశ్రాంతి భవనాల్లో గదులు తీసుకుని ఒకరోజు బసచేస్తుంటారు. ఇలా వచ్చిన వాళ్లకు పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్‌లో)లోనే రుచికరమైన ఆహారం అందించేలా చూస్తున్నారు. దీనిపై టిటిడి కూడా అన్నప్రసాద విభాగంతో చర్చించి ఉదయం వేళ భక్తులు ముందుగా సమాచారం ఇచ్చేవారికి అల్పాహారంగా ఇడ్లీ, వడ, పూరి, పొంగల్‌ను, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనంగా వైట్‌రైస్‌తో బాటు సాంబారు, పప్పు, నెయ్యి, స్వీట్, రెండు రకాల కర్రీస్, నెయ్యి కూడా కొంత వడ్డించేలా మెనూను రూపొందిస్తున్నారనేది సమాచారం. ఈ ధర కూడా భక్తులకు, ప్రముఖులకు అందుబాటులో ఉండేలా 140 రూపాయలుగా నిర్ణయించారు. ఇదికొంతవరకు మంచి నిర్ణయమేనని పలువురు ప్రముఖులు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. మరీ త్వరలోనే పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్)లో ఈ భోజనం సదుపాయం అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడ అమలవుతున్న మధ్యాహ్నం వేళ భోజన సదూపాయాన్ని సమీపంలోని ఆంప్రో విశ్రాంతి భవనం వద్దకు మార్పుచేసి, పద్మావతి (మెయిన్)లో అవరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఆ పదిరోజులు మహాలఘునే!

## జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి

### వైకుంఠద్వార దర్శనం ఏర్పాట్లపై టిటిడి ప్రణాళికలు

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్థరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్దేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాలభక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. ఆ పదిరోజులు ఆన్‌లైన్‌లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. ఉదయం 5గంటలనుంచే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 2023 జనవరినెల ఆన్‌లైన్ 300 రూపాయలు కోటాలోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేను దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులు వేగవంతం

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారుతాపడం చేసే పనులు వేగవంతంగా చేపట్టేందుకు టిటిడి అధికారులు దృష్టి సారించారు. ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులకు సంబంధించి 50మంది స్వర్ణకారులు తాపడం పనుల్లో నిమగ్నమయ్యారు. వివిధదశల్లో జరుగుతున్న తాపడం పనులను బుధవారం టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, ఎస్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు, ఈఈ వేణుగోపాల్‌తో కలసి జ్యువలరీ విభాగాన్ని సందర్శించారు. బంగారు తాపడం పనులను భక్తిశ్రద్ధలతో జరిగేలా చూస్తున్నారు.

## గంజాయి, డ్రగ్స్ జోలికెళ్లొద్దు

### తెలుగుయువత తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించేలా జాబ్ క్యాలండర్‌కు బదులు, యువతను మత్తుపదార్థాలకు బానిసలుగా తయారుచేసిందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు విమర్శించారు.

యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిం చక పోవడంతో గంజాయికి బానిసలుగామారారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా మారే వరకు తెలుగుయువత పోరాటాలు చేస్తుందని రవి నాయుడు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలంటూ బుధవారం తిరుపతి నగరంలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పల్లికూడలి నుంచి అన్నమయ్య కూడలి మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ సాగింది.

ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ళలో ఉద్యోగాలు ఇవ్వకపోగా, యువ తను మోసం చేసి మత్తుకు బానిసలుగా మార్చేలా చేశారని ఆరోపించారు. విద్యార్థులు, యువత మత్తుకు బానిసలు కాకుండా మన భవిష్యత్తును, తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## ప్రణాళికల రూపకల్పన అమలుతో పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతం

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రణాళికల రూపకల్పనఅమలుతో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, గ్రామాల అభివృద్ధి ప్రక్రియలో విశేషమైన కృషి జరుగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జరిగిన పంచాయితీరాజ్ ప్రణాళికల రూపకల్పన శిక్షణ సదస్సులో ఆయన పాల్గొని పలు అంశాలపై సిబ్బందికి సూచనలిచ్చారు. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం, పోచంపల్లి, గండ్రాయి, జయంతిపురం, ధర్మవరప్పాడుతండ గ్రామాల సర్పంచులు, సచివాలయ సిబ్బందితో ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రాదేశిక లక్ష్యాలు, ప్రభుత్వ పనితీరు, పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రణాళికల రూపకల్పనపై పూర్తి శిక్షణ సమాచారం అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా గ్రామాల అభివృద్ధిలో ముఖ్యమైన గృహనిర్మాణం, పారిశుద్ధ్యం,రోడ్ల నిర్మాణాలు తదితర పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న ఉదయభాను ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా కార్యక్రమంలో జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ముత్తినేని విజయశేఖర్, జయంతిపురం గ్రామ సర్పంచ్ లాహోరి నరసింహారావు, మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనేతరులను గిరిజనుల జాబితాలో చేరిస్తే సహించం

## ధర్నాచౌక్‌లో నిరసనలో పాల్గొన్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల గిరిజన నేతలు



**విజయవాడ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** గాంధీనగర్ ధర్నా చౌక్‌లో ఆంధ్ర, తెలంగాణ (ఎన్‌టిఎఫ్) నేషనల్ ట్రైబల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఆ క్రమంలో ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ కుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామల ఆనందకుమార్‌తో ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జీవో నెం.52 ద్వారా బోయ, బెంతో ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని నియమించిన ఏకసభ్య కమీషన్‌ను వెంటనే రద్దు పరచాలన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదానే ఈప్రభుత్వం కూడా కొనసాగించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించగల సత్తా ఉందని మీరు గ్రహించాలన్నారు. రెండు జిల్లాల్లో 16 నియోజకవర్గాలకు మాత్రమే బోయలు పరిమితమయ్యారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడమల రామచంద్రయ్య మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అబివృద్ది చెందిన 40 లక్షల మంది ఉన్న బోయలను గిరిజనుల జాబితాలో చేర్చితే గిరిజనుల మీద మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు ఉందని, జీవో 52 రద్దు చేసి గిరిజనులకు న్యాయం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు వాలువాయి ఉషాకిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలముందు ఒకలాగా, ఎన్నికల తర్వాత మరొకలాగా గిరిజనుల మీద సవతి ప్రేమ చూపిస్తున్నదని, గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తోకలచిన విరోజి, జగన్నాధం చంటి, కుంభా గోపి, మద్దెల రామకృష్ణ, పివి రమణ, బిఎల్ శేఖర్, ఆర్ రాముడు, సూర్యనాయక్, గందం బంగారు బాబు, గుజ్జల లక్ష్మణ్, గుజ్జల లక్ష్మణ, బొజ్జ రాకేష్ బాబు, నక్కల పరశురామ్ పాల్గొన్నారు.

# భవానీ దీక్షా విరమణల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ క్రైం,డిసెంబరు 14, ప్రభాతవార్త:** నేటి నుండి ఈ నెల 20 వరకు విజయవాడ,కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో భవానీ దీక్షా విరమణలు నిర్వహించనున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.14వ తేదీ రాత్రి నుండి 20వ తేదీ రాత్రి వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని ఆయన తెలిపారు.

**విజయవాడ నుండి హైదరాబాద్,జగ్గయ్యపేట,తిరువూరు వెళ్లే ఆర్టీసి బస్సుల రాకపోకలు:**
పండిట్ నెహ్రూ బస్టాండ్, పియన్‌బియస్ అవుట్‌గేట్, వారధి జంక్షన్, స్క్రూ బ్రిడ్జి, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్,వైవి రావు ఎస్టేట్ సర్కిల్, సివిఆర్ ఫ్లైఓవర్,కబేళా సెంటర్ వద్ద కుడివైపుకు తిరిగి, ఊర్మిళానగర్, ఎట్కిన్‌సన్ కాన్వెంట్ రోడ్డు,గొల్లపూడి బైపాస్,గొల్లపూడి వై జంక్షన్ మీదుగా మళ్ళించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వచ్చే ఆర్టీసి బస్సులు యథావిధిగా గొల్లపూడి వైజంక్షన్,స్వాతి జంక్షన్,కనకదుర్గా ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్క్, పియన్‌బియస్ ఇన్‌గేట్ ద్వారా పియన్‌బియస్ లోపలికి వెళ్లాలని తెలిపారు.

**విజయవాడ సిటీ బస్టాప్ నుండి ఇబ్రహీంపట్నం, భవానీపురం, పాలప్రాజెక్ట్, వైఎస్ఆర్ కాలనీ వైపు వెళ్లే ఆర్టీసి బస్సుల మళ్ళింపులు:**
పండిట్ నెహ్రూ బస్టాండ్, పిసిఆర్ జంక్షన్,ఆర్టీసి వై జంక్షన్,హోటల్ స్వర్ణా ప్యాలెస్ జంక్షన్,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డు, సీతన్నపేట గేటు,ప్రభాస్ కళాశాల,బుడమేరు బ్రిడ్జి,డాబాకొట్లు,ఆంధ్రప్రభ కాలని, నందమూరి నగర్ రోడ్డు,ఇన్నర్ రింగ్ రోడ్డు,వైవిరావు ఎస్టేట్ సర్కిల్,సివిఆర్ ఫ్లై ఓవర్ మీదుగా పాల ప్రాజెక్ట్,కబేళా సెంటర్,విద్యాధరపురం,ఇబ్రహీంపట్నం వెళ్లాలని తెలిపారు.

**ఇబ్రహీంపట్నం,భవానీపురం,పాలప్రాజెక్ట్,వైఎస్ఆర్ కాలని వైపు నుండి పియన్‌బియస్ వైపుకు వెళ్లే ఆర్టిసి సిటీ బస్సుల మళ్ళింపులు:**
ఇబ్రహీంపట్నం వైపు నుండి వచ్చే సిటీ బస్సులు గొల్లపూడి వై జంక్షన్,స్వాతి జంక్షన్,కనకదుర్గా ఫ్లైఓవర్,రాజీవ్ గాంధీ పార్క్,పియన్‌బియస్ ఇన్ గేటు ద్వారా పియన్‌బియస్‌లోకి వెళ్లాలని తెలిపారు.కబేళా, పాలప్రాజెక్ట్ నుండి వచ్చే సిటీ బస్సులు పాలప్రాజెక్ట్, చిట్టినగర్, సొరంగం,సితార జంక్షన్,జోజినగర్ చర్చి జంక్షన్,క్రాంబేరోడ్డు,స్వాతిజంక్షన్, కనకదుర్గా ఫ్లైఓవర్,రాజీవ్‌గాంధీపార్క్, పియన్‌బియస్ ఇన్‌గేటు ద్వారా పియన్‌బియస్ సిటీ పోర్టు లోకి వెళ్ళాలని పేర్కొన్నారు.

**సిటీలో తిరిగే వాహనాల మళ్లింపు:**
సిటీలో తిరిగే వాహనాలు కనకదుర్గా ఫ్లై ఓవర్ మీద నుండి లేదా చిట్టినగర్ టెన్నల్ నుండి గాని భవానీపురం వైపుకు ఇరువైపులా వెళ్ళాలి.
కుమ్మరిపాలెం నుండి ఘాట్ రోడ్,ఘాట్ రోడ్ నుండి కుమ్మరిపాలెం వైపుకు ఏ విధమైన వాహనాలు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.
తాడేపల్లి నుండి విజయవాడ,విజయవాడ నుండి తాడేపల్లి వైపుకు ప్రకాశం బ్యారేజ్ మీదుగా ఏవిధమైన వాహనాలను అనుమతించమని, హైకోర్టు, సెక్రటేరియట్ ఉద్యోగులు కనకదుర్గమ్మ వారధి మీదుగా వెళ్లాలని ఆయన తెలిపారు.

**వాహనాల పార్కింగ్ ప్రదేశాలు:**
హైదరాబాద్,జగ్గయ్యపేట,తిరువూరు నుండి అమ్మవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు తమ బస్సులను పున్నమి ఘాట్‌లోను,సుబ్బారాయుడు గారికి చెందిన ఖాళీ స్థలంలోను పార్కింగ్ చేసుకోవాలని,విజయవాడ సిటీ పరిధి లోని వాహనాలు గాంధీజీ మున్సిపల్ హైస్కూలు లోను,విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి నుండి వచ్చే బస్సులు పాత సోమా కంపెనీ వారి స్థలం,సితార సెంటర్ వద్ద, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డనుండి వచ్చే బస్సులు కార్లు బిఆర్టీఎస్ రోడ్డులోను, గుంటూరు, ప్రకాశం, రాయలసీమ నుండి వచ్చే బస్సులు,మినీ వ్యాన్లు,కార్లు వారధి జంక్షన్ వద్ద ఉడా వారి ఖాళీ స్థలంలోను,గుంటూరు,ప్రకాశం,రాయలసీమ నుండి వచ్చే టాటా మ్యాజిక్ వాహనాలు,కార్లు కృష్ణలంక సర్వీస్ రోడ్డులో ఎం హోటల్ నుండి నల్లగేటు వరకు పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.

**భక్తులతో వచ్చే టూరిస్ట్ బస్సులకు మార్గం:**
హైదరాబాద్ వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు,గొల్లపూడి వై జంక్షన్ నుండి స్వాతి జంక్షన్ వద్దా కుడి వైపుకు తిరిగి పున్నమి ఘాట్,భవానీ ఘాట్‌లో పార్క్ చేసుకోవాలని తెలిపారు.విశాఖపట్నం వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు, రామవరప్పాడు రింగ్‌వద్ద ఇన్నర్‌రింగ్ రోడ్,ఫైపుల రోడ్,వైవిరావు ఎస్టేట్, సివిఆర్ ఫ్లై ఓవర్,సితార జంక్షన్,ఆర్టీసి వర్క్‌షాపు వద్ద ఉన్న సోమా కంపెనీ మైదానంలో పార్క్ చేసుకోవాలని పేర్కొన్నారు.గుంటూరు వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు కనకదుర్గా వారధి,ఆర్టీసి ఇన్ గేట్,కనకదుర్గా ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్,భవానీపురం దర్గా ఎదురుగా ఉన్న సుబ్బారాయుఏడి స్థలంలో పార్క్ చేయాలని తెలిపారు.భక్తులు తిరి వెళ్లే సమయాన వారు వారి బస్సు పార్కింగ్ చేసిన ప్రదేశంవద్దనే వారిబస్సు ఎక్కాలని స్పష్టం చేశారు.

# నష్టపరిహారం లేకుండా ఇళ్లు ఖాళీ చేయడమా?

## మహిళల ఆవేదన



అల్లూరి జిల్లా వట్టిగడ్డ గ్రామంలో బాధితులతో మాట్లాడుతున్న సర్పంచ్ శుభలక్ష్మి, యంపిటిసి నిర్మలాదేవి

**రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం నుండి విజయనగరం వరకూ నిర్మించనున్న 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ, సింగంపల్లి గ్రామాల్లో రెండు రోజులుగా జరుగుతున్న పనుల ప్రాంతాల సమీపంలో ఉన్న తమ ఇళ్లను ఖాళీ చేయమంటున్నారని బాధితులు సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవిని కలిసి తమ సమస్యను మొరపెట్టుకున్నారు. బాధితులకు ప్రత్యామ్నాయం, నష్టపరిహారం ఇవ్వాలని సర్పంచ్ అన్నారు. ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి న్యాయం చేస్తామని ప్రజాప్రతినిధులు మహిళలకు హామీని ఇచ్చారు. ఈవిషయంపై 516 ఈ పనుల పర్యవేక్షణ ఏఇ చక్రవర్తిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా పనులు జరుగుతున్న ప్రాంతాల్లో దారి కోసం చేసిఉండవచ్చునని పరిశీలిస్తామన్నారు. భూసేకరణకు కేంద్ర మంత్రి కార్యాలయం నుండి 3డి అనుమతులు రావాలన్నారు. తుది దశలో ఉన్నట్లు తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే డాక్యుమెంట్ పరిశీలన, నష్టపరిహారం సంబందిత వ్యక్తులకు తెలిపి పనులు ముమ్మరం చేస్తామన్నారు. రంపచోడవరంన మండలం ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో గల 34 గ్రామాల మీదుగా జాతీయ రహదారి వెళ్తుందన్నారు. 71 కి.మీ జాతీయ రహదారి నిర్మాణానికి నష్టపరిహారం, రోడ్డు నిర్మాణం వరకూ రూ.568.12 కోట్లు టెండర్ వ్యయమని అన్నారు. ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండల శివారు వరకూ 71 కి.మీ పరిధిలో 164 ఎకరాల ప్రవేటు భూములు, 300 ఎకరాల ప్రభుత్వ భూములు, 2,700 వివిధ రకాల చెట్లు, 7.కి.మీ అటవీప్రాంతం ఉన్నట్లు రెవిన్యూ అధికారులు సర్వేయర్లు సర్వేలో గుర్తించారు. జెడ్డంగి గ్రామశివారున జరిగే రహదారి పనులు బారీ విసాలంగా సుమారు 30 మీటర్లు వెడల్పుతో ప్రస్తుత రహదారిని రాకపోకలకు వదిలారు. బిటి రహదారికి ఇరుప్రక్కల వెడల్పుతో పనులు చేస్తూ గ్రావెల్‌ను వేసి చదును చేస్తున్నారు. ఇదిలా ఉండగా సర్వే చేసి ఇళ్ళ ప్రక్కన వేసి రాళ్ళ ఆధారంగా రహదారి గ్రామాల మధ్యలో ఎంత వెడల్పుతో పనులు జరుగుతాయనే స్పష్టత కోసం అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## వంతెన సమీపంలో తవ్వకాలు

# గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధం

### అధికారులు పట్టించుకోకపోతే గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేస్తాం

### ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్



వంతెన వద్ద జరిగిన డ్రెడ్జింగ్ పనులను పరిశీలిస్తున్న చిలకా విజయ్ కుమార్

**సచివాలయం, డిసెంబరు14, ప్రభాతవార్త:** వెంకటపాలెం కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన సమీపంలో గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని.. అధికారులు పట్టించుకోకపోతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో (ఎన్‌జీటీ) ఫిర్యాదు చేస్తామని ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం అమరావతి రాజధానిలోని వెంకటపాలెం (కృష్ణా నదిపై) వంతెన నిర్మాణం కోసం జరిగిన డ్రెడ్జింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం కృష్ణా నదిపైవంతెన నిర్మాణ పనులు ఎన్‌జీటీ నిబంధనలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. నదిలో వంతెన నిర్మాణ పనులు జరిగేటప్పుడు ఇరువైపులా 3కి.మీపరిధిలోపు తవ్వకాలు జరపకూడదు అన్నారు. వంతెన పిల్లర్లు కొట్టుకుపోకుండా పునాదులు బలంగా ఉండాలంటే సమీపంలో ఇసుకను కదలించకూడదని పేర్కొన్నారు. వంతెన సమీపంలోనే 100-200 మీటర్లలోపు నుంచే భారీ పడవల్లో అమర్చిన యంత్రాల ద్వారా నదిలో పైపులు వేసి తవ్వకాలు చేస్తుండడం స్థానికులు చూసి గతంలోనే హెచ్చరించారని తెలిపారు. ఇసుకను తవ్వడానికి ఏ సంస్థకైతే(పడవులకు సంబంధించిన సంస్థ) వర్క్ ఆర్డర్ ఇచ్చారో సదరు కంపెనీకి రిజిస్ట్రేషన్ ఉందా లేదా సంబంధించిన పడవులకు లైసెన్సులు ఉన్నాయా లేదా అనేది కూడా అధికారులు చెప్పాల్సిన ఉందన్నారు. కొంతమంది అక్రమ సంపాదనకు ఆశపడి అక్రమ తవ్వకాల చేస్తుండడం వల్ల వందల సంవత్సరాలు ఉండాల్సిన వంతెన ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోనే ఈ ఘటన జరుగుతున్నా ఏ అధికారి ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లు, అధికారపార్టీ నేతలు ఇచ్చే లంచాలకు కక్కుర్తి పడి అధికారులు తప్పులను కప్పిపుచ్చడం సరైన విధానం కాదన్నారు. గతంలో తుళ్లూరు మండల పరిధిలోని కృష్ణా నదిలో ఇటువంటి ఘటనలు జరగడం వలనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రూ.100 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని అధికారులు గుర్తుచేసుకోవాలన్నారు.

# జగనన్న ఆశీస్సులతో కలెక్టర్ అవుతా!

## 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఓ చిన్నారి ఆకాంక్ష



**శ్రీకాళహస్తి రూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** 'మా నాన్న మేకల కాపరి,మా అమ్మ ఇంటిపనులకే పరిమితం. జగనన్న అంకుల్ ప్రోత్సాహంతో నేను బాగా చదువుకొని కలెక్టర్ అవుతాను అంకుల్ అంటూ ఓ చిన్నారి బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి చెప్పింది. దాంతో శాసనససభ్యుని కళ్లు చెమర్చాయి. తప్పకుండా అవుతావులే తల్లి అని ఆశీర్వదించారు. ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడు గ్రామసచివాలయ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏకు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు.

**ఓ చిన్నారి స్ఫూర్తి:**
బుధవారం గడపగడపకు కార్యక్రమాల్లో వెల్లం పాడుకు వెళ్లిన శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఆ గ్రామ పాఠశాలకు వెళ్లారు.అక్కడ చిన్నారులతో మాటామంతి కలిపారు. తల్లిదండ్రు లతో నాడు నేడు పథకంలో పాఠశాలల అభివృద్ధి గురించి వాకబు చేసారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి 'అంకుల్ మానాన్న మేకల కాపరి,నాధైర్యం జగన్ మామ ఆశీర్వాదంతో ఖచ్చితంగా కలెక్టర్ అవుతానని' చెప్పటం గమనించదగ్గ విషయం.ఈ సందర్భంగా మన బడి జగనన్న పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సరాసరి తల్లుల ఖాతాలకు అందిస్తున్న సహాయాన్ని వివరించారు. గ్రామాల్లో పర్యటించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి శ్రీకాళహస్తి అంటే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందుకే తిరుపతికి చెందిన వారికి కూడా ఇక్కడ ఇంటి నివేశన స్థలాలు కేటాయించారు.అంతేకాక శ్రీకాళహస్తిని పారిశ్రామిక హబ్‌గా మార్చారన్నారు. ఏర్పేడు, వెంకటగిరి మార్గంలో కేంద్ర విద్యాసంస్థలను ఏర్పాటు చేసారన్నారు. ఎస్ఎస్ కెనాల్ పూర్తికి ప్రత్యేక నిధులివ్వటానికి సుముఖత చూపారన్నారు. ఇక జగనన్న పథకాల్లో ప్రతి ఇంటికి కనీసం రూ.5 నుంచి 10లక్షలు పరిపాలించిన ఏ పాలకుడు అయినా ఇలా చేసారా?అని ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి లబ్ది పొందని వారు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెస్తే అధికారులతో చర్చించి అందజేస్తామన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగం

నిట్ నం.55-56/EE, PRI/NRPM/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 08.12.2022

అనకాపల్లి జిల్లాలో వివిధ మండలాలలో OTS గ్రాంట్ క్రింద రూ.37.60 లక్షలు మొత్తం అంచనా ధరతో మొత్తం 2 పనులు. గ్రావెల్ అప్రోచ్ రోడ్ ఏర్పాటు మరియు స్లాబ్ కల్వర్ట్‌ల ఏర్పాటు. 16.12.2022 తరువాత బిడ్ డౌన్‌లోడ్. వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 9492341751.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, నర్సీపట్నం.

DIPR.No. 7076/CL/Advt/1/1/2022-23 తేది: 14.12.2022

వార్త


డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే. కానీ డబ్బులేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

-క్రిస్టఫర్ బావిస్టర్

# ప్రజారోగ్యాన్ని పట్టించుకోవాలి!

జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుచేశారు,చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి.మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు.అయినా ఇప్పటికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులువిఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజం మీదకు వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్న విగా చెప్పొచ్చు. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి.కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. భారతదేశానికి సంబంధించి చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూతదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియావంటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై నిరంతరం దాడిచేస్తూనే ఉన్నాయి. విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా మరెందరో మంచానికే పరిమితం అవుతున్నారు. ఇక కరోనా సృష్టించిన బీభత్సం నుండి మానవ సమాజం ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఆర్థికపరంగానో, ఆరోగ్యపరంగానో ఆ రక్కసిచేసిన దాడుల నుంచి ఇంకా బయట పడలేకపోతున్నారు. కరోనా మహమ్మారి ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని, కొవిడ్-19, ఫ్లూ, ఆర్‌ఎస్వీ (జలుబుకారక ఎస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్) లాంటి రకరకాల వైరస్‌లు, సూక్ష్మజీవులు గాలిలో అత్యధిక స్థాయిలో తిరుగుతున్నాయని, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్-19 సాంకేతిక విభాగఅధిపతి మరియా వాన్‌కేర్ ఖోవ్‌తాజాగా హెచ్చరించారు. మిమ్మల్నిమీరు కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్నఅన్నిమార్గాలను ఉపయోగించుకోవాలని ఆమె మంగళవారం పిలుపుఇచ్చారు. టీకాలు వేయించుకోవాలని, మాస్కులు ధరించాలని, భౌతికదూరం పాటించాలని సూచించారు. లక్షణాలు కన్పిస్తే ఇంటివద్దే రాపిడ్ టెస్ట్ చేయించుకోవాలని, ఈవైరస్‌ల వల్ల ప్రమాదాల గురించి తెలుసుకొని ముప్పును తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఒమైక్రాన్ సంబంధిత ఐదు వందలకుపైగా సబ్‌వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని, మరొకపక్క డబ్ల్యుహెచ్‌ఓ హెచ్చరిస్తూనే ఉంది. భారత దేశానికి సంబంధించి వైద్యరంగంపై పాలకులు అంత శ్రద్ధ తీసుకోవడంలేదని విమర్శలు ఏనాటినుంచో ఉన్నాయి. వైద్య ఆరోగ్యరంగాలు ఎన్నో ఏళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పార్లమెంటరీ స్థాయి సంఘం గతంలో ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో ఆశాఖకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంలేదని అభిప్రాయం వ్యక్తం చేసింది.కేంద్ర బడ్జెట్‌లో వైద్యరంగానికి దాదాపు ప్రతిసారి నిరాశే ఎదురవుతున్నది. కేటాయింపులు ఎప్పుడూ అరకొరగానే ఉంటున్నాయి. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో తమకు లక్షాఇరవై ఒక్కవేల ఎనిమిదివందల తొంభైకోట్లు కేటాయించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కోరితే ఆర్థిక మంత్రి కేవలం డెబ్భైఒక్క లక్షా రెండువందల అరవైఒక్క కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా చూసినా వైద్యరంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో సముచిత ప్రాధాన్యతను ఇచ్చే దేశాల జాబితాలో 189దేశాలకుగాను భారత్ 179వస్థానంలోఉన్నట్లు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించాయి.నాలుగేళ్ల క్రితం లెక్కల ప్రకారం స్వీడన్, జపాన్ వంటి దేశాలు తమ స్థూలదేశీయోత్పత్తిలో తొమ్మిది శాతానికిపైగా నిధులు వైద్యఆరోగ్యరంగానికి ఖర్చుచేస్తున్నాయి. మాల్దీవులు, అర్జెంటీనా, కొలంబియా తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐదునుంచి ఏడుశాతంవరకువ్యయం చేస్తుండగా భారత్ 1.4శాతం కూడా కేటాయించలేకపోతున్నది. ఫలితంగా విపత్తులు వచ్చినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోతున్నాం. మొన్న కరోనా కాలంలో కనీస మౌలిక వసతులు లేక వైద్యం సకాలంలో అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితుల్లో భారత్ వైద్యరంగపు డొల్లపరిస్థితికిఅద్దంపట్టింది. డాక్టర్లు, సిబ్బంది, మందులు, పరికరాల కొరతలు వైద్యరంగాన్ని పట్టిపీడిస్తున్నాయి.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైంది. భారత్‌లో ఆరు లక్షలకుపైగా వైద్యులు ఇరవై లక్షల మందికిపైగా నర్సుల కొరత ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా డాక్టర్ల కొరత వల్ల గత పదేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే డెబ్బైవేల మందికిపైగా చిన్నారులు మృత్యువాతపడినట్లు అంచనా.ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి వెయ్యి జనాభాకు ఒక వైద్యుడు అందుబాటులో ఉండాలి. భారత్‌లో దాదాపు పదిహేనువందల మందికి ఒక అల్లోపతి వైద్యుడు సేవలు అందిస్తున్నట్లు 15వ ఆర్థిక సంఘం గతంలో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం మూడువందల మంది రోగులకు ఒక నర్సు అందుబాటులో ఉండాలి.కానీభారత్‌లో ఆరువందలడెబ్బై మందికి ఒక నర్సు సేవలు అందిస్తున్నారు. విపత్తులు ముందే చెప్పిరావు, అవి వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వరంగంలోని వైద్యసంస్థలు సంసిద్ధంగా ఉండాలి. వైద్యరంగానికి అవసరమైన నిధులు కేటాయించి, మౌలిక వసతులను, సిబ్బందిని సమకూర్చుకోవాలి.

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## అనుకున్నది ఒకటి, అయింది మరొకటి

ఎన్నికలు జరగడానికి చాలా ముందు నుంచే రాజకీయ పార్టీల వారు ఆశల పల్లకీలో ఊరేగుతుంటారు. ఎన్నికల్లో మేమే గెలుస్తున్నామని,ఏర్పడేప్రభుత్వం మాదేనని,మా గెలుపుని ఎవరూ అడ్డుకోలేరని ప్రచారం చేసుకుంటుంటారు.తమ సభలకు వచ్చే జనాన్ని చూసి వారిస్పందనను చూసి ప్రచారాన్ని మరింత ఎక్కువ చేస్తారు. గుజరాత ఎన్నికలలో తమ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని ఇందులోఎలాంటి అనుమానాలకు తావు లేదని రాసిపెట్టుకోండని అంటూవచ్చారు అరవింద్ కేజ్రీవాల్. 2019ఎన్నికలకుముందు చంద్రబాబునాయుడు కూడా అచ్చం ఇలానే అన్నారు. 2021 పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో గెలుపుపై బిజెపిఎన్నో ఆశలుపెట్టుకుంది. చివరి వరకు తామే గెలుస్తున్నామన్నట్లుగా ప్రచారం చేసుకుంది. అయితే ఎన్నికల తరువాత ఈ రాష్ట్రాలలో ఏమయిందో అందరికి తెలుసు. ఓటరు నాడిని కనిపెట్టడం వీరు ఎవరికి ఓటు వేస్తారో తెలుసుకోవడం అంత తేలికకాదు. అనుభవజ్ఞులైన వారికిది కష్టసాధ్యం. ఎగ్జిట్‌పోల్ సర్వేఫలితాలు కూడా ఒక్కొక్కసారి తారుమారు అవుతాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## బాధ్యులను కఠినంగా శిక్షించాలి!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఓటర్ల నమోదులో పెద్దఎత్తున బోగస్ ఓటర్లు నమోదు కావడం,ఆపైన ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ఎన్నికల అధికారి పరిశీలించి వేల సంఖ్యలో నమోదు కాబడిన బోగస్ ఓటర్లను తొలగించమని ఆదేశించారు. ఒకే చిరునామాతో లెక్కకు మించి ఓటర్లు నమోదు అయ్యారంటే ఆఓటర్లను నమోదు చేసిన అధికారులు శిక్షార్హులుకాదా?అలా వదిలేస్తే అవే తప్పులు పునరావృతం అవుతాయి కదా?శేషన్ లాంటి కమిషనర్ లేకపోయినా తప్పులు చేసినవారిని ఫిర్యాదులు అందిన తర్వాతకూడా శిక్షించకపోతే మన ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలడం ఖాయం!

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

## మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది.భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం,సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమే కారణం.

-ఎన్.రాజేష్, విశాఖపట్నం

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తూఉన్నారు.ముఖ్యంగా యువత, విద్యార్థులు, వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## దురాశ దుఃఖానికి చేటు!

గత ఎన్నికల్లో రెండు చేతులతో ఓట్లు గుద్ది అధికారంలోకి తీసుకువస్తే జీతాల కోసం రోడ్లెక్కే పరిస్థితి తెచ్చారు అని రాష్ట్ర ఉద్యోగసంఘాల నాయకులు వాపోతున్నారు.ఎలాగైనా అధికారంలోకి రావాలని అలవికాని, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తే కనీసఇంగితజ్ఞానం మరచితీసుకున్న నిర్ణయానికి మూల్యం చెల్లిస్తున్నారు. అనేక మంది పోస్టల్ బ్యాలెట్లు అమ్ముకున్నారు! ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలుఇచ్చి, ప్రలోభాలకు లొంగి దురాశకుపోయి తీసుకున్న బాధ్యతారాహిత్య నిర్ణయం పర్యవసానమే నేటి దుస్థితి. ఒక్క ఉద్యోగులే కాదు. ప్రత్యక్షంగా, పరోక్షంగా అందరికీ నష్టం జరిగింది. ఈ నష్టం పూడ్చలేనిది! కొందరి తప్పిదానికి అందరికీ శిక్ష పడింది! కిం కర్తవ్యం?

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

## గణాంకాలు వెల్లడించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒక లక్ష మూడువేల కుటుంబాల్లో 80 వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లుగణాంకాలు వెల్లడించారు.నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారు లబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షామూడువేల కుటుంబాలపైన పడింది. ప్రజలకు ఇస్తున్న ఉచితాల కంటే ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నుల భారం రెట్టింపు పైమాటే. ముఖ్యమంత్రి ఆ గణాంకాలు వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆక్సిజన్ కోసం అల్లాడుతున్న ఆక్వారైతు

**వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీ లించాలి.జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది.**

ఆడపా నాగదుర్గారావు

రొయ్య బతకాలంటే ఆక్సిజన్ అవసరం. చెరువుల్లో రొయ్య ప్రాణం కోసం రైతు రేడియేటర్ల ద్వారా ఆక్సిజన్ అందించి కాపాడుకుంటాడు. మరి అదే ఆక్వా రైతు ఇవాళ బతకాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. సీడ్ కొనుగోలు నుండి పంట అమ్ముకొనే వరకు దగా పడుతున్న ఆక్వా రైతులను చిత్తశుద్ధితో ఆదుకోవాల్సిన సందర్భం ఇది. వరి, కొబ్బరి తర్వాత ఆక్వా రంగం కోస్తా ప్రాంతంతోపాటు పలుచోట్ల బలంగా విస్తరించింది. 1990 దశకం తర్వాత కుదేలవుతున్న వారి రైతాంగానికి కారు చీకటిలో కాంతిపుంజంలా ఆక్వారంగం దారిచూపించింది. ఒక్క ఎపిలోనే ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఆక్వాసాగు కొనసాగుతూసుమారు 8 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం గడిపేలా చేస్తుంది. దాదాపుగా ఎగుమతులపై ఆధారపడిన ఆక్వారంగం కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగునింపి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జింపచేసి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషించింది. ఇటువంటి ఆక్వా రంగం కుదేలవడానికి కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలన్నట్లు ఈ పరిశ్రమకష్టాలు కూడా అలానే ఉన్నాయి. ప్రధానంగా కొనుగోలుదారు ఆడుతున్న మార్కెటింగ్ గేమ్ ప్లాన్, అంతర్జాతీయ ఆక్వా రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపం, కరోనా సమస్య, దళారీ వ్యవస్థ ఆక్వారైతును నిలువెల్లా ముంచుతుంది. ఈ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు నిజాయితీగా దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధ వహించకపోతే ఆక్వారంగం మరింత కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగుమతులపై ఆధారపడిన ఈ పరిశ్రమకు అన్ని రంగాలకు తగిలిన షాక్ మాదిరిగానే కరోనా కాటు వేసింది. ఎగుమతుల మార్కెట్‌లో వచ్చిన ఒడిదుడుకులు కారణంగా రొయ్యల ధర పతనమవుతుంది. గతంలో మనదేశం నుండే అత్యధికంగా రొయ్యలు ఎగుమతులు జరిగేవి. కానీ ఇటీవల కాలంలో లాటిన్ అమెరికా దేశమైన ఈక్వెడర్ నుంచి తీవ్రపోటీ నెలకొంది. ఎపి నుండి పెద్దఎత్తున రొయ్యలు దిగుమతి చేసుకొనే చైనా కరోనా కారణంగా 30 శాతానికిపైగా దిగుమతులు తగ్గించింది. ఈక్వెడర్ మనకుంటే తక్కువ ధరకు, నాణ్యమైన ఆక్వా ఉత్పత్తులను ఎలా అందచేస్తుందో పరిశీలించాల్సిన అవసరం ఉంది. రైతుకు అందచేసే సీడ్ దగ్గర నుండి అమ్మకాలు చేసేవరకు అక్కడ జరుగుతున్న ప్రక్రియ మన కంటే మెరుగ్గా కనిపిస్తోంది. ఎపిలో హేచరీ యాజమాన్యాల లాభాపేక్ష కారణంగా ప్రమాణాలకు అనుగుణంగా తయారు కావలసిన రొయ్య పిల్లలు తయారుకాకపోవడంతో రైతు నష్టపోవడానికి ప్రధాన కారణమవుతుంది. ఈక్వెడర్‌లో అవలంభించే బకెట్ స్కానర్ సిస్టంలో ప్రోటీన్ మేతల ద్వారా ఖర్చు తగ్గించుకుంటున్న విధానం, కొనుగోలుదారులు, దళారీ వ్యవస్థపై ప్రభుత్వానికున్న నిఘా అక్కడి ఆక్వాపరిశ్రమ మనల్ని దాటి దూసుకుపోవడానికి కారణమవుతుంది. తక్కువ ధరలో నాణ్యమైన సరుకు దొరుకుతున్నందున కొన్ని దేశాలు అటువైపు మొగ్గుచూపుతున్నాయి. గత దశాబ్దకాలం నుండి ఆంధ్రలో ఆక్వా పరిశ్రమ బాగా ఒడిదుడుకులకు లోనవుతుంది. పెరిగిన ఉత్పత్తి వ్యయం, పెరిగిన లీజు ధరలు, మేతల విషయంలో అడ్డగోలుగా పెరుగుతున్న ధరలు, విద్యుత్ వ్యయం, కూలీ ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాలు, వైరస్‌ల కాటు మార్కెటింగ్ సిండికేట్‌గా ఆక్వారంగాన్ని మింగేస్తుంది. వీటన్నింటిలో ప్రధానంగా కొనుగోలుదారుల సిండికేట్‌ను, మేత ఉత్పత్తి చేసే కంపెనీలమార్కెటింగ్ మాయాజాలానికి



అడ్డుకట్టవేస్తే కుదేలవుతున్న ఆక్వా పరిశ్రమ సగం దారికొస్తుంది. వీటిపైనే ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. 1993 సమయంలో రొయ్య మేత ధర రూ. 500 ఉంటే అదే ధర ఈరోజు రూ.2,700లకు చేరుకుంటే, అప్పట్లో 100 కౌంట్ ధర ఏ రేటు ఉందో అదే ధర ఇప్పుడు ఉంటే ఆక్వా రైతాంగం ఇక ఏవిధంగా గట్టెక్కుతుందో ప్రభుత్వాలు ఆలోచించాలి. ఆక్వారంగ ఇబ్బందులపై ఇప్పుడు గగ్గోలు పెడుతున్న అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా సరైన సమయంలో సకాలంలో నిర్ణయం తీసుకొంటే ఈ పరిస్థితి వచ్చేదికాదు. యూనిట్ విద్యుత్ రెండు రూపాయలకు ఇస్తామని ప్రకటించి చివరికి చేతులెత్తేసారు. నామమాత్రంగానే కార్యక్రమం అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వాజోన్-నాన్ ఆక్వా జోన్‌గా విభజించి యూనిట్ విద్యుత్ రూ.1.50కు నిర్దేశించింది. రూ. 2,377.57కోట్ల సబ్సిడీని అందచేసింది.ఇది మంచి పరిణామమే. ఆక్వాజోన్- నాన్ ఆక్వాజోన్ విషయంలో రైతులకున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇటీవల మంత్రులతో వేసిన సాధికారత కమిటీలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కంపెనీలు కొనడం లేదనే ఆరోపణలున్నాయి. చెరువుల పరిస్థితులకు అనుగుణంగా రేట్ల విషయంలో వ్యాపారులు మోసం చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామనే ఆవేదన ఆక్వారైతులలో ఉంది. ప్రధానంగా నాణ్యమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సీడ్‌ను ఉత్పత్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేదా ఆర్బికేల ద్వారా మెరుగైన సేవలు ఇతర రైతాంగానికి అందచేస్తున్న మేలు మాదిరిగానేసీడ్‌ను ఆక్వారైతులకు అందచేసే చర్యలుచేపట్టాలి. ఆక్వాపరిశ్రమ అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో గిడ్డంగులను భారీ స్థాయిలో ఏర్పాటు చేయాలి. శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి రైతులు ముందుకొస్తే నిర్దిష్టమైన నిబంధనలతో వారికి భూమి కేటాయించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. హైప్రోటీన్ వాడకం అవసరం లేకపోయినా రైతుల బలహీనతలతో ఆడుకుంటున్న వ్యాపార కంపెనీలపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రోటీన్ మేతల ధరలను నియంత్రించాలి. యూనిఫెస్ట్ లాంటి విదేశీ దిగుమతి మేత కస్టమ్స్ సుంకాలను,మిగిలిన ఖర్చులను తట్టుకొని సరఫరా చేస్తున్న ధరకు, స్థానికంగా దాణ తయారు చేస్తున్న కంపెనీలు ఎందుకు తక్కువ ధరకు మేతను అందచేయడం లేదు. దీనివెనుక జరుగుతున్న మతలబులపై నిగ్గు తేల్చాలి. ఎగుమతులే కాకుండా డొమేస్టిక్ మార్కెట్ అవకాశాల పరిధిని పెంచాల్సి ఉంది. వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించాలి.జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది. ఎపి ప్రభుత్వం ఆక్వా హబ్‌గా రాష్ట్రాన్ని మార్చేక్రమంలో ఆక్వా యూనివర్సిటీ, షిపింగ్ హార్బర్ల నిర్మాణం వంటి మౌలికసౌకర్యాలను పెంపునకు చర్యలు తీసుకోవడం హర్షణీయం. అటు పార్టీలు, రాజకీయ కోణంగా కాకుండా, వ్యాపారులు రైతులను పీడించే కాబులీవాలగా కాకుండా చిత్తశుద్ధితో ఆక్వారంగంపై సరైన రీతిలో కృషి చేస్తే మెరుగైన ఫలితాలను సాధించడం గగనమేమీకాదు.తద్వారా రైతులతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి ఈ క్రమంలో వ్యాపారులకు, కంపెనీలకు మేలు జరుగుతుంది.లేకుంటే బంగారు బాతు గుడ్డు కథలా తయారవుతుంది. ●

# పడకేసిన పారిశ్రామిక ప్రగతి

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మనదేశంలో గత ఎనిమిదేళ్లుగా పారిశ్రామిక ఉత్పత్తి క్రమంగా క్షీణిస్తుంది. ఈ సంవత్సరం అక్టోబరు నాటికి నాలుగుశాతం పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) పడిపోయింది. గత రెండు సంవత్సరాలలో ఇది మరింత తక్కువ స్థాయిలో పతనమైంది. ప్రధానంగా గనులు, తయారీ రంగం, విద్యుత్ ఉత్పత్తి మొదలైన అన్ని ప్రధాన రంగాలలో ఉత్పత్తులు క్షీణించిందని మొన్న సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన (ఐఐపీ) అధికారిక గణాంకాలను పరిశీలిస్తే విషయం తేటతెల్లమవుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో ఈ సంవత్సరం అక్టోబరు నాటికి మైనస్ 5.6 శాతానికి పతనమయింది. గత సంవత్సరం ఇదేనెలలో కొద్దిగా మెరుగైన 3.3 శాతం అభివృద్ధిలో పెరుగుదల కనిపించిందని జాతీయ గణాంకాల శాఖ వెల్లడించింది.ఈ వివరాలను లోతుగా పరిశీలిస్తే, విద్యుత్ ఉత్పత్తిలో 1.2శాతం గనుల రంగఉత్పత్తిలో వృద్ధిరేటు కేవలం 2.5 శాతం మాత్రమే కనపడుతుంది. ఇక ప్రైమరీ గూడ్స్, మౌలిక నిర్మాణ రంగంలో ఉత్పత్తి కనిష్టంగా 1 శాతానికే పరిమితమైనట్లు కనిపిస్తుంది. అలాగే క్యాపిటల్ గూడ్స్ ఉత్పత్తి రంగంలో కూడా 2.3 శాతంతో మరింత క్షీణించింది. అదే విధంగా కన్జూమర్ డ్యూరబుల్స్‌లో 15.3 శాతానికి దిగజారింది. నాన్ కన్జూమర్స్ రంగంలో కూడా మైనస్ 13.4 శాతానికి పతనమైంది. ఇక అంతకంటే ఘోరంగా ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పాదక రేటు కూడా 2.8 శాతానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఈ సంవత్సరం 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెల నాటికి ఐఐపి వృద్ధిరేటు 5.3 శాతానికే కుదించబడింది. కాగా



గత ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోలిస్తే కొద్దిగా మెరుగ్గా (20.5శాతం) వృద్ధిని సాధించింది. ఇదే మాదిరిగా ప్రైవేట్ రంగంలో కూడా చెప్పుకునే స్థాయిలో పెట్టుబడులు ఏమీ పెరగలేదు. మొత్తం మీద ఆర్థిక మంత్రి ఎంత బుకాయించినా భారత దేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిరేటు నానాటికీ పతనమవుతున్నట్లు ఐఐపీ వెల్లడించిన గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అలాగే రూపాయి పతనాన్ని నివారించడానికి ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రిజర్వ్‌బ్యాంకు విలువైన విదేశీ మారక నిల్వల్ని ధారళంగా వెచ్చించింది. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్యకాలంలో రూపాయి ఒడిదుడుకులను నిలువరించడానికి నికరంగా భారత రిజర్వ్‌బ్యాంకు 33.42 కోట్ల డాలర్లను విక్రయించిందని స్వయంగా మన ఆర్థిక మంత్రి లోక్‌సభలో వెల్లడించారు. ఇంత పెద్దమొత్తంలో విదేశీమారక విలువలను భారీగా ఖర్చుచేసినా ఫలితం లేకుండాపోయిందని చెప్పడానికి ప్రస్తుత అంతర్జాతీయ విపణిలో మన రూపాయి విలువే తెలుపుతుంది. ఏప్రిల్ నెల ఆరంభంలో డాలర్ మారకంలో 75.5 ఉన్న రూపాయి విలువ ఈ సోమవారం నాటికి 82.51 వద్ద ముగిసింది. ఈ మధ్యకాలంలో ఇది 9 శాతంపైగా పతనమయింది. గత కొద్ది వారాలుగా అమెరికా కరెన్సీ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 116 నుండి 105 మేరకు అంటే ఐదు శాతం తగ్గినప్పటికీ, రూపాయి ఆల్‌టైమ్ కనిష్టం 83.20 నుంచి 0.8 శాతం మాత్రమే కోలుకోగలిగింది. ఈ పరిస్థితి మన దేశ భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిదికాదు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో నిపుణులతో సంప్రదించి, వారు సూచించే సలహాలను, సూచనలు తప్పక పాటించి పరిస్థితులు మెరుగుపరచాలి. ●

# గాంధీ, నెహ్రూ వారసులు లేని కాంగ్రెస్ మనగలదా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

కాంగ్రెస్‌కు 138 సంవత్సరాల చరిత్ర, స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర ఉంది. కాని విదేశీయుడు ఎ.ఓ, హ్యూమ్ స్థాపించిన పార్టీ విదేశీరాలి చేతుల్లోనే పతనమవుతుందని కాంగ్రెస్ వ్యతిరేకులు అంటుంటే చాలా విచారం కలుగుతుంది. ఇందిరాలాంటి వ్యూహకర్త, రాజీవ్ లాంటి సాంకేతిక అభివృద్ధికి దోహదపడిన ఇండియా గాంధీ,నెహ్రూల వారసుల నుండి బయటపడడం అంటే కాంగ్రెస్ పార్టీని మూసివేసినట్లేనని భావించవచ్చు. ఒకరకంగా చూస్తే గాంధీ ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్‌ను రద్దు చేయాలని సూచించారు. కానీ దూరదృష్టితో మహాత్మాగాంధీ నెహ్రూను ప్రధాని చేయడం వలన ఇండియా ఐక్యంగా నిలబడిందనేది జగమెరిగిన సత్యం. కాని ఆయనను అధికార పార్టీ విమర్శించడం హాస్యాస్పదం. చనిపోయిన వారిపై నిందలు, ఆరోపణలు చేయడం మన హిందూధర్మానికి విరుద్ధం. అయినా మితవాదుల పార్టీ అయిన బిజెపి విమర్శలలో పసలేదు. అప్పటి బిజెపి నాయకులు స్వాతంత్ర్యం కాలంలో వలస పాలకులకు మద్దతు నిచ్చారు. 70సంవత్సరాల తర్వాత బిజెపి అధికారానికి వచ్చి వారిని విమర్శించడంలో నైతికతలేదు. స్వాతంత్ర్యం అనంతరం ఇండియా కాంగ్రెస్ నాయకత్వం గాంధీ నెహ్రూ వారసుల చేతుల్లోకి వెళ్లింది. అందువలననే కాంగ్రెస్ పార్టీ 58 సంవత్సరాలు అధికారాన్ని చెలాయించి 70సంవత్సరాలు వచ్చేటప్పటికి బలహీనపడింది. తిరిగి పుంజుకునే ప్రయత్నంలో అధికార పార్టీ 'ముక్త్ కాంగ్రెస్' నినాదంతో మరింత ఔన్నత్యాన్ని కోల్పోయి 2014కు 10 రాష్ట్రాలలో అధికారంలోనున్న పార్టీ కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితమైంది.దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా తమ ప్రాబల్యం కోల్పోయాయి.అధికారమే పరమావధిగా తన బ్రూట్ మెజారిటీతో అది కూడా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం వలన వచ్చిందే. నీతి నియమాలు, సంప్రదాయబద్ధమైన పార్టీ 'నెగిటివిజన్'తో గెంటుకొస్తుంది. ఈ స్థితి నుండి ఇండియాను కాపాడాలనే వారు చాలా దేశాలున్నాయి. గాంధీ కాలంలో స్థాపించబడిన ప్రజాస్వామ్య పాలనగా ముద్రవేసుకోవాలంటే రాజ్యాంగానికి కట్టుబడి స్వాతంత్ర్యోద్యమం స్థిరీకరించిన విలువలను తిరిగి పొందుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారానికి రావాలనే వారు దేశంలో 32శాతం మంది ఉన్నారు. వారిని కన్సల్టేట్ చేసుకోవాలంటే బలమైన నాయకుడు కాంగ్రెస్‌కు కావాలి. అదికూడా గాంధీ, నెహ్రూలనుండే రాగలగాలి. లేనియెడల కాంగ్రెస్ పార్టీ అదే రూపంలో ఉండదు. కాంగ్రెస్ వలన బాగుపడి, ఆ పార్టీ వలన అధికారాన్ని అనుభవించి వారి జవసత్వాలుడిగి, మద్దతులేని తనంతో కాంగ్రెస్‌ను పట్టుకొని వేలాడుతున్న నాయకులందరు కాంగ్రెస్‌ను నట్టేట్లో ముంచి వారి సౌఖ్యం వారు చూసుకుంటున్నారు. సమర్థవంతుడైన నాయకులు గాంధీ, నెహ్రూల నుండి ఎదగకపోవడంతో బిజెపికి అవకాశం దొరికింది. దానిని నిలబెట్టుకొనుటకు అక్రమ మార్గాన్ని అనుసరిస్తూ సిబిఐ,ఇ.డి. ఇన్‌కమ్ టాక్స్‌లను అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుకొంటున్నారు. కాని 1990లలో సోవియెట్ రష్యా విడిపోగా ఇండియా కూడా విడిపోతుందని పశ్చిమ దేశాల పండితులు ఊహించారు. కానీ



కాంగ్రెస్సే అధికారానికి వచ్చి ఇండియాను ఎల్‌పిజి పేరుతో ప్రపంచానికి అనుసంధానం చేయగా ఇండియా పుంజుకుంటే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని నాయకులు అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ఈ దేశానికి ఏమి తెచ్చిందని ప్రశ్నిస్తున్నారు? అయినా కాంగ్రెస్సే ఇండియా, ఇండియానే కాంగ్రెస్‌గా ప్రపంచానికి తెలుసు. కనుక ఆ ఉదార ప్రజాస్వామ్యాన్ని ప్రజలు కోరుకొంటున్నారు. అబద్ధాలతో అందలం ఎక్కడం కాదు. ఆచరణలో పేదరికం, ఆర్థిక స్వావలంబనను, స్వతంత్రతను చాటుకొన్న కాంగ్రెస్సే ఈ దేశానికి తగిన వారు. మితవాద పార్టీల పరిపాలన రాజ్యాంగేతరమైనది. కనుక నేడు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ఓటర్ల మీద ఉంది. ఇ.వి.ఎంల మీద కాదు. ఏదైన నిజం, సత్యం, ప్రజారంజకమైన పార్టీయే కొంతకాలం నిలబడగలదు. ప్రపంచ దేశాల ట్రెండ్స్‌ను పరిశీలిస్తే 58 సంవత్సరాలు పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే. ఆ పార్టీని నూతనతరం, యువత గుర్తించడం లేదు. ఎందుకంటే వారు స్వాతంత్ర్యద్యోమాన్ని చూడలేదు. దానితో షిఫ్ట్ తప్పక ఉంటుంది. ఏ దేశంలోనైనా పార్టీలు 60-70 సంవత్సరాల కంటే పాలన సాగించలేదు. మెక్సికో, అర్జెంటీనా, సోవియెట్ రష్యా కమ్యూనిస్టు పార్టీ 70 సంవత్సరాల కాలంలోనే నియంతృత్వం పోయి అధికారాన్ని కోల్పోయింది. ఈ స్థితిని బి.ఆర్ అంబేద్కర్ 1947లోనే గ్రహించి ఇండియాకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే మంచిదని అన్నారు. సోవియెట్ నియంతృత్వ అర్థశతాబ్దం కంటే ఎక్కువ నిలబడదని అంబేద్కర్ జోస్యం చెప్పారు. 1990లో సోవియెట్ రష్యాతోపాటు ఇండియా కూడా విచ్ఛిన్నమయ్యేది. కాని ఇండియాలో రాజ్యాంగం ఒక ఐక్యతశక్తి. కనుకనే ఇండియా కొనసాగుతుంది. ఓటు హక్కు పరమ పవిత్రమైంది. భారతీయులలో చాలామంది నిరక్షరాస్యులు కనుక దాని విలువ గ్రహించలేకున్నారు. ఓటరు పేదవారు కనుక ధనికులు ఆ ఓటుహక్కును ఖరీదు చేసి అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ స్థితిలో రెండే రెండు జాతీయ పార్టీలు. ఒకటి బిజెపి, రెండు కాంగ్రెస్. ఈ రెండింటి మధ్య పోటీ కాకుండా రెండు సంకీర్ణ గ్రూపుల మధ్య గత రెండు దశాబ్దాలుగా అధికారం చేతులు మారుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, దాని సంకీర్ణ పార్టీలు దశాబ్ద క్రితం అధికారాన్ని కోల్పోయాయి. అదే సమయంలో కాంగ్రెస్ ఐ.సి.యులోకి నెట్టబడింది. దాన్నుంచి బయటపడాలంటే సమర్థవంతమైన, వ్యూహకర్త నాయకుడు కావాలి. కాంగ్రెస్‌కు ప్రస్తుతం నాలుగోతరం నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ పుంజుకోవాలి.59 ఎంపి సీట్ల నుండి కనీసం 120 స్థానాలు గెలువగలిగితే తప్పక సంకీర్ణం యుపిఏకు కాంగ్రెస్సే నాయకత్వం వహించగలదు. అందుకే దేశ ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేసుకొనుటలో వెనుకబడిపోయింది. ఏమీ చేయకున్నా 130 కోట్ల ప్రజల్లో ఒక కోటి మందికి గ్యాస్ ఇచ్చాం, కరెంట్ ఇచ్చాం అని ప్రచారం తప్ప కిందిస్థాయిలోకి కాంగ్రెస్ పోకడల గూర్చి తెలియ చెప్పడంలో విఫలమైన కాంగ్రెస్ తిరిగి పునరుద్ధరించుకోవాలనే ఆకాంక్షను కలిగి ఉండాలి.అప్పుడే ప్రజలు నమ్మి మిగతా అధికార పార్టీతో బేరీజువేసుకొని మద్దతు పలుకుతారు. నేడు దేశ రాజకీయాలు నేరమయమయ్యాయి. 543 మంది ఎంపిలలో 239 మందికి నేరచరిత్ర, 4267 ఎమ్మెల్యేలలో 2720 మంది నేర చరితులున్నారు. ఇలాంటి స్థితి నుంచి దేశం బయట పడాలంటే అనుభవం ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకొంటున్నారు. ●

# మలేసియా ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదం



## పైలట్లే కూల్చేసి ఉంటారని నిపుణుల నివేదిక

**వాషింగ్టన్, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కిందట ప్రమాదానికి గురైన మలేషియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి సంబంధించి కొత్త వాదనలు తెరపైకి వచ్చాయి. పైలట్లే దాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ లోహవిహంగానికి సంబంధించిన శకలాన్ని పరిశీలించిన నిపుణులు ఈ మేరకు విశ్లేషిస్తున్నారు. ఎంహెచ్370 అనే ఈ విమానం 2014 మార్చి 8న కౌలాలంపూర్ నుంచి బీజింగ్‌కు వెళ్లే క్రమంలో అదృశ్యమైంది. ఆ సమయంలో అది మలేషియాలోని పెనాంగ్ దీనికి వాయవ్య దిక్కులో హిందూ మహాసముద్రం మీదుగా పయనిస్తోంది. ఆ తర్వాత ఎంత గాలించినా ఆ లోహ విహంగం ఆ చూకీ లభించలేదు. దీంతో విమానంలోని 239 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించినట్లుగా పరిగణించారు. బోయింగ్ 777 తరగతికి చెందిన ఈ విమాన చక్రాల బాగానికి సంబంధించిన తలుపు తుపాను ధాటికి 2017లో మడగాస్కర్ తీరానికి కొట్టుకొచ్చింది. అదే యేడాది టాటాలీ అనే మత్స్యకారుడికి ఇది దొరికింది. దీని ప్రాముఖ్యతను గుర్తించని అతడు అయిదేళ్లపాటు ఆ శకలాన్ని తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఆయన భార్య దీన్ని బట్టలు ఉతకడానికి ఉపయోగించింది. 25 రోజుల కిందట అది నిపుణుల దృష్టికి వచ్చింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీరు రిచ్ గాడ్‌ఫ్రే, అమెరికాకు చెందిన విమాన శకలాల అన్వేషకుడు బ్లెయిన్ గిబ్సన్‌లు ఆ భాగాన్ని విశ్లేషించారు. దానిపై సమాంతరంగా ఉన్న నాలుగు పగుళ్లను వారు గుర్తించారు. సాగరజలాలను బలంగా తాకినప్పుడు విమానానికి సంబంధించిన ఒక ఇంజిన్ విచ్ఛిన్నమై ఉంటుందని, ఆ క్రమంలో ఈ డోర్‌పై పగుళ్ల ఏర్పడి ఉంటాయని విశ్లేషించారు. వేగంగా సముద్ర జలాలను ఢీకొట్టేలా చేయడం ద్వారా విమానం విచ్ఛిన్నమయ్యేలా చేశారు. అలాగే చక్రాల భాగం విచ్చుకునేలా చేసి ఆ లోహ విహంగాన్ని సాధ్యమైనంత త్వరగా జలసమాధి చేయాలని భావించారు. దీన్ని బట్టి కూల్చివేతకు సంబంధించిన ఆధారాలను దాచేయాలన్న ఉద్దేశం కనబడుతోంది అని వారు పేర్కొన్నారు. చక్రాలను విచ్చుకునేలా చేయరు. అలాచేస్తే లోహవిహంగం విచ్ఛిన్నమై, త్వరగా నీటిలో మునిగిపోతుంది. ప్రయాణికులకు తప్పించుకోవడానికి సమయం కూడా పెద్దగా ఉండని నిపుణులు తెలిపారు. సాధ్యమైనని ఎక్కువ భాగాలుగా ఎంహెచ్370 విమానాన్ని విచ్ఛిన్నం చేయాలన్న తలంపు కుట్రదారుల్లో ఉందని వివరించారు.

# సీనియర్ సిటిజన్ రాయితీ పునరుద్ధరణ ఆలోచనలేదు



## పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రైల్వేల్లో సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న రాయితీలను పునరుద్ధరించలేమని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే ప్రయాణికులకు ఇస్తున్న సబ్సిడీలరూపేణా 59 వేలకోట్లు ఖర్చుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పింఛను, జీతాల బిల్లులు కూడా భారీగాపెరిగినందున సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలు ఇతర ప్రయాణరాయితీలను కుదిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర ఎంపి నవనీత్‌రాణా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ స్పందించారు. రాయితీలను పునరుద్ధరించే ఆలోచన ఏదీ ప్రభుత్వానికి లేదన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంనుంచి సీనియర్ సిటిజన్ల రాయితీలను రైల్వేశాఖ రద్దుచేసింది. ప్రయాణీకులసేవలకోసమే రాయితీలపరంగా రైల్వేలు 59వేల కోట్లు ఖర్చుచేస్తున్నాయని కొన్ని రాష్ట్రాల వార్షిక బడ్జెట్‌కంటే ఎక్కువ మొత్తంగా ఉందని ఆయన అన్నారు. సాలీనా పింఛన్ బిల్లులు రైల్వేశాఖకు 60వేల కోట్లు ఉందని, జీతాల బిల్లులు 97వేలకోట్లు అవుతోందని, మరో 40 వేలకోట్లు ఇందనంపై ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. ప్యాసింజర్‌సబ్సిడీలపై 59వేల కోట్లు గత ఏడాది ఖర్చుచేసామన్నారు. కొత్త సౌకర్యాలు వస్తున్నాయని, కొన్ని కొత్తనిర్ణయాలుకూడా తీసుకున్నామని ఆధునీకరణ రైల్వేలను ప్రయాణీకులు గమనించాలన్నారు. 500నుంచి 550 కిలోమీటర్ల దూరం వరకూ వందేభారత్ రైళ్లు నడుస్తాయని, ప్రస్తుతం సిట్టింగ్ సౌకర్యమే ఉందని త్వరలోనే స్లీపింగ్ సౌకర్యాలు కూడా వస్తాయన్నారు. దేశం నలుమూలలకు అయోధ్యను అనుసంధానంచేస్తామని ఆయన అన్నారు. దేశంలో మొత్తం 41 మేజర్ రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తున్నామని దశలవారీగా ఇతర స్టేషన్లుకూడా మెరుగుపడ తాయన్నారు. 2030 నాటికి కాలుష్యరహితంగా రైల్వేలు రూపాంతరం చెందుతాయన్నారు. హైడ్రోజెన్ రైళ్లకు రూపకల్పన జరుగుతోందన్నారు.

# ప్రపంచదేశాల్లో 65.51కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.62 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచంలో 65.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.62 లక్షలమంది చనిపోయారు. మరో 37,697 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63 కోట్లవరకూ నమోదుకాగామరో 1.84 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.07 కోట్లమందికికరోనాసోకి 19.69 లక్షలమందిచనిపోయారు. మరో 7758 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.45 కోట్లకుపైగా నమోదుకాగామరో 41.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.01 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.70 లక్షలమందిచనిపోయారు. మరో 9109 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.24 కోట్లమందికిపైగా కరోనా కేసులుంటే వారిలో 15.03 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 90.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.58 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.38 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,79,586 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. వీరుకాకుండా మరో 10,198 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 2,58,248 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే 1.33 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 22,684 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,271 మంది పరిస్థితి ఇప్పటికీ వైరస్‌తో విషమపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు తేలింది.



# రూ.12 కోట్ల కారును సొంతం చేసుకున్న హైదరాబాద్ బిజినెస్ మ్యాన్

**ముంబయి, డిసెంబరు 14:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపారి నసీర్‌ఖాన్ ఇపుడు అత్యంత ఖరీదైన లగ్జరీ కారు యజమానిగా మారారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా చెప్పే మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్‌ను ఆయన కొనుగోలుచేసారు. భారత్‌లో నసీర్‌ఖాన్ మొట్టమొదటి యజమాని అయ్యారు. ఈ కారు విలువ 12 కోట్ల రూపాయలుగా ఉంది. తాజ్‌ఫలక్‌నుమా పేలస్‌లో ఈ కారును ఆయనకు అంద చేసారు. ఈ కారు కొనుగోలుతర్వాత ఫలక్‌నుమా ప్యాలెస్ ఎదుట కారు ముందు నిలుచుని ఉన్న ఫోటోను ఆయన షేర్‌చేసారు. అంతేకాకుండా వెల్కమ్‌హోమ్ మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్ అంటూ ఆయన ఇన్‌స్టాలో పోసు చేసారు. ఎర్రటిరంగులో ఉన్న మెక్ లారెన ముందు నిలుచుని ఆయన ఫోటోలకు ఫోజులిచ్చారు. అంతేకాకుండా ఇన్ఫినిటీ మోటార్స్‌కు ప్రతినిధి లలిత్‌చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. కూపె వెర్షన్‌లో అత్యంత ఏరోడైనమిక్ డిజైన్‌తో ఈకారును పొందుపరిచారు.

ఈకారు రూఫ్ 11 సెకన్లలోనే మూసుకుంటుంది. 4.0 లీటర్ ట్విన్ టర్బో ఛార్జ్ వి8 పెట్రోల్ ఇంజన్‌తో నడుస్తుంది. కార్లను సేకరించే వ్యక్తిగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగాను నసీర్‌ఖాన్‌కు పేరుంది. విభిన్న లగ్జరీకార్లతో ఆయన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లో కనిపి స్తుంటారు. నసీర్‌ఖాన్‌కు రోల్స్‌రాయిస్ కుల్లి నన్ బ్లాక్ బాడ్జ్, ఫెరారి 812, సూపర్‌ఫాస్ట్, మెర్సిడెస్‌బెంచ్ జి350డి, ఫోర్డ్ ముస్తాంగ్, లాంబోర్గిని అవెంటడార్, లాంబోర్గిని ఉరుస్ లాంటి మరిన్ని ఖరీదైన కార్లు ఉన్నాయి.

# తవాంగ్ వద్ద చైనా ఆర్మీని తరిమికొట్టిన భారత సైన్యం

**తవాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), డిసెంబరు 14:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌వద్ద వాస్తవాధీన రేఖవెంబడి భారత చైనా బలగాల మధ్య డిసెంబరు 9న ఘర్షణలుచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత భూభాగంలోకి ప్రవేశించిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనికులను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నాయని కేంద్రం పార్లమెంటులోప్రకటించింది. తాజాగా గత ఏడాది ఇదేప్రాంతంలో భారత్‌చైనా సైనికులమధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. ఈనెల 9వ తేదీనాటి భారత్‌చైనా బలగాల ఘర్షణకు సంబంధించిన విడియోకాదని ఆర్మీ ఖండించింది. వైరల్ అవుతున్న విడియో వాస్తవాధీనరేఖ సమీపంలోని యాంగత్సే వద్ద గత ఏడాద ఇజరిగిన ఘర్షణకు సంబంధించినదని భావిస్తున్నారు. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనేది స్పష్టత లేదు. కానీ 2020 జూన్‌లోజరిగిన గాల్వాన్‌లోయ ఘటన తర్వాతనే జరిగిందని చెపుతున్నారు. ఒక మందలా వచ్చిన చైనా సైనికులను భారత జవాన్లు వీరోచితంగా ఎదుర్కొన్ని లాఠీలతో తరిమికొడుతున్న దృశ్యాలు విడియోలో ఉన్నాయి. చైనా సైనికులు ఇనుప చువ్వలు అమర్చినరాడ్లు, కర్రలు తదితర ఆయుధాలతో భారత్‌భూభాగంలోకి ప్రవేశించడం స్పష్టంగా కనిపించింది. మళ్లీ తిరిగి రాకుండా వారిని గట్టిగా కొట్టండి, తలలు పగులకొట్టడం, చర్చలుజరిపి చొరబాట్లకు పాల్పడకుండా ప్రశాంతత పాటించాలని నిర్ణయించారు. దౌత్య మార్గాల ద్వారా కూడా ఈ అంశాన్ని చైనా దృష్టికి భారత్ తీసుకు వెళ్లింది. ఘర్షణ తర్వాత ఇరుదేశాలు



మారో మారో వారిని తిరిగి వెనక్కి తరిమితరిమి కొట్టండి అంటూ పంజాబీలో జవానన్లు అరుస్తుండటం విడియోలో కనిపిస్తోంది. చైనా సైనికులను భారత జవాన్లు లాఠీలతోకొట్టి వారిని ముందుకు రాకుండా విజయవంతంగా నిరోధించడానికి పిడిగుద్దులు కూడా కురిపించారు. 9న భారత్ చైనా జవాన్లమధ్య ఘర్షణ విషయం బయటకు వచ్చిన తర్వాత ఈ విడియోను పలువురు రాజకీయ నాయకులు షేర్‌చేస్తున్నారు. ఘర్షణ తర్వాత ఇరుదేశాల స్థానిక కమాండర్లు శాంతించి తమ బలగాలను వెనక్కి మళ్లించాయి. అటుచైనాసైతం ఘర్షణలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా సరిహద్దుల్లో పరిస్థితి సాధారణంగా ఉందని తెలిపింది.

భారత్‌చైనామధ్య గుర్తించని 3488 కిలోమీటర్ల సరిహద్దులో 25 పాయింట్లపై వివాదం కొనసాగుతోంది. వీటిలో యాంగత్సే ఒకటి. ఈ సెక్టార్ ఖు లక్ష్యంగాచేసుకుని చైనా పదేపదే దుస్సాహసానికి తెగబడుతోంది.

# ఫిరోజాబాద్‌లో రోడ్డుప్రమాదం

## ఆరుగురు మృతి 22 మందికి గాయాలు

**ఫిరోజాబాద్(యుపి)డిసెంబరు 14:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఫిరోజాబాద్ సమీపంలోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం తెల్లవారుఝామున వేగంగా వస్తున్న ట్రక్కు బస్సును ఢీకొట్టింది. ఓ బస్సు 60 మంది ప్రయాణీకులతో పంజాబ్‌లోని లూథియానానుంచి ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి వెళుతోంది. ఈతరుణంలో తెల్లవారుఝామున నాలుగు గంటలప్రాంతంలో ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపైకి రాగానే వేగంగా వస్తున్న డిసిఎం వాహనం బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా 22 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అసెంబ్లీలో సిఎం నితీష్ అసహనం

## బీహార్ అసెంబ్లీలో చాప్రా కల్తీ మద్యం వివాదం

**పాట్నా, డిసెంబరు14:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అసెంబ్లీలో సహనం కోల్పోయారు. చాప్రాలో కల్తీ మద్యం తాగి 9 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సంబంధించి జరుగుతున్న చర్చల సిఎం కొంత ఆవేశానికి గురయ్యారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల రెండోరోజు అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధించుకోవడంతో సభ ఒక్కసారిగా గందరగోళంగా మారింది. సభ్యులు వాడివేడిగా మాటల తూటాలు పేల్చారు. సభ ప్రారంభమైన వెంటనే ఆర్జేడి, జెడియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి సభ్యులు నినాదాలు చేశారు. ఇటీవల జరిగిన కుర్హానీ ఉప ఎన్నికలో బిజెపి విజయాన్ని ప్రస్తావిస్తూ కుర్హానీ ట్రైలర్ మాత్రమేనని, తాము బీహార్‌ను గెలుస్తామని నినాదాలు చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్య కుర్హానీ నుంచి కొత్తగా ఎన్నికైన కేదార్‌గుప్తా ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. ఆ తర్వాత బిజెపి ఎమ్మెల్యేలు చాప్రా కల్తీ మద్యం ఘటనను లేవనెత్తారు. మద్య నిషేధం అమలులో ప్రభుత్వం విఫలమైందని నితీశ్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాప్రా ఘటనలో మరణించిన 9 మంది బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇది నితీశ్‌కు మరింత ఆగ్రహాన్ని కలిగించింది. మద్య నిషేధానికి అందరూ అనుకూలంగా ఉన్నారు. ఇప్పుడేమైంది. మీరు కల్తీ మద్యం గురించి మాట్లాడుతున్నారు? అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు.

తిరిగి సమావేశమైన తరవాత కూడా సభలో గందరగోళం కొనసాగింది. నిజానికి అసెంబ్లీలో నితీశ్ సహనం కోల్పోవడం ఇదే తొలిసారి కాదు. ఈ యేడాది మార్చిలోనూ నితీష్ ఇలాగే అప్పటి స్పీకర్ విజయ్‌సిన్హాపై విరుచుకుపడ్డారు. సభను రాజ్యాంగం ప్రకారం నడపాలని కోరారు. దీంతో స్పీకర్ తన అభిప్రాయాన్ని వివరించే ప్రయత్నం చేయగా సిఎం మరింత ఆగ్రహంతో ఊగిపోతూ స్పీకర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభను ఇలానే నడిపిస్తారా? ఇలాంటి జరగనివ్వబోమంటూ మండిపడ్డారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 152

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,247

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 152 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,247కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,743 మంది కోలుకోగా 3846 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,230కి చేరగా,79,87,626 మంది వరకు కోలుకున్నారు.1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,273కి చేరింది.అందులో 67,54,340 మంది కోలుకున్నారు.71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,586కి చేరింది.అందులో 40,29,890మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,275కి చేరింది. అందులో 35,56.168 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉదయనిధికి కేబినెట్‌లో స్థానం

## పదిమంది మంత్రుల పోర్టుఫోలియోలు మార్చిన స్టాలిన్




**చెన్నై, డిసెంబరు 14:** అధికారపార్టీ డిఎంకె యువజనవిబాగం కార్యదర్శి ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్‌ను ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఎట్టకేలకు వారసునికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి బుధవారం ఉదయనిధి స్టాలిన్‌చేత ప్రమాణస్వీకారంచేయించారు. ఆయనకు యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధిశాఖను కేటాయించారు. తన కృషి, శ్రమద్వారానే కుటుంబ రాజకీయాలు అన్న పదానికి అర్థంచెపుతానని ఉదయనిధి పేర్కొన్నారు. ఈసందర్భంగానే ముఖ్యమంత్రి స్టాలిన్ పది మంది మంత్రుల శాఖలను ప్రక్షాళన చేసారు. అంతేకాకుండా తాను స్వయంగా నిర్వహిస్తున్న ప్రత్యేకపథకాల అమలు పోర్టుఫోలియోను కూడా ఉదయనిధికి అప్పగించారు. సీనియర్ మంత్రులు దురైమురుగన్, కెఎన్ నెహ్రూ, ఉదయనిధి లాంఛనంగా సచివాలయంలో బాధ్యతలుస్వీకరించారు. ఇతర అందరు మంత్రులు అన్బిల్ మహేష్, ఇవివేలు, వి సెంథిల్ బాలాజీ ఇతర టాప్ అధికారులు రాజ్‌భవన్‌లోప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టాలిన్‌కు మంత్రిపదవి అప్పగించడంపై ప్రతిపక్ష ఎఐఎడిఎంకె కుటుంబపాలన మొదలయిందని, అందువల్లనే ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించింది. అసంతృప్తిగా ఉన్న సీనియర్‌మంత్రి ఐ పెరియసామికి సహకారశాఖతోపాటు గ్రామీనాభివృద్ధి, పంచాయితీశాఖను కూడా కేటాయించారు. శివ వి మెయ్యనాథన్‌కు పర్యావరణ వాతావరణ మార్పులుశాఖను కేటాయించారు. గ్రామీనాభివృద్ధిమంత్రి కెఆర్ పెరియకరుప్పన్ సహకార మంత్రిగాను, అటవీ మంత్రి కె.రామచంద్రన్‌ను పర్యాటక మంత్రిగాను నియ మించారు. దేవాదాయ మంత్రి పికె శేఖర్‌బాబు సిఎండిఎ శాఖను కూడా నిర్వహిస్తారు. మాథివెంతాన్ ఇప్పటివరకూ పర్యాటకశాఖను నిర్వహించగా కొత్త అటవీశాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలుస్వీకరించిన తర్వాత సినిమాల్లో నటించనని ఉదయనిధి ప్రకటించారు.

# ఢిల్లీ ఎయిమ్స్‌పై సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే

## కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఉన్నతాధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వర్ల హ్యాకింగ్ ఘటనలో సంచలన విషయం బయటకొచ్చింది. ఈ సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారులు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. హ్యాక్ చేసిన డేటాను ఆసుపత్రి వర్గాలు తిరిగి పొందినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఎయిమ్స్ సర్వర్లపై సైబర్ దాడికి పాల్పడింది చైనీస్ హ్యాకర్లే. హ్యాకింగ్ చైనా నుంచే జరిగినట్లు విచారణలో తెలిసింది అని ఆ అధికారి చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ ఎయిమ్స్‌లో మొత్తం 100 సర్వర్లుండగా అందులో 40 భౌతికంగా, 60 వర్చువల్‌గా పనిచేస్తున్నాయి. ఇందులో ఐదు సర్వర్లలోకి హ్యాకర్లు చొరబడినట్లు ఆ అధికారి తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ సర్వర్లలోని లక్షలాది మంది రోగులు డేటాను విజయవంతంగా తిరిగి పొందినట్లు పేర్కొన్నారు. మరోవైపు దీనిపై ఎయిమ్స్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. సర్వర్లలో ఈ హాస్పిటల్ డేటా పునరుద్ధరిస్తున్నాం. ఆన్‌లైన్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చే ముందు ఎయిమ్స్ నెట్‌వర్క్‌ను శానిటైజ్ చేస్తున్నాం. డేటా ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు మరికొంత సమయం పడుతుంది. అందువల్ల అప్పటివరకు ఆసుపత్రిలో అన్ని సేవలు మాన్యువల్‌గా జరుగుతాయి అని పేర్కొంది. ఎయిమ్స్‌లో సర్వర్లు మొరాయించినట్లు నవంబరు 23న తొలిసారి గుర్తించారు. ఆ తర్వాత హ్యాకింగ్ విషయం




వెలుగులోకి వచ్చింది. ఎయిమ్స్ నుంచి హ్యార్లు రూ.200 కోట్లు క్రిప్టోకరెన్సీ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి.

హ్యాక్ చేసిన సర్వర్లలో కోట్లాది మంది రోగుల సమాచారం నిక్షిప్తమై ఉంది. ఇందులో వివిఐపిలు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీల సమాచారం కూడా ఉంది. హ్యాకింగ్ గురించి తెలియగానే ఎయిమ్స్‌లో అన్ని సర్వర్లు, కంప్యూటర్లను యాంటీ వైరస్ సొల్యూషన్ ప్రక్రియ చేపట్టారు.

# సర్కారు కార్యాచరణతోనే దిగివచ్చిన ద్రవ్యోల్బణం

## పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్టానికి నవంబరునెలలో 5.85 శాతానికి దిగివచ్చింది. ఆహారం, ఇంధనం,తయారీ వస్తువులు ధరలు కొంతమేర నెమ్మదించడంతో ద్రవ్యోల్బణం తగ్గింది. గడచిన మేనెలనుంచి టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. అక్టోబరునెలలో మాత్రం 8.39శాతంగా నిలిచింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ ప్రభుత్వం ద్రవ్యోల్బణం తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ద్రవ్యోల్బణం ప్రస్తుతం అదుపులోనే ఉందని ప్రధానిమోడీ ఆయన గ్రూపు మంత్రులు సమయానుకూలంగా జోక్యంచేసుకోవడం వల్లనే ఇపుడు ధరలు తగ్గి ఫలితాలు కనిపిస్తున్నాయని సీతారామన్ అన్నారు. 2022:23 సంవత్సరం బడ్జెట్‌లో గ్రాంట్లపై డిమాండ్‌కు సంబంధించి ప్రశ్నలపై ఆమె మాట్లాడుతూ ద్రవ్యోల్బణంపై వివరణ ఇచ్చారు. ఆహార ఉత్పత్తులు నవంబరునెలలో 1.97శాతం ఉంటే అంతకుముందునెలలో 8.33శాతంగా ఉన్నాయి. కూరగాయలుధరలు మైనస్ 20.08శాతం ఉంటే అక్టోబరులో 17.61శాతంగా ఉందని మంత్రి వివరించారు. ఇక ఇంధనం, విద్యుత్‌రంగాలపరంగాచూస్తే ద్రవోనయల్బణం 17.35శాతంగా ఉంది. తయారీ రంగ ఉత్పత్తులపరంగా 3.59శాతంగా ఉందని మంత్రి పార్లమెంటులో వివరించారు. రిజర్వుబ్యాంకు అంచనాలు ఆరుశాతంగా ఉన్నాయి. అందుకు అనుగుణంగానే టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం నిలిచిందని ఆమె చెప్పారు.

## రేపు వడ్లపూడి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

వడ్లపూడి 33/11కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తుల పనులు చేయు నిమిత్తం శుక్రవారం ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు వడ్లపూడి, ఆర్‌హెచ్ కాలనీ, శ్రీకృష్ణానగర్, ఇండస్ట్రీయల్ ఈ, జి బ్లాక్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.

## మద్యం మత్తులో ఘర్షణ ఒకరి మృతి



**ఎస్.రాయవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

మద్యం మత్తులో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న చినగుమ్ములూరు మద్యం షాపు వద్ద రామయ్యపట్నం గ్రామానికి చెందిన పోలిశెట్టి గోవిందరావు, పుర్రె హరిబాబులు మద్యం సేవించేందుకు షాపువద్దకు వెళ్ళారన్నారు. మద్యం సేవించే క్రమంలో ఇరువురి మధ్య భేదాభిప్రాయం రావడంతో పుర్రె హరిబాబు పోలిశెట్టి గోవిందరావును ప్రక్కనున్న కర్రతో తలపై బలంగా కొట్టినట్లు తెలిపారు. దీంతో బాధితుడిని హుటాహుటిన విశాఖలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వారంరోజుల అనంతరం పరిస్థితి మెరుగవడంతో ఇంటికి తీసుకురాగా, నిన్న ఉదయం మరల పరిస్థితి క్షీణించడంతో విశాఖకు తరలించగా, చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు పుర్రె హరిబాబుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటనాస్థలికి సిఐ నారాయణరావు ఎస్ఐ ప్రసాదరావులు వెళ్ళి స్థానికులను విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## జనసేన పార్టీ గెలుపు దిశగా పనిచేయాలి : గంగులయ్య



**హుకుంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో జనసేన పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని జనసేన నాయకుడు గంగులయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం జన సైనికులకు దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను అడ్డుకునేందుకు జనసేన పార్టీ నిరంతరంగా పోరాడుతుందన్నారు. ఈ ప్రభుత్వం నిరంకుశ పాలనను అందిస్తూ ప్రజలకు తీరని కష్టాలు పాలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో పార్టీ చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని కోరారు. జనవరి 12వ తేదీన జరిగే యువశక్తి కార్యక్రమం జయప్రదం చేయడం కోసం గిరిజన ప్రాంతం నుండి భారీ ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. నాయకులు బలిజ కోటేశ్వరరావు మాదాల శ్రీరాములు సుధీర్ సురేష్ రాంబాబు అర్జున్ రాజభరత్ నాగరాజు రామకృష్ణ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వండి

**విభజన హామీలను అమలు చేయండి -దళితులపై దాడులను అరికట్టండి -కేంద్ర మంత్రి మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ సోషల్ జస్టిస్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంత్రి రాందాస్ అదవాలేతో సమావేశం**



**పీఎం పాలెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

సుమారు 20 నిమిషాలకు పైన కేంద్ర మంత్రి మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ సోషల్ జస్టిస్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంత్రి రాందాస్ అదవాలేతో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ ప్రాజెక్టులు ఎన్నికల సమయంలో ఇచ్చిన విభజన హామీలు అమలు కోసం, ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో దళితులపై ఎస్సీ, ఎస్టీ బీసీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అట్రాసిటీ కేసులు సమర్థవంతంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సాంఘిక దురాచారాలను అరికట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి జివి నారాయణ కోరారు. ఈ శీతాకాలం సమావేశాలలో ప్రత్యేక హోదా కోసం విభజన హామీల అమలు కోసం ప్రత్యేక ప్యాకేజీ కోసం డిబేట్ జరగాలని బిల్లు పాస్ చేయాలని కోరామన్నారు. ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జి ఏ నారాయణరావు డాక్టర్ అజయ్ కుమార్ వి శ్రీనివాసరావు అడ్వకేట్ వై అరుణ్ బాబు ప్రొఫెసర్ జాన్సన్ బాబు దయాకర్ ఎడ్లపాటి రమణ పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవం



**యలమంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్జీవో నాయకులు ఉల్లి కృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడుగా వై. నారాయణరావు, ఉపాధ్యక్షులుగా యలమంచిలికి చెందిన తంగేటి నాగేశ్వరరావు ఎన్నికవడం పట్ల బుధవారం ఏపీఎన్జీవో అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## తుఫాన్‌కి దెబ్బతిన్న పంటలు పరిశీలించిన ఏవో ఉమాదేవి



**యలమంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో ఇటీవలే తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను బుధవారం యలమంచిలి వ్యవసాయాధికారి ఉమాదేవి పరిశీలించారు. మరలా తుఫాను ఉండటంతో రైతులకు పంటలను కొయ్యవద్దని సూచించారు. అదే విధంగా దెబ్బతిన్న పంటకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిఎ వీణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జి.మాడుగుల గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థుల మధ్య ఘర్షణ

**విద్యార్థి జర్త కొండబాబు పరిస్థితి విషమం -పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి -గిరిజన సమాఖ్య డిమాండ్**

**పాడేరు/జి.మాడుగుల, డిసెంబర్14,ప్రభాతవార్త**




జి.మాడుగుల మండలం గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థుల మధ్య విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో జర్త కొండబాబు అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య జిల్లా సహ కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య నా యకులు జల్లి రాజబాబు డిమాండ్ చేశారు. 9వతరగతి చదువుతున్న జర్త కొండబాబును ఈ నెల 6న సాయంత్రం 4:30 గంటల సమయంలో అంబలి తాగుతున్నాడని, అదే సమయం లో 9వ తరగతి చదువుతున్న సాయి శరత్ వాలీబాల్ ఆడుతూ తన్నడంతో జర్త కొండబాబు అనే విద్యార్థిపై ముఖంపైన వాలీబాల్ తగలడంతో జర్త కొండబాబు, సాయి శరత్ అనే ఇద్దరు విద్యా ర్థుల మధ్య గొడవ జరిగిందని అదే రోజు రాత్రి సాయి శరత్ ఫ్రెండ్ ఎం దిలీప్ కలసి వెళ్లి, బెడ్ మీద పడుకొని ఉన్న జర్త కొండబాబు గుండెలపై మూడు నాలుగు సార్లు ఎక్కి దూకడంతో, తీవ్రఅస్వస్థకు గురయ్యాడని 7వ తేదీ ఉదయం క్లాస్ టీచర్, హెల్త్ అసిస్టెంట్ జి.మాడుగుల ఆసుపత్రిలో ట్రీట్మెంట్ అందించినప్పటికీ కొండబాబు పరిస్థితి విషమంగా ఉండడంతో తనను స్వగృహానికి స్కూల్ యాజమాన్యం పంపించడం జరిగిందని ఇంటికి వెళ్లిన కొండబాబు అస్వస్థత ఉండడంతో ముక్కు నుండి నోరు నుండి రక్తం రావడంతో, ఏమి జరిగిందని తల్లిదండ్రులు అడుగగా జరిగిన వివరాలు కొండబాబు చెప్పడాని, కొండబాబు పరిస్థితి విషమంగా ఉండడంతో పాడేరు జిల్లా ఆసుపత్రికి చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నప్పటికి పరిస్థితి విషమించడంతో వైజాగ్ కేజీహెచ్‌కి రిఫరల్ చేస్తున్నట్టు వైద్యులు పేర్కొన్నారు. విద్యార్థులపై, నిర్లక్ష్యంగా వహించిన స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## భారీ విస్తరణకు ప్రణాళికలు

**విశాఖపట్నం, డిసెంబర్14 ప్రభాతవార్త**

ఎన్ఎస్ఇలో నమోదైన రాజనందిని మెటల్స్ సంస్థ హర్యానా కేంద్రంగా పనిచేస్తున్న కాపర్ కంటిన్యూయస్ వాటాదారుకు బోనస్ ప్రకటించినట్లు ఆసంస్థ మీడియా విభాగం తెలిపింది. కాపర్ కంటిన్యూయస్ కాస్టింగ్ రాడ్స్ సిసిఆర్ ఉత్పత్తిలో అగ్రగామి విస్తృతమైన శుద్ధి ప్రక్రియలను ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తున్న ఈ సంస్థకు రెండు ఎకరాల విస్తీర్ణంలో రెండు తయారీ ప్లాంట్లు ఉన్నాయన్నారు. విస్తరణ కోసం స్థలాలను సేకరించడం జరిగిందన్నారు. 55 వేల చదరపు అడుగుల భూమిని సంస్థ కొనుగోలు చేసినట్లు ఎన్ఎస్ఇకి తెలియజేశారు. తద్వారా టర్నోవర్ 4వందల కోట్లుకు పెరుగుతుందన్నారు.

## భార్యను కత్తితో గాయం చేసిన భర్త



**పద్మనాభం డిసెంబర్ 14 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి పంచాయితీ రౌతులపాలెం గ్రామానికి చెందిన మజ్జి పోతయ్య 2005వ సంవత్సరంలో మజ్జి సూర్యమును వివాహం చేసుకొన్నారు. వివాహ సమయంలో కట్న కానుకలుగా రూ.లక్ష నగదు, ఐదు తులాల బంగారం ఇచ్చారు.కొద్దికాలం సంసారం బాగానే సాగినా ప్రతిరోజు మజ్జి పోతయ్య తాగి వచ్చి సూర్యమును హిం సించేవాడు. తనకున్న ఇద్దరు ఆడపిల్లలతో మజ్జి సూర్యము భర్త వేధింపులను భరించలేక పుట్టింటికి వెళ్ళిపోయింది. పెద్దల సమక్షంలో మజ్జి సూర్యమును అత్తవారింటికి పంపగా వేధించే క్రమంలో బుధవారం కత్తితో భార్య చేతిపై పోతయ్య గాయం చేశాడు. తీవ్ర రక్తస్రావంతో పద్మనాభం స్టేషన్‌కు వచ్చి మజ్జి పోతయ్య వల్ల ప్రాణహాని ఉందని సూర్యము కంప్లైంట్ చేయడంతో సిఐ సన్యాసినాయుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మరో శిశువు మృత్యువాత



**జి.మాడుగుల, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని మంగళవారం మరో శిశువు మృత్యువాత చెందింది. గెమ్మెలి పంచాయితీ వరిగేలపాలానికి చెందిన మాతె రవి, సోములమ్మ దంపతులకు పుట్టిన రెండవ సంతానం (3నెలలు) బాబు వాంతులు చేస్తూ మంగళవారం తెల్లారి 3గం.ల సమయంలో స్వగృహంలో మృతి చెందాడు. సోమవారం ఇద్దరు శిశువులు మృతి చెందిన విషయం తెలిసిందే. ముక్కు పచ్చలారని చిన్నారులు వరుస మరణాలపై మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి శిశు మరణాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16న మెగా రక్తదాన శిబిరం

**పాడేరు, డిసెంబర్14,ప్రభాతవార్త**

విజయ్ దివస్ సందర్భంగా జాతీయ సేవా పథకం పాడేరు ఆధ్వర్యంలో గణేష్ కొమ్మోజు సహాయ సహకారంతో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం. వరకు నిర్వహించనున్నామని కావున ప్రజలందరు, యువకులు, రక్తదాతలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టిఅబ్బాయి, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి పాడేరు గౌరీ శంకర్‌రావు కోరారు.

## గిరిజన మత్స్యకారులను న్యాయం జరిగేలా చూడాలి

**మత్స్యశాఖ ఎఫ్డిఓను కోరిన దారెలా సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి**

**పాడేరు, డిసెంబర్14,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో గిరిజన మత్స్యకారుల సమావేశం బుధవారం జరగవలసి ఉంది అయితే జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో గిరిజన మత్స్యకారులు దారులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామితో కలిసి మత్స్యశాఖ ఎఫ్డిఓ గిరిజన మత్స్యకారులు సమావేశం అయ్యారు. దారెల సర్పంచ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో 500 మంది గిరిజన మత్స్యకారులు ఉన్నారని వారికి లైసెన్స్ వల్ల బోటు ఇప్పించే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పరిస్థితులను గుర్తించి 90% సబ్సిడీ ద్వారా చేపల పెంపకానికి చెరువులు మంజూరు చేయాలని మత్స్యకార కుటుంబాలకు అండగా ఉండాలని కోరగా మత్స్యశాఖ ఎఫ్డిఓ స్పందిస్తూ జిల్లా కలెక్టర్, మత్స్య శాఖ కమిషనర్‌కి లేఖ రాస్తేనే ఈ సమస్యపై ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తాయని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఎఫ్డిఓ హామీ ఇచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో బుధవారం సమావేశం ఉందని తెలుసుకున్న గిరిజన మత్స్యకారులు జిల్లా కలెక్టర్ లేరని తెలియడంతో నిరాశతో వెన్నుతిరిగారు. గిరిజన మత్స్యకారుల సమస్యలపై స్పందించి వారికి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన నాయకులు పాంగి రాము లక్ష్మణ్ పాత్ర గంగాధర్ గోపి సహదేవ్ పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతో సుపరిపాలన

**గుమ్మిరేవులు గ్రామ సచివాలయం, ఆర్‌బికే ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

**గూడెంకొత్తవీధి, డిసెంబర్14,ప్రభాతవార్త**



గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ లో సుపరిపాలన అందించేందుకు సాధ్యమైందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకే వీధి మండలం గుమ్మిరేవులు గ్రామ సచివాలయం, ఆర్బికే కేంద్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పారదర్శకమైన పాలన అందించేందుకు జగన్మోహన్ రెడ్డి ఓ వినూత్న విధానాన్ని తీసుకొచ్చారని అదే గ్రామ సచివాలయాల వ్యవస్థని చెప్పారు. గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్య పాలన దిశగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఉపయోగించుకుని గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలని కోరారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, గుమ్మిరేవులు సర్పంచ్ కమలమ్మ, ఎంపీటీసీ నాదెల గాన దీపిక, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్ సీలేరు వైఎస్ఆర్సిపి నాయకులు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సిహెచ్ ఆనంద్, గూడెం ఎంపిటిసి పి నాగమణి, ధారకొండ ఎంపీటీసీ రామన్న, గిరి, ధారకొండ సర్పంచ్ ఎం రాజు, దామానపల్లి సర్పంచు కె.రామకృష్ణ, పెదవలస సర్పంచు వంశీ, వైఎస్ఆర్సిపి మండల నాయకులు బి.లక్ష్మణ్, ఎ.అంజి, పి.బుజ్జి, ఎన్ వెంకట్రావు, పిసుమలత, డి.గణేష్, కె.బలరాం, పి.సత్యనారాయణ, నూకరాజు చింతపల్లి ఎంపీపీ అనూష దేవి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుష్పలత, ఎంపీటీసీ కుమారి, పద్మ మండల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపలోనూ సంక్షేమ వెలుగులు: ఎమ్మెల్యే



**గూడెంకొత్తవీధి, డిసెంబర్14,ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడపగడపలోనూ సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జీకే వీధి మండలం గుమ్మిరేవులు గ్రామ సచివాలయం పరిధిలోని గుమ్మిరేవులు, కాకనూరు గ్రామాలలో గడపగడపకూ మన ప్రభుత్వంలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై 110 గడపలను సందర్శించారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి నేటి వరకూ ప్రజల కోసమే పని చేశారని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, గుమ్మరేవులు సర్పంచ్ కమలమ్మ, ఎంపీటీసీ నాదెల గాన దీపిక, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్ సీలేరు వైఎస్ఆర్సిపి నాయకులు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సిహెచ్ ఆనంద్, గూడెం ఎంపిటిసి పి నాగమణి, ధారకొండ ఎంపీటీసీ రామన్న, గిరి, ధారకొండ సర్పంచ్ ఎం రాజు, దామానపల్లి సర్పంచు కె రామకృష్ణ, పెదవలస సర్పంచు వంశీ, వైఎస్ఆర్సిపి మండల నాయకులు బి.లక్ష్మణ్, ఎ.అంజి, పి.బుజ్జి, ఎన్ వెంకట్రావు, పి సుమలత, డి.గణేష్, కె.బలరాం, పి.సత్యనారాయణ, నూకరాజు ఎం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?


**ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర**



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

రోజుకో చిన్నారి అశువులు బాస్తున్నా ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ప్రశ్నించారు. సమస్య పెద్దదైన ప్రతిసారీ ఏదొక హడావిడి చేసి తప్పించుకోవడమే తప్ప శాశ్వత పరిష్కారం ఎందుకు చూపడం లేదని నిలదీశారు. ముంచింగిపుట్ మండలం ఏనుగురాయి పంచాయతీ కొండపడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారుల ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి పెద్దగా పట్టింపు లేదని ఇప్పటివరకూ 82 మంది ఆదివాసి చిన్నారులు ప్రాణాలు కోల్పోతే దానిమీద సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి గిరిజనుల ఆరోగ్యం కాపాడాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు ఉంటుందని విమర్శించారు. ఎప్పుడైనా కొత్త ప్రభుత్వం వస్తే కొత్త పథకాల ద్వారా మరింత మేలు చేకూరే అవకాశం ఉంటుందని అందరూ ఆశిస్తారని, కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేయడం దారుణమని విమర్శించారు. ఉపాధ్యాయులను ఎన్నికల నుంచి తప్పించగలరు గాని ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. సర్పంచ్ లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్ మండల అధ్యక్షులు బలరాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి, పెదబయలు ఎంపీపీ కొండయ్య, అరకు మహిళ పార్ల మెంట్ కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ, ఏనుగురాయి మాజీ సర్పంచ్ ముకుంద పడాల్, టిఎన్ ఎస్ఎఫ్ఎం చిన్న, తెలుగుదేశం పార్టీ పంచాయితీ అధ్యక్షులు బి.రామారావు, ఎస్.బాబుజీ, నాగేంద్రప్రసాద్, బాబురావు, కే.అంజన్న, కె.రామన్న, కిముడు లక్ష్మన్న, కిముడు ఆదన్న, కిముడు చిట్టిబాబు, కిముడు సత్యం, కిముడు లంబన్న, కిముడు ఈశ్వర్, మాజీ సర్పంచ్ కిముడు తిరుపతిరావు, కిముడు గోపాల్, కిముడు గోవిందు, కిముడు పుష్పలత, పాంగి నీలాంబరం, పాంగి నాగేశ్వర రావు, పాంగి లంబోధర్, పాంగి ఆనందరావు, పాంగి జానకమ్మ, రాంగి నారాయణ, పాంగిగాయత్రి పాల్గొన్నారు.

## రెండు నెలలు జీతాలు లేక ఇబ్బంది పడుతున్న 108 సిబ్బంది



**పద్మనాభం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ మండలంలో ఉన్న 108 వాహన సిబ్బంది గత రెండు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇవ్వక పోవుటచే నాన ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అత్యవసర సర్వీసులతో ప్రజల జీవితాలను కాపాడుతూ నిరంతరం ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉంటున్న మాకు జీతాలు రాక కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉందని పద్మనాభ మండలంలో ఉన్న 108 సిబ్బంది ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టెక్నీషియన్లు మధు కుమార్ తిరుపతిరావు డ్రైవర్లు మాదిరెడ్డి రామనాయుడు రాజు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి గద్దె దింపాలి : మాజీ మంత్రి కిడారి



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయితీ లుక్కురు గ్రామంలో మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న అసమర్ధ పాలన విధానాలను తెలియ పరచడం జరిగిందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలన మూడు సం.లు గడిచిన అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేశాయని నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా ఉన్నాయని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు లేవని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రజలందరు ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరి సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జగత్ రాయ్, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్య నారాయణ, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారంజీ ప్రసాద్, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు, అరకు అసెంబ్లీ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి మజ్జి చిన్ని, మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పెలమాలా చిరంజీవి, టీడిపి సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో, అరకు అసెంబ్లీ తెలుగుయువత ఆర్గనైజర్ సెక్రటరీ కోడా రాంబాబు, టీడిపి సీనియర్ నాయకులు కిల్లో లైకొన్, బత్తిరి రామరావు, నాగేంద్ర, కొర్ర రాజారావు, గోపాల్, మండి కిషోర్ కుమార్, గూడ వార్డు మెంబర్ కిల్లో రాంబాబు, ఐటీడీపి కో కన్వీనర్ ఉబెట్టి శివ సాగర్, స్వామి, రాజు, రామరాజు, ప్రసాద్, లైకొన్ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి భవనం ప్రారంభం

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామపంచాయితీ కీలగాడ గ్రామంలో గ్రామపంచాయితీ సర్పంచ్ కె శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు విశాఖ ఉమ్మడి జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరుకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శతకం బుల్లిబాబు జెడ్పీటీసీ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ కె.శివశంకర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఆసుపత్రికి భవనం రావడం గ్రామపంచాయితీ ప్రజలు, బంగారుమెట్ట, దారేలా, వనభసింగి, పెడగుడ, ఏనుగురాయి, జరేలా పరెడ గ్రామపంచాయితీ ప్రజలందరు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రి భూమి దానం చేసిన కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయితీ వైస్ సర్పంచ్ వి.జగన్నాధం వార్డు సభ్యులు బొంజుబాబు పరంజ్యోతి శ్రీను కిరణ్ కుమార్ సుభద్ర, లకే కేశవరావు సమాల సూర్యనారాయణ మాజీ సర్పంచ్ సిహెచ్‌రాజేస్వారి, వాలంటీర్స్ పి.మూర్తి బాబులాల్ రవింద్రనాథ్ కామేష్ పాల్గొన్నారు.

## సకాలంలో జీతాలు ఇవ్వని ప్రభుత్వం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందా?

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమునిపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

ఒకటవ తారీకు వచ్చిందంటే చాలు టెన్షన్‌గా ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాలో జీతాలు పడేవని, కానీ నేడు జగన్ రెడ్డి పుణ్యామా అని ఎప్పుడు జీతాలు పడతాయో తెలియని అయోమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రెండు వారాలు దాటినా ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా జీతాలు చెల్లించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసిపీ ప్రభుత్వమేనని గంటా నూకరాజు అన్నారు. ఇదేమి ఖర్మ ఈ ప్రభుత్వ ఉద్యోగులకు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటికీ ఇంకా 45 శాతం మంది ఉద్యోగులకు జీతాలు అందలేదంటే ప్రభుత్వం ఎంత సమర్ధవంతంగా పనిచేస్తుందో అర్ధమవుతుందని అన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి అయితే ఇక ముందు ముందు ఎలాంటి సమస్యలు వస్తాయోనని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగులు కలిపి 13 లక్షల మంది ఉన్నారని, వీరికి ప్రతీనెలా రూ.5,500 కోట్ల జీతాల రూపంలో ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టినా వేల కోట్లు అప్పులు చేసినా జీతాలు ఇవ్వని పరిస్థితి ఉంటే రాష్ట్ర అభివృద్ధి పరిస్థితి ఏంటని, చాలీచాలని జీతాలతో సతమత మవుతున్న వారిపై ఇలాంటి కక్ష సాధింపులకు దిగడం మంచిది కాదని గంటా నూకరాజు అన్నారు. వీఆర్ఏలకు పెంచిన జీతం పెద్దమొత్తం కాకపోయినా ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత కక్ష పూరితంగా వ్యవహరిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా కుటుంబ ఐక్య క్రిస్మస్ వేడుకలు

**ఆనందపురం డిసెంబర్ 14 ప్రభాతవార్త**



ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పెద్దిపాలెం, హార్వెస్ట్ మిషన్ మీటింగ్ హాల్ వద్ద మండల కుటుంబ ఐక్య క్రిస్మస్సు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల క్రైస్తవ పాస్టర్ల, కుటుంబాలతో ఈ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాక్యోపదేశకులుగా, రెవ జెస్సీ రత్న కుమార్ విచ్చేసి క్రీస్తు సందేశాన్ని అందించారు. వారు మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ, వాత్సల్యత, ప్రతి మానవుడి హృదయంలో ఉండాలని, క్షమాగుణం కలిగిన వారు, క్రీస్తుకు దగ్గర వారని వ్యాఖ్యానించారు. కలం ఫౌండేషన్ అధ్యక్షులు మమ్ములు తిరుపతిరావు, న్యాయవాది కెపి దేశాయ్, మాజీ మండల మైనారిటీ కోఆప్షన్ సభ్యుడు జంగం జోషి అతిథులుగా పాల్గొన్నారు. క్రీస్తు ప్రేమ పూర్ణుడు కనుక ఆయనలా మనం ప్రేమ కలిగి ప్రతి ఒక్కరికి సహాయం చేసే సేవా గుణం కలిగి ఉండాలని అతిథులు వక్కానించారు. ఫెలోషిప్ అధ్యక్షులు, ఎం.అబ్రహం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యూసి అధ్యక్ష కార్యదర్శులు రెవ.పద్మ కుమార్, ఎస్‌విపిడి ప్రభాకర్, స్థానిక ఫెలోషిప్ పాస్టర్లు ప్రభుదాస్, ప్రశాంత్ కుమార్, హనుక్, డేవిడ్ రాజు, పుష్ప, జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తర్లువాడలో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ



**ఆనందపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**


ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జడ్పిటిసి అభ్యర్థి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. రచ్చబండలో సమస్యలపై చర్చ జరిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలను ఏరకంగా ఇబ్బంది పెడుతుందో ప్రజల నుంచి తెలుసుకొని రాబోయే ప్రభుత్వం కచ్చితంగా తెలుగుదేశమేనని ఈ వైఎస్సార్ ప్రభుత్వంపై జగన్ రెడ్డి పాలనపై ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అన్నారు. నిత్యావసర సరుకులు నియంత్రణ లేదనీ, మద్యపాన నిషేధం అని చెప్పి నాసిరకం మద్యంతో ఆంధ్రప్రదేశ్‌ని కల్తీ మద్యాంధ్రప్రదేశ్‌గా చేసిన ఘనత ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస్, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు ఎర్ర నాయుడు, తర్లువాడ పార్టీ ప్రెసిడెంట్ మజ్జి సన్యాసిరావు, సీనియర్ నాయకులు టీ నరసింహ, తాట్రాజు అప్పల రామస్వామి, టిఎన్ఎస్ఎఫ్ బసన అప్పలరాజు, టి అప్పలరాజు నియోజకవర్గ వాణిజ్య విభాగ జనరల్ సెక్రెటరీ గుండు చిన్నబాబు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటబోతు సుమంత్ నాయుడు తదితర మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ

**మాడుగుల డిసెంబర్ 14 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలంలోని, అప్పలరాజుపురం రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఎంపీపీ కురచా జయమ్మ నారా యణమూర్తి వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ద్వారా ఇది అందిస్తున్నామని దీంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించామన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోళ్లను చేస్తున్నామని ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 20 రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. కాబట్టి రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రైతులు చెంతకే ప్రభుత్వం అని రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ జరుగుతుందని అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు కొనుగోలు, వేరుశనగలు విత్తనాలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి పసు సంవర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది గ్రామంలో రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భవిష్యత్‌లో ఇదే రాష్ట్ర కార్యాలయం కావాలి

- పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ ఆకాంక్ష
-ఘనంగా వైసీపీ కార్యాలయం శంకుస్థాపన



అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జిల్లా వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం భవనం శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక ఎండాడలోని పనోరమా హిల్స్ సమీపంలో సుమారు రెండు ఎకరాల స్థలంలో నిర్మించనున్న కార్యాలయం భవనానికి వైసీపీ ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజిని, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ న్యాయపరమైన అడ్డంకులు తొలగిన వెంటనే విశాఖ పరిపాలన రాజధానిగా అవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ నిర్మితమవుతున్న వైఎస్ఆర్ మిగతా11లో



## సామాజిక ప్రయోజనాన్ని విలువల్ని
# సరికొత్తగా చూపిస్తున్న నేత సీఎం జగన్

రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గత ప్రభుత్వం చేసిన సాధికార సర్వే ఆధారంగా అడ్డగోలు హౌస్ హోల్డ్ కార్డులను ఏకం చేయడం ద్వారా ప్రసుత్తం కొందరు సంక్షేమ పథకాలను అందుకోలేక పోతున్నారని, సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ విధానాలపై దృష్టి పెట్టారని అన్నింటినీ సరి చేస్తారని మంత్రి అన్నారు. కోరువాడ గ్రామంలో ప్రతి ఇంటికి 336 కొళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నామని, అదనంగా 20వేల లీటర్ సామర్ధ్యం గల ట్యాంకు నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. గడపగడపకు వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి గడిచిన మూడేళ్లలో అన్ని విధాల 7కోట్ల రూపాయల లబ్ధిరూపాయాల లబ్ధిచేకూర్చమని ముత్యాలనాయుడు అన్నారు. గ్రామంలో ఉన్న డ్రైనేజీ, సిసి రోడ్డు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సుమారు 13.50 లక్షల నాడు-నేడు ఆధునికీకరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు అంగన్వాడీ కేంద్రంలోని ఆహారం, వసతులను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనూరాధ, ఎంపిపి రెడ్డి జగన్‌మోహన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

తక్షణమే ఘటనా స్థలానికి చేరుకొని రక్షించిన ఎస్బీ హెచ్‌సి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఒంటరితనానికి లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన భార్యాభర్తలను స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సి రక్షించారు. మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో నగర స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సుభానికి వాట్సాప్‌లో అమెరికా నుంచి కాల్ వచ్చింది. తమ తల్లిదండ్రులు ఒంటరితనం వల్ల ఒత్తిడికి గురై నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంటున్నారని కాల్ చేసిన వ్యక్తి తెలియపరిచాడు. నగరంలోని అంబికా రెసిడెన్సీ, సున్నపువీధిలో నివాసముంటున్నారని, వారి పేర్లు సత్యనారాయణ గుప్తా (65), రమణ కుమారి (62)లుగా మిగతా11లో



# హీరో నాగిరెడ్డి తిప్పల అయితే తెరచాటు కష్టంలో దేవన్‌రెడ్డి

## - దేవన్‌రెడ్డి పాత్ర కూడా ఏనలేనిది.. సుదీర్ఘ రాజకీయ నేపధ్యం- ఈ కుటుంబంతో పెట్టుకుంటే తిప్పలే

గాజువాక(అల్లిపురం), డిసెంబర్ 14, ప్రభాతవార్త



పుత్రోత్సాహం తండ్రికి పుత్రుడు జని ్మంచినప్పుడే పుట్టదు.. .ప్రజలు కుమారుని గొప్పతనాన్ని జనులు పోగిడినప్పుడే తన తండ్రికి కలుగును అన్న సామెత అక్షరాల నిరూపిస్తున్నారు. దేవన్‌రెడ్డి గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గాజువాక అసెంబ్లీ ఫలితంలో హీరో నాగిరెడ్డి తిప్పల అయితే తెరచాటు కష్టంలో దేవన్‌రెడ్డి పాత్ర కూడా ఏనలేనిది. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఈ కుటుంబంతో పెట్టుకుంటే తిప్పలే అని. తండ్రికి తగ్గ తనయుడు తండ్రీ కొడుకుల చొరవ ముందు శత్రువులు తలోంచక తప్పలేదు. స్వయంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను మట్టికరిపించిన తిప్పల కుటుంబంతో పెట్టుకుంటే తల పండిన నేతలకు చుక్కలే. మత్స్యకార కదలికలు, పరిశ్రమల తాకిడి ఉన్న ఈ నియోజకవర్గంలో సమస్యల్ని ఎదుర్కోవడం చాలా కష్టం మరో ప్లాంట్ సెగ, గంగవరం పోర్టులో బీజేపీ ఆర్థిక మాంత్రికుడు ఆధాని చాయల్ని కాదంటూ నాగిరెడ్డి పరిపాలిస్తున ్న తీరు ప్రశంసనీయం నాగిరెడ్డి వెన్నంటి ఉంటూ అందరితో మమేకం అవుతున్న దేవన్‌రెడ్డి పరిపక్వత కు గాజువాక నీరాజనం పడుతుంది. నియోజక వర్గస్థాయిలో ఇప్పటికే 50 సచివాలయంలలో కలియతిరిగిన తండ్రి కొడుకులకు జేజేలు పలుకుతున్నారు. రోజుకు ఆరు గంటలు కష్టపడుతున్న వీరు రాష్ట్రంలోనే ఆదర్శమయ్యారు. ప్రజలు మనసులు వీరు గాజువాకలో ఎవరికైనా కష్టమొస్తే నాగిరెడ్డి కుటుంబీకుల తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయి. ఆపా ్యయంగా పలకరించే తీరు ఆదరణ అమోఘం దీంతో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకూ నిర్వహించే ప్రజా దర్బార్ సూపర్ సక్సెస్ నియోజకవర్గంలో పల్లా కుటుంబాన్ని ఎదుర్కొని రాజకీయం చేయగల తిప ్పల ముందు ఎవరి ఆగడాలు పనిచేయవు. ఓవర్ యాక్షన్ లేకుండా ప్రజల సమస్యల పరిష్కారమే యాక్షన్ అంటున్న తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి అవసరం గాజువాకకు ఆవశ్యకం వుందంటున్నారు.



# వంకాయల మారుతిప్రసాద్‌ను పరామర్శించిన ముత్తంశెట్టి



అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త


వైసీపీపార్టీ సీనియర్ నాయకులు కనకమహాలక్ష్మి ట్రస్ట్ బోర్డు సభ్యులు అయిన వంకాయల మారుతిప్రసాద్ కొన్ని వ్యక్తిగత కారణాలు వలన అనారోగ్యం పాలై గాయిత్రి మెడికల్ హాస్పిటల్‌లో చేరడంతో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఉదయం ఆయన్ని కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.


# గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో డిడి కొండలరావు ఆకస్మికంగా తనిఖీలు



పాడేరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపసం చాలకులు ఐ.కొండలరావు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న పెదగూడ,కిలగాడ,బంగారుమెట్ట, కొరవంగి,రూడకోట,తురకలవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను డిడి కొండలరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో వసతి గృహాల్లో గిరిజన విద్యార్థుల విద్యాబోధన ఏవిధంగా జరుతుంది..విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేస్తున్నారా లేదా అలాగే స్టాక్ రిజిస్టర్‌ను డిడి కొండలరావు మిగతా11లో




రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ప్రథమ కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరుకావడానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హెలీప్యాడ్ దగ్గర ఆహ్వానం పలికిన ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కెకె.రాజు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, అవంతి కళాశాల వైస్ చైర్మన్ నందేష్‌బాబు, ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్, వైసీపీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు (ప్రభాతవార్త విశాఖపట్నం)

# శుక్రవారం రాత్రి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

## శనివారం నుంచి నెల రోజుల పాటు స్వామి అమ్మవారి తిరువీధి సేవలు

నక్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తంగావెంచేసిఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 16వతేదీ శుక్రవారం రాత్రి 6గంటల 18 నిమిషాలకు ధనుర్లగ్నం ప్రారంభంనుంచి 30రోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలునిర్వహించడం జరుగుతుందని ఆలయప్రధాన అర్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులుచెప్పారు. దీనిలో భాగంగా శ్రీదేవి భూదేవిసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారు వేర్వేరువాహనాలలోను గోదాదేవి అమ్మవారు పల్లకీలోనూ అధిష్టింపచేసి నెలరోజులపాటు ప్రతిరోజూ ఉదయం వేళల్లో గ్రామతిరువీదిసేవలు నిర్వహించడం జరుగుతుందనిచెప్పారు. ఈనెలరోజులు కొండదిగువ ఆలయంలో నిత్యఅర్చనలు బాలభోగనివేదనలు నిత్యహోమాలు పూర్తిచేసిన తర్వాత స్వామివారి ఉత్సవమూర్తులతోనూ గోదాదేవిఅమ్మవారి ఉత్సవమూర్తులతోనూ తిరువీదిసేవలు నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. జనవరి 2వతేదీనుండి రాపత్తుఅధ్యయన ఉత్సవాలు, స్వామివారి ధనుర్మాస అధ్యయన ఉత్సవాలలో భాగంగా జనవరి 2వతేదీనుండి ఆలయంలో రాపత్తు అధ్యయన ఉత్సవాలు పదిరోజులపాటు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా జనవరి 2వతేదీ సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారిని పుణ్యకోటివాహనంలో అధిష్టింపచేసి రంగనాధుడు అలంకారంలోనూ ఆలయంలోగల వివిధ ఉత్సవమూర్తులను వివిధవాహనాలలోనూ అధిష్టింపచేసి మొత్తం 8వాహనాలతో ఒకేసారి గ్రామతిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆరోజునుండి10రోజులు పాటు నారాయణ దివ్యప్రభంధసేవాకాలములు స్వామివారి ఉత్సవమూర్తులతో రాత్రి తిరువీదిసేవలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా జనవరి 11వ తేదీ రాత్రిస్వామివారి ఉత్సవమూర్తులను పుణ్యకోటి వాహనంలో అధిష్టింపచేసివైకుంఠవాసుని అలంకరణలో గ్రామతిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. శ్రీస్వామివారి విశేష ఉత్సవంలో భాగంగా జనవరి 14వతేదీ భోగిపండుగ సంధర్భంగా గోదారంగనాదుల కళ్యాణం గోదాదేవి పుష్పతోటలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 15వతేదీ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని శేషతల్పవాహనంలో స్వామివారితిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వామివారి ఆలయంలో ఎంతోప్రతిష్టాత్మికంగా నిర్వహించే కనుమ పండుగ సంధర్భంగా ఈనెల 15వ తేదీన సాయంత్రంశ్రీస్వామివారి ఉత్సవమూర్తులను పుణ్యకోటివాహనంలో అధిష్టింప చేసి రాజాధిరాజ అల ంకరణలోగరుడాద్రి పర్వతం చుట్టూ గిరిప్రదక్షిణ ఉత్సవము అనంతరం బందురసరస్సు వద్దగల లంకవారి మండపంలో కరి మకరి సంవాదము తీర్ధగోష్టి ప్రసాదవినియోగము అనంతరం గ్రామతిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

### ఉత్సవాలకు టిటిడి ఏర్పాట్లు

శ్రీవారి ఆలయంలో నిర్వహించే ధనుర్మాస అధ్యయన ఉత్సవములలో భాగంగా భక్తులసౌకర్యార్ధం ఆలయంలోనూ గాలిగోపురం వద్ద పెండాల్సుకార్పెట్లు అలాగే విద్యుత్‌అలంకరణలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూధర్మప్రచారపరిషత్‌అలాగే అన్నమాచారి ప్రాజెక్టువారి సంయుక్తఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం అన్నమాచారిసంకీర్తనలు హరికధలు పురాణ కాలక్షేపాలు కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్లు దేవస్థానం ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు చెప్పారు. ఈకార్యక్రమంలో ఆలయఅర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటివెంకటశేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టాల్సిన కరెంటు బిల్లులను రద్దు చేయాలి



పాయకరావుపేట, డిశెంబర్ 14 ప్రభాతవార్త

విద్యుత్‌సరఫరా వినియోగంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన200యూనిట్లలోపు సబ్సిడీఉండటంతో మీటర్‌రీడింగ్ లైన్‌మేన్ మీరు బిల్లుకట్టనవసరంలేదని చెప్పేవారని అయితేసబ్సిడీ వస్తుందన్న నమ్మకంతో తాము బిల్లులు కట్టకూడదనుకునే వాళ్ళమనిఅయితే ఒక్కొక్క కస్టమర్‌కు 27వేలు అలాగే 6వేల వరకూ బిల్లులు వస్తే కూలీనాలీచేసుకునే తాము ఏవిధంగా చెల్లించగలమని పాయకరావుపేట అంబేద్కర్‌కోలనీకిచెందిన దళితులు ఆవేదన వ్యక్తంచేస్తూ సమస్య తెలియచేసారు. ప్రభుత్వం తాము కట్టవలసిన విద్యుత్‌బకాయిలను రద్దుచేయాలని అలాగేతమకు 200 యూనిట్సు సబ్సిడీ ప్రక్రియ పునరుద్ధరించాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో కువ్వలకుమార్, పెంటలక్ష్మి, జంపనసూర్యారావు, జగదీష్, పెంటచంద్రమ్మ, దండాతలుపులు, బర్రిపార్వతి, పెంటకళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందనం సేవ్‌చేయాలంటూ విద్యార్థుల ప్రదర్శన

పాయకరావుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సేవ్ ఫ్యూయల్ డే సంధర్భంగా ఇందనం సేవ్‌చేయాలంటూ పాయకరావుపేట శ్రీచైతన్యఇంగ్లీషు మీడియంస్కూలు విద్యార్థులు పాయకరావుపేట పట్టణంలో బుధవారం ప్రదర్శనద్వారాఇందనం యొక్క ఉపయోగాలు అలాగే భవిష్యత్‌లో ఇంధనం కొరతలేకుండా వినియోగించడంవంటి వాటిపై తెలియచేసారు. రెగ్యులర్‌గా వాహనాలను సర్వీసు చేయించుకోవడం వల్లమైలేజీ వస్తుందని తెలిపారు. అలాగే టైర్లునిర్ణీతసమయం వరకూ వినియోగంలో ఉండాలన్నారు. వీల్‌బేలన్సుసరిగ్గా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈసంధర్భంగా సంస్థయాజమాన్యంమాట్లాడుతూ పిల్లలలో విద్యతో పాటుగా అనేకవిధాలుగా సమాజానికి ఉపయోగపడే సేవాకార్యక్రమాలపై అవగాహన కలుగచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థనిర్వాహకులు వివేక్, సత్యనారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టాన్ని నమోదుచేయడంలో అధికారుల నిర్లక్ష్యం

నక్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పంటనష్టాన్ని నమోదుచేయడంలో అధికారులు తీవ్రంగా నిర్లక్ష్యంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్‌రైతుసంఘం అనకాపల్లిజిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు ఆరోపించారు. బుధవారంనక్కపల్లిమండలం ఉపమాక రెవెన్యూ మనబాలవానిపాలెం గ్రామంలో మాండూస్ తుఫాన్‌కారణంగా నష్టపోయిన రైతుల పంటపొలాలను పరిశీలించారు. తుఫాన్‌పోయి 3రోజులుఅవుతున్నా నేటికీ కూడా రెవెన్యూ వ్యవసాయశాఖ అధికారులు నష్టపోయిన రైతులపంటలను పరిశీలించక పోవడం పంటలనష్టాన్ని నమోదుచేయకపోవడం అత్యంతదారుణమన్నారు. నష్టాన్ని చెల్లించడానికి మార్గదర్శకాలు అత్యంతఅశాస్త్రీయంగా ఉన్నాయని తెలిపారు. వ ంటలు కోసిన పరిపనలు నీటమునిగితే దానికి నష్టపరిహారం ఇవ్వడం సాధ్యంకాదని వ్యవసాయఅధికారులు ప్రకటించడం సరైనది కాదని దానిని వెంటనే సవరించి రైతుల పంటలు ఏస్థాయిలో నష్టపోయినానష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేసారు. వెంటనే కష్టాలలో ఉన్న రైతులనుఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎంరాజేష్, పిక్కిరాజు, రైతులుమనబాల సత్తిబాబు, మనబాలదేముళ్ళు, మనబాలదేవుడిరాజు, మనబాలనాని తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడికేంద్రాల పర్యవేక్షణ.. గృహసందర్శన

## ఎత్తులు, బరువులు తీయుటపై ఐసిడిఎస్ అధికారుల శిక్షణ



కొయ్యూరు, డిసెంబర్14, ప్రభాతవార్త

గ్రోత్‌మోనటరింగ్ డ్రైవ్‌లో భాగంగా మారుమూల గ్రామాల్లోని పలు అంగనవాడికేంద్రాలను సందర్శించిన ఐసిడిఎస్ అధికారులు, అంగనవాడికేంద్రాల్లోని పిల్లల ఎత్తులుకొలుచుటబరువులు తీయుటపై కార్యకర్తలకు శిక్షణనిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం సిడిపిఒ విజయకుమారి, సూపర్‌వైజర్ లలిత మండలంలోని తులబాడగెడ్డ అంగనవాడికేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎత్తులు,బరువులు తీయుటలో అంగనవాడికార్యకర్తకు శిక్షణనిచ్చారు. అటుపై మూలపేటగ్రామంలో గృహసందర్శన చేసి గర్భవతుల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించారు. అటుపై మర్రిపాలెం అంగనవాడికేంద్రాన్ని కూడా తనిఖీచేసారు. ఎత్తులు,బరువులు తీయుటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి కూడా వివరించారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమంలో ఆయా అంగనవాడికేంద్రాల కార్యకర్తలు, హెల్పర్లు, పలువురు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత, ఉన్నతప్రమాణాలు లోపించరాదు


## పనులు త్వరితగతిన పూర్తిచేయాలి-టిడబ్ల్యుఇఇ రాజు

కొయ్యూరు, డిసెంబర్14, ప్రభాతవార్త



అభివృద్ధిపనుల్లో నాణ్యత, ఉన్నతప్రమాణాలు లోపించరాదని టిడబ్ల్యు ఇఇ కె.రాజు సూచించారు. మండలం లోని డౌనూరులో అల్లూరిసీతారామరాజు పాఠశాలలో రూ.1కోటి67లక్షల నిధులతో జరుగుతున్న 'నాడు- నేడు' పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన పనులతీరును క్షుణ్ణంగా తనిఖీచేసారు. పనులు నాణ్యతగా, ఉన్నతప్రమాణాలతో ఉండేందుకు తగు సూచనలు అందించారు. అటుపై నిమ్మలపాలెం, బంగారంపేటగ్రామాల్లో సిసిడిపి నిధులతో జరుగుతున్న అభివృద్ధిపనులను ఆయన పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెఇ రామకృష్ణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మృతిచెందిన తాపీమేస్త్రీల కుటుంబాలకు ఆర్థికసహాయం అందజేత-మజ్జూరి



పాయకరావుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మృతిచెందిన తాపీమేస్త్రీల కుటుంబాలకు సంఘం తరుపున భవననిర్మాణకార్మికసంఘంరాష్ట్రనాయకులు మజ్జూరినారాయణరావు, కమిటీసభ్యులు బుధవారం ఆర్థికసహాయం అందజేసారు. పాయకరావుపేట మండలం పిఎల్‌పురం అలాగే వామవరం, తాళ్ళూరు గ్రామాలకు చెందినతాపీమేస్త్రీలు ముగ్గురు ఇటీవల మృతిచెందారు. దీంతో ఒక్కొక్కరికీ 5వేల వంతున సంఘంతరుపున సహాయంగా అందచేసినట్లు మజ్జూరినారాయణరావు తెలిపారు.

# వుడా లేఅవుట్లో అపార్ట్మెంటుకు పంచాయితీ నోటీసులు జారీ

## పనులు నిలిపివేయాలని ఆదేశాలు

పాయకరావుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక ఉడా లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న జిప్లస్4 అపార్ట్మెంటుకు డిఎల్‌పిఓ మూర్తి ఆదేశాల మేరకు పంచాయితీ ఇవో చంద్రశేఖర్ నోటీసులు జారీచేశారు. పాయకరావుపేటలోఅక్రమఅపార్ట్మెంట్ నిర్మాణాలు అనిపేరుతో ప్రభాతవార్త కథనం ప్రచురితమైన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ కథనంలో ఉన్న అపార్ట్మెంట్ పోటో ఉన్న ప్రాంతానికి వెళ్ళిఆ అపార్ట్మెంట్‌కు నోటీసు జారీచేశారు. పంచాయితీ ప్లాన్ అప్రూవల్‌కు విరుద్దంగా అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతున్నందున తక్షణమే నిర్మాణపనులు ఆపివేయాలని నోటీసులో పేర్కొన్నారు. పాయకరావుపేట పట్టణంలో పంచాయితీప్లాన్ అప్రూవల్‌కు విరుద్దంగా అనేక అపార్ట్మెంట్లు నిర్మాణదశలో ఉన్నాయి. వీటినికూడా గుర్తించి నోటీసులు జారీచేయవలసిన అధికారులు నోటీసులు జారీచేయకుండా కాలయాపన చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేస్తే భవిష్యత్‌లో ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేయాలనేఆలోచన నిర్మాణదారులకు ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త ఓటర్ల నమోదు వేగంగా పూర్తి చేయాలి : తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి



రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త

కొత్త ఓటర్ల నమోదు వేగంగా పూర్తి చేయాలని బి.యల్.ఓలకు రాజవొమ్మంగి తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారినసూచించారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి తహశీల్దారు కార్యాలయంలో బుధవారం బి.యల్.ఓలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మరణించిన ఓటర్లను తొలగించాలన్నారు. 75 శాతం కంటే 6 బి తక్కువ ఉండరాదన్నారు. వలస ఓటర్లును గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, త్రినాద్, బి.యల్ ఓలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీకి రికార్డులను సిద్ధం చేయండి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త



ఉపాధిహామీ సామాజిక తనిఖీకి రికార్డులను సిద్ధం చేయాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ సిబ్బందికి సూచించారు. బుధవారం రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ 2020.21 సం., 2021..22 సం.లో ఏప్రిల్ వరకూ జరిగిన 1,200 పనులపై సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. 3,600 కుటుంబాలు మార్చి నాటికి 100 రోజులు పూర్తి కావాలన్నారు. డిసెంబరు నెలాఖరుకు 32 వేల 247 పనిదినాల కల్పన లక్ష్యంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఏపిఓ ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో 2,985 పనులను గుర్తించి 4లక్షల 44 వేల 500 పనిదినాలను ఉపాధికల్పనకు ఎస్టిమేట్లు వేసి మండలపరిషత్ పాలకవర్గ తీర్మానానికి పంపనున్నామన్నారు. ఈకార్యక్రమంలో జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, బిఎఫ్‌టిలు దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని, లక్ష్మమ్మ ఫీల్డ్‌అసిస్టెంట్లు, కంప్యూటర్ సిబ్బంది శ్రీనివాస్, సహదేవుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పొగమంచు కమ్మేస్తుంది.. లైట్లు వెలుగులో వాహన రాకపోకలు



రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో బుధవారం ఉదయం పొగమంచుతో కమ్మేసింది. ఇంటి నుండి బయటకు వస్తే వర్షంలో తడిసిన రీతిలో తయారు అయ్యే పరిస్థితి ఏర్పడింది. 516 ఈ జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు లైట్లను వేసుకుని ప్రయాణాలను సాగించాల్సి వచ్చింది. పాదచారులు ఎదురుగా వచ్చే వారిని గుర్తించలేని విధంగా దట్టంగా పొగ మంచు అల్లుకుంది. పొగ మంచులో తిరిగితే తలనొప్పి, రొంప వంటి సీజనల్ వ్యాధులకు గురౌతున్నారు.

# చౌంపి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మేట్లు పంపిణీ చేసిన తహశీల్ధారు వేణుగోపాల్

అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలో రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మంచి పేరు తెచ్చుకున్న మండ ల తహసీల్ధారు వేణు గోపాల్ మరో ముందడగు వేసి విధి నిర్వహణ తో పాటు సేవా కార్యక్రమం చేపట్టి అందరి మన్ననలు పొందారు. మండలంలోని చౌంపి పంచాయతీ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కుర్చునే మే ట్లు పంపిణీ చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే తహసీల్ధారు వేణుగోపాల్ తన సొంత నిధులతో పిల్లలకు మేట్లు పంపిణీ చేయడం తో పిల్లల తల్లిదండ్రులు తహసీల్ధాను అ భినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, అంగన్వాడీ కార్యకర్తలు, విఆర్‌ఓ కోటేశ్వరావు పాల్గొన్నారు.

# ఆదివాసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

## గిరిజన గ్రామాల్లో ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర

అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



పాడేరు లో ఈ నెల 30 వ తేదీ శుక్రవారం నాడు జరిగే ఆదివాసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండలంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర జరిగింది. దీనిలో బాగంగానాయకులు జేఏసి ముఖ్య సలహాదారులు సోనాయి గంగరాజు, జిఎస్‌యు జిల్లా అధ్యక్షులు బూడిద సుమన్, రవీంద్ర, అనిల్, వెంకట్ , కామరాజు, ఉదయ్, సూరిబాబు, ప్రసాద్ తదితరులు మండలంలోని చౌంపి, మాడగడ, సుంకరమెట్ట చినలబుడు, పద్మాపురం పంచాయతీ ల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పాడేరు లో ఈ నెల 30 న జరిగే ఆదివాసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బోయవాల్మీకి మరియు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జారి చేసిన జిఓ నెంబర్ 52 మరియు సమ్యూల్ ఆనంద్ కమీషన్ ను రద్దు చేయాలని, స్థానిక ఆదివాసీలకు శత శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ షెడ్యూల్డ్ ప్రాంతాల ఉద్యోగ నియామకల చట్టం చేయాలని డిమాండ్ చేసారు. ఈమేరకు పాడేరు డివిజన్ 11 మండలాల్లో ఆదివాసీ హక్కుల పరిరక్షణ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. దీనిలో బాగంగా పాడేరు లో ఆదివాసీ గర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాద్యక్షులు నందో, జేసి కో కన్వీనర్ వి కామేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

## - ప్రజలతో ముఖాముఖి




పరవాడ, డిసెంబర్14, ప్రభాతవార్త

పాఠశాల్లో మౌలిక వసతుల కల్పన,ప్రభుత్వ నిధులతో నిర్మించే భవనాలు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ రవి సుభాష్ అధికారులను అదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రవి సుభాష్ నాయుడుపాలెం పంచాయితీలో సుడిగాలి పర్యటన జరిపారు. ఈసందర్భంగా అక్కడి ప్రజలతో కలెక్టర్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై పలు ప్రశ్నలు వేసి వివరాలు రాబట్టారు. అంగనవాడి సెంటర్‌నుసందర్శించి అక్కడ ఉన్న పలువురుని అంగనవాడి సేవలు ఎలా అంతున్నాయి అనే విషయాలను అడిగితెల్సుకున్నారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు ఆట స్థలం లేదని కలెక్టర్ దృష్టికి ఉపాద్యాయులు తీసుకురావడంతో వెంటనే ప్రభుత్వ భూమిని ఆట స్థలం కోసం కేటాయించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. గ్రామ సచివాలయంను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని తప్పని సరిగా బయోమెట్రిక్ హాజరు నమెదు చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమం ప్రతి రోజు మధ్యాహ్నం సచివాలయంలో నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. స్పందన ఆర్జీలు వస్తె వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో ఎండిఓ హేమసుందరరావు, తహశీల్దార్ ప్రకాశరావు,ఎంఇఓ సునీత, మండల ఇంజనీర్ రామారావు, ఐసిడియస్ అధికారులు,పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, మండల, జిల్లా ప్రణాళికల తయారీపై అవగాహన

పరవాడ,డిసెంబర్14, ప్రభాతవార్త



రాబోయో వార్షిక సంవత్సరంలో గ్రామ పంచాయితీల్లోను, మండల పరిషత్‌లో అభివృద్ధి ప్రణాళికలు తయారీకు తగిన విధంగా శిక్షణ నిచ్చేందుకు వీటిలో పాల్గొనే వారికి తగిన శిక్షణ నివ్వడానికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి తెలిపారు. గ్రామ పంచాయితీల్లోను, మండల పరిషత్‌లో అభివృద్ధి ప్రణాళికలు తయారీకు జిల్లా పరిషత్ నుండి మండలంలో కల్పించవల్సిన సౌకర్యాలపై వారికి తగిన విధంగా తెలపడం వంటి వాటిపై గ్రామ సచివాలయ సిబ్బందికి, మండలంలో ప్రజా ప్రతినిధులకు జిపిడిపి,బిపిడిపిపై శిక్షణా కార్యక్రమాలు బుధవారం నుండి మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైయ్యాయి. వీటిలో ఇప్పటికే శిక్షణ పొందిన వారు మండలంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ నిభందనలు, ప్రాధాన్యత అంశాలు వచ్చె ఆర్థిక సంవత్సరంలో గ్రామ, మండల స్థాయిలో చేపట్టబోయే పనులు, కార్యక్రమాలపై ముందుగానే ప్లాన్ చేసుకోవడానికి తగిన పనులు, ప్రాధాన్యతలు వంటి వాటిపై వివరించారు.ఈకార్యక్రమంలో ఎండిఓ హేమసుందరరావు, తహశీల్దార్ ప్రకాశరావు,ఇఓఆర్‌డి పద్మజ,ఎంఇఓ సునీత, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ప్లాస్టిక్ ప్రాసెసింగ్‌లో నైపుణ్యాభివృద్ధి కోసం

## సిఐపిఇటితో ఎన్టీపిసి సింహాద్రి ఒప్పందం

పరవాడ,డిసెంబర్14, ప్రభాతవార్త



యువతకు ప్లాస్టిక్ ప్రాసెసింగ్‌లో నైపుణ్యాభివృద్ధి కోసం సిఐపిఇటితో అవహానా ఒప్పందం కుదుర్చుకున్నామని ఎన్టీపిసి సింహాద్రి సిజియం చౌక్సే అన్నారు. బుధవారం ఎన్టీపిసిలో జరిగిన ఒక కార్యక్రమంలో సిఐపిఇటి ప్రతినిధులకు ఒప్పంద పత్రాలను సిజియం చౌక్సే అందించారు. ఈసందర్భంగా సిజియం మాట్లాడుతు ఎన్టీపిసి సమీప గ్రామాల్లో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ నివ్వడానికి తమ సియస్‌ఆర్ నిధులు 73.04 లక్షల రూపాయాలు కేటాయించామని అన్నారు. వీటితో 60 మంది యువతను ఎంపిక చేసి విజయవాడలో గల సిఐపిఇటి సంస్థ ఆద్వర్యంలో ఉచిత వసతి భోజనంతో అందించి వారికి 6నెలల శిక్షణ నివ్వనున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో సిఐపిఇటి జాయెంట్ డైరెక్టర్ సిహెచ్ శేఖర్, ఎన్టీపిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిహెచ్ ఆకస్మిక తనిఖీ - నిర్మాణ పనులు పరిశీలన



నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిని డిసిహెచ్ పి.శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన ఆయన పలు వార్డులను పరిశీలించారు. పలు వార్డులను పరిశీలించి వైద ్యసేవల పట్ల రోగులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన భవన నిర్మాణ పనులకు సంబంధించి బి.ఏ.నాయుడుతో పరిశీలించారు. ఏఏ విభాగాలు ఎక్కడ ఉన్నాయి. ఎంత వరకు పనులు జరుగుతున్నాయి, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఇంజినీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఆయన పలు రికార్డులు పరిశీలించి సమయపాలన పాటించాలని సూచించారు. ప్రధానంగా కమీషనర్ వైద్యసేవల పట్ల దృష్టిపెట్టారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్కరూ ఆస్పత్రికి వచ్చే రోగులకు సరైన వైద ్యం అందించాలని అన్నారు. వైద్యులు స్థానికంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ ఎప్పుడు వసా్తరో, ఎప్పుడు తనిఖీ చేస్తారో తెలియదని, నిర్ల క్ష్యంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. హెచ్‌డిఎస్ ఫండ్ ్స సకాలంలో ఖర్చుపెట్టాలని, అలా పెట్టకపోతే నిధులు వెనక్కుపోతాయని అన్నారు. ఆస్పత్రికి పరిశీలించిన ఆయన సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. డి.ఈ నాగేశ్వరావు, డాక్టర్లు జనార్ధన్, మల్లిక, ఈశ్వర్, జయలక్ష్మి, శ్రీధర్, హెడ్‌నర్స్, ఇమాం తదితరులు ఉన్నారు.

# వై.వీ, ధర్మశ్రీలను కలిసిన వీసం

నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర రీజియన్ కోఆర్డినేటర్, టీటీడీ బోర్డు ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీలను రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పలువురు పార్టీ నేతలతో అనకాపల్లి పార్టీ కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు తనకు మధ్య దూరం ఏవిధంగా వచ్చిందనేది వై.వి. ధర ్మశ్రీలకు పూర్తిస్థాయిలో వివరించారు. స్థానిక ఎన్నికల్లో అటు ఎంపిపిని, ఇటు ఎంపిటిసిలను, సర్పంచ్‌లని ఒంటి చేతితో గెలిపించుకుంటూ వచ్చామని, పార్టీకోసం శ్రమిస్తున్నామని వారి దృష్టికి తీసుకువెళ్లారు. మండలంలో ఉన్న రాజకీయ పరిస్థితులను, పార్టీకోసం కష్టపడే వారికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.వీసం మాటలు విన్న వై.వి, ధర్మశ్రీ అన్ని విషయాలు మాట్లాడుతానని ఆందోళన చెందవద్దని, అన్నీ సర్దుకుపోతాయని వీసం భుజం తట్టారు. వీసంతో పాటు వారిని కలిసిన వారిలో సాగి దత్తుడు బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, తూము అప్పారావు, వీసం రాజు, చెందిన కొండలరావు, వెదుర్ల వెంకటరమణ, కొల్నాటి నానాజీ, దాసరి వెంకటరావు, తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారికి రుణాలిస్తాం - బ్యాంకర్స్ వెల్లడి



నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త

చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు నిరుద్యోగ యువతీ యువకులు ముందుకు వస్తే రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని బ్యాంకర్ ్స స్పష్టం చేశారు. ఎంఇఓ దెందుకూరి సీతారామరాజు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బ్యాంకర్ ్స సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, నాబార్డు ఏజిఎం శ్రీనివాసరావు, వెలుగు డిపిఎం శ్రీనివాస్, ఎస్‌బిఐ మేనేజర్ బాలరాజు, వెలుగు ఏసిఓం సత్యనారాయణ, ఏపిజివిబి మేనేజర్ ఉషా, రాజబాబు, డిఆర్పీ గింజాల అప్పారావులు సమక్షంలో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు వచ్చేవారిని ఏవిధంగా ప్రోత్సహించాలి, వారికి ఏవిధంగా రుణాలు ఇవ్వాలి అనే దానిపై స్వయం సహాయక సంఘాలకు పలువురు వెలుగు సిసిలకు అవగాహణ కల్పించారు. చిన్న తరహా ప్రోత్సాహక అభివృద్ధి సంస్థ జిల్లా పి.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఆహార ఉత్పత్తుల తయారీ, డ్వా క్రా మహిళలు, హస్త కళాకారులకు స్వయం ఉపాధి క్రింద రుణాలు ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ దృష్టిపెట్టారని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో డిఆర్‌డిఏ ద్వారా 190మందిని ఎంపిక చేశామని, ఇందుకోసం బ్యాంకర్లను సహకరించమని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ వచ్చే ఏడాది మార్చి లోపల 100 యూనిట్లు పెట్టాలని నిర్ణయించామని అందరూ సహకరిస్తే సాధ్యమవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు బ్యాంకర్లుతో పాటు వెలుగు సిబ్బంది, ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఏపిఎం ఉన్నారు.

# ఇదేమి ఖర్మ కార్యక్రమంపై విస్తృత ప్రచారం

నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:



రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత సారధ్యంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడు, నక్క పల్లితో పాటు పలు గ్రామాల్లో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అంటూ టీడీపీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం చేస్తూ, సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల అభిప్రాయాల రూపంలో వివరాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, నాగరాజు, నక్కపల్లి టౌన్ అధ్యక్షుడు అద్దూరిలోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరావు, మనబాల కొండబాబు, అల్లాడ సన్యాసిరావు, అల్లాడ తాతారావులు ఉన్నారు. ఈ మేరకు ఇదేమి ఖర్మ అనే సర్వేపత్రాలను సీనియర్ పార్టీ నాయకులు కక్కిరాల అప్పారావుల చేతులమీదుగా కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ కార్యకర్తలకు అందజేశారు.

# ఘనంగా ప్రవాస యోజన కార్యక్రమం



నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:

మండలంలోని ప్రవాస యోజన కార్యక్రమం రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాలమేరకు ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ శ్రేణులు బుధవారం తెలిపారు. ఈ ప్రవాస యోజన కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు గండి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రవాసయోజన జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం భాషా, మండల అధ్యక్షులు కోసూరి శ్రీను లు నేతృత్వంలో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. బూత్ స్థాయి కమిటీలు, శక్తి కేంద్రాలు, 5 నుంచి 10 మంది వరకు నియమించి, పార్టీ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 8 సంవత్సరాల అభివృద్ధిపైన గ్రామస్థాయి పార్టీ విధివిధానాలు పల్లెల్లో తీసుకువెళ్లే నేపధ్యంలో ఈప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో బీజేపీనాయకులు కొల్నాటి అప్పారావు, తిరుపతి రామారావు, నున్నా నూకేష్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధే మా లక్ష్యం - తోట నగేష్

## - ఒడ్డిమెట్ట వినాయకునికి వెండి పాదాలు వితరణ - వంకా కుటుంబీకులను సత్కరించిన తోట

నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:



పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న దేవవరం శివారు ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయ అభివృద్ధే మా లక్ష్యమని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ అన్నారు. బుధవారం ఒడ్డిమెట్ట వినాయకుని ఆలయాన్ని దర్శించుకున్న సందర ్భంలో చరిత్ర కలిగిన ఈ ఆలయం అభివృద్ధి చేసేందుకు గతంలో గెడ్డం సన్యాసిరావు ఆధ్వర్యంలో మొదలైందని, అది ఈనాటికి అందరి సహకారంతో ఆలయం ముందుకు నడుస్తూ వస్తుందని అన్నారు. ఈ సందర ్భంగా రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ వంకా నారాయణరావు సోదరుడు వంకా శ్రీనివాసరావు దంపతులు తోట నగేష్ దంపతుల సమక్షంలో స్వామివారికి లక్ష రూపాయలు విలువ చేసిన కేజిన్నర వెండితో తయారు చేసిన వెండి పాదాలను సమర్పించారు. ముందుగా ఆలయ అర్చకులు దేవాదాయ అధికారులు తోట నగేష్, వంకా శ్రీనివాసరావులకు స్వాగతం పలికారు. వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ వెండి పాదాలను వంకా శ్రీనివాసరావు దంపతులు దేవాదాయశాఖకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన వంకా శ్రీనివాసరావు కుటుంబీకులను తోట నగేష్ ఘనంగా సత్కరించారు. ఆలయ ఛైర్మన్ పైల సూరిబాబు, మండల బీజేపీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, అడపా ప్రకాష్, సకిరెడ్డి వెంకటరమణ, కోన అప్పలరాజు, గోవిందు తదితరులు ఉన్నారు.

# సంపద తయారీ కేంద్రం పరిశీలన



నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:

మండలంలోని ఉద్దండుపురం సచివాలయ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నియమించిన చెత్త నుంచి సంపదను సృష్టించే కేంద్రాలను సంపద తయారీ కేంద్రాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌ఆర్‌డి వెంకట నారాయణలు బుధవారం పరిశీలించారు. ఈ చెత్త సంపద తయారీ కేంద్రం చుట్టూ ప్రహారీ నిర్మించాలని సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరావు కోరారు. స్పందించిన ఎండిఓ తక్షణమే మరమ్మత్తులు చేపట్టి, ప్రహారీ గోడ నిర్మిస్తామని తెలిపారు. పంచాయితీ కార్యదర్శితోపాటు ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# 24వ వార్డులో మేయర్, కె కె రాజు విస్తృత పర్యటన

అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా జీవీఎంసీ 24వ వార్డు పరిధి రేసవానిపాలెంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం విస్తృత పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న గెడ్డలు, కల్వర్టులు ఆక్రమణకు గురికావడంతో ఎక్కడికక్కడ వర్షాలు నిలిచిపోతున్నాయని స్థానికులు కె కె రాజు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి సమస్య పరిష్కార దిశగా



చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అదేవిధంగా కొత్త రేసవానిపాలెం పాత రేసవానిపాలెంకు ఒకే బరియల్ గ్రౌండ్ ఉండటం వల్ల కనుక సమయంలో రహదారి అధిగమించే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానిక 24వ వార్డు కార్పరేటర్ సాడి పద్మారెడ్డి కె కె రాజు దృష్టికి తీసుకుని వెళ్ళారు. స్పందించిన ఆయన సమస్యను జీవీఎంసీ ఉన్నతాధికారితో చర్చించి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. రేసవానిపాలెం నక్కవానిపాలెం, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించిన జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గ్రీన్ బెల్ట్ రక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఆ దిశగా వార్డుల వారీగా పర్యటన చేపట్టి ప్రజల సమస్యలను, మౌలిక వసతులపై నేరుగా ప్రజలు వినతులు స్వీకరించి ఆయా ప్రాంతాల్లో అభివృద్ధిపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, 24వ వార్డు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు



అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు ఏపిఈపి డిసియల్ పర్యవేక్షణ ఇంజనీర్ ఎల్ మహేంద్రనాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మహేంద్రనాథ్‌తో పాటు జోన్- ఈఈజి సత్యనారాయణ, ఈఈ టెక్నికల్ ఎస్.నాగేశ్వరరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై అడగాహన కొరకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయబడును, స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై వర్క్‌షాప్ నిర్వహించబడును, జిల్లా వ్యాప్తంగా హోర్డింగ్‌లు, గోడపత్రికలు కరపత్రాలు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించబడును. జిల్లా కేంద్రంలో విద్యుత్ అవగాహనకొరకు ర్యాలి నిర్వహించబడును. గ్రామిణ జానపద కళలు, రైతు సంఘాలు, జన విజ్ఞాన వేదిక ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించబడును. పర్యవేక్షణ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ ఎల్ మహేంద్రనాథ్ తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ



అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

విశాఖ ఎండాడ లా కాలేజి రోడ్డు శ్రీరామ్ పనోరమా హిల్స్లో ప్రక్కన పార్టీ నూతన కార్యాలయం భూమి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజిని, రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు శాసనమండలి సభ్యులు, శాసనసభ ్యులు, సమన్వయకర్తలు, మాజీ శాషనసభ్యులు, నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్‌పిటిసి, ఎంపిపి, జిలా ్ల వివిధ డైరెక ్టర్లు, ఎంపిటిసి, వార్డు పార్టీ అభ్యర్థులు, పార్టీ ముఖ్యనాయకులు, రాష్ట్ర జిలా , వార్డు మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

# 17న అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సదస్సు

అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఈనెల 17న అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఎస్సీ, ఎస్టీ న్యాయవాదలు సదస్సు ఆంబేద్కర్ అలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న సదస్సుకు న్యాయవాదులు మేధావులు హాజరుకావాలని అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైకు అరుణ కుమార్ తెలిపారు. బిఎకే ఛాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ముఖ్యఉద్దేశంగా రాజ్యాంగపరంగా ఎస్సీ ఎస్టీ న్యాయవాదులకు రాయితీలు తూచా తప్పకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇతర సంస్థల ద్వారానైనా నాయ్యవాదుల ఆశీస్సులు స్థాపించడం కోసం కనీసం ఐదు లక్షల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ వెల్ఫేర్ డిపార్మెంట్ ద్వారా అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్లో అందరికీ కల్పించాలని న్యాయవాదులకు స్టఫ్ అండ్ ఐదు వేల రూపాయలు ఇవ్వాలని ఆఫీసు నిర్వహణ నిమిత్తం కార్పొరేషన్‌జీవీఎంసి నుంచి షాపులో రిజర్వేషన్ ద్వారా నాయ్యవాదులకు షాపులు మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు విచారణ పటిష్టం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు వాగుపల్లి చెన్నారావు, కన్వీనర్ డాక్టర్ చిగురుపల్లి బోసుబాబు, న్యాయవాదుల నాగకుమారి, బంతి కృష్ణ పద్మాబాయి, కన్యాకుమారి, దేవుపల్లి రేనాకుమారి, లండ అఖిల్ తమర నాయుడు పాల్గొన్నారు.

# విశాఖలో సమర్ధవంతంగా విజువల్ పోలీసింగ్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)




విశాఖ నగరంలో సమర్ధవంతంగా విజువల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాలతో పోలీస్ అధికారులు, సిబ్బంది ఈనెల 13న వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడంతో పాటుగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అలాగే దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. వీటితో పాటుగా ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్



న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 375 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 92 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి రెండు కేసులు నమోదు చేసి, ఇద్దరిని అరెస్ట్‌చేసి 3.96 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 128 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 26 కేసులు నమోదు చేశారు. ఆటో వయిలేషన్ కేసులు 96, ఆర్టీసి బస్సుల వయిలేషన్ కేసులు 3 నమోదు చేయబడ్డాయి. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 781 కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 399 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఒటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి 6 నెలల జైలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



వరకట్న వేధింపుల కేసులో పులగం వెంకటసాయి మురళీకుమార్‌కి ఆరు నెలల జైలుశిక్షను విధిస్తూ ఫస్ట్ ఏసీఎంఎం కోర్ట్ మేజిస్ట్రేట్ సిహెచ్.యుగంధర్ తీర్పునిచ్చారు. 2016లో పులగం వెంకటలక్ష్మి ఫోర్త్ టౌన్ పిఎస్‌లో ఇచ్చిన వరకట్న వేధింపుల కేసులో విచారణ జరిపిన న్యాయమూర్తి జైలుశిక్షతో పాటుగా రూ. 500లు జరిమానా విధించారు.

# పార్టీ కార్యాలయాల్లో 24 గంటలూ కాల్ సెంటర్లు

- పరిపాలనా రాజధానితో రాష్ట్ర కార్యాలయం విశాఖ కార్యాలయం
- జనవరిలో భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన
- ఆదాని డేటా సెంటర్‌తో 40వేల మందికి ఉపాధి
- భూమి పూజ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



పరిపాలనా రాజధాని కానున్న విశాఖపట్నంలో నిర్మాణం చేయనున్న జిల్లా పార్టీ కార్యాలయం అవుతుందని టిటిడి చైర్మన్ వైఎస్సార్‌సిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఎండాడలోని పనోరమా హిల్స్ దగ్గర 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 45 నుంచి 60 రోజుల్లో పార్టీ కార్యాలయం మొదటి దశ పనులు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండేలా రాష్ట్రంలో అన్ని పార్టీ కార్యాలయాల్లోకి తీసుకువస్తామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు పరిష్కారం అయిన తక్షణమే పాలనా రాజధాని పనులు మొదలు కానున్నట్లు వెల్లడించారు. జనవరిలో భోగాపురం ఎయిర్ పోర్టుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఆదాని డేటా సెంటర్ అందుబాటులోకి వస్తే విశాఖలోని 40వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయన్నారు.



కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో నవ్వులు పంచుతున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజానీకమంతా అండగా ఉండి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మంత్రులు విడదల రజిని, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి విడదల రజినిని మర్యాదపూర్వకంగా కలిసిన అక్కరమాని



అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం విచ్చేసిన విశాఖపట్నం ఇంచార్జి మంత్రి విడుదల రజినిని బుధవారం మర్యాదపూర్వకంగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల కలిశారు. ముందుగా ఆమెను పూలబోకేతో ఘనంగా సత్కరించారు. అనంతరం అక్కరమాని విజయనిర్మల ఈ సందర్భంగా మంత్రికి నియోజకవర్గంలో పలు సమస్యలపై చర్చించారు.

# ఆలయ అభివృద్ధే మా లక్ష్యం - తోట నగేష్

- ఒడ్డిమెట్ట వినాయకునికి వెండి పాదాలు వితరణ
- వంకా కుటుంబీకులను సత్కరించిన తోట

నక్కపల్లి, డిసెంబర్14,ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న దేవవరం శివారు ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయ అభివృద్ధే మా లక్ష్యమని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. బుధవారం ఒడ్డిమెట్ట వినాయకుని ఆలయాన్ని దర్శించుకున్న సందర ్భంలో చరిత్ర కలిగిన ఈ ఆలయం అభివృద్ధి చేసేందుకు గతంలో గెడ్డం సన్యాసిరావు ఆధ్వర్యంలో మొదలైందని, అది ఈనాటికి అందరి సహకారంతో ఆలయం ముందుకు నడుస్తూ వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ వంకా నారాయణరావు సోదరుడు వంకా శ్రీనివాసరావు దంపతులు తోట నగేష్ దంపతుల సమక్షంలో



స్వామివారికి లక్ష రూపాయలు విలువ చేసిన కేజిన్నర వెండితో తయారు చేసిన వెండి పాదాలను సమర్పించారు. ముందుగా ఆలయ అర్చకులు దేవాదాయ అధికారులు తోట నగేష్, వంకా శ్రీనివాసరావులకు స్వాగతం పలికారు. వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ వెండి పాదాలను



వంకా శ్రీనివాసరావు దంపతులు దేవాదాయశాఖకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన వంకా శ్రీనివాసరావు కుటుంబీకులను తోట నగేష్ ఘనంగా సత్కరించారు. ఆలయ ఛైర్మన్ పైల సూరిబాబు, మండల బీజేపీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, అడపా ప్రకాష్, సకిరెడ్డి వెంకటరమణ, కోన అప్పలరాజు, గోవిందు తదితరులు ఉన్నారు.

# బందుర సరస్సును అభివృద్ధి చేయండి - భక్తులకు సౌకర్యాలు కల్పించండి





నక్కపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:

శ్రీ ఉపమాక వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన బందుర సదస్సు (చిన్న చెరువు) అభివృద్ధి విషయమై టీటీడీ అధికారులకు పలువురు నక్కపల్లి ఉపమాకకు చెందిన పెద్దలు కోరారు. టీటీడీ నుంచి బుధవారం ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చిన డిప్యూటీ ఈ.ఓ వెంకటయ్యను రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు దుర్గాదేవి ఆలయ ధర్మకర ్త కొప్పిశెట్టి రమణ తదితరులు కలసి ప్రాచీన కాలం నుంచి భక్తులు ఈ బంధుర సరస్సు నీటిలో అభిషేకాలు జరుగుతుండేవని, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా దర్శించుకునే వారని కానీ, ఈ పవిత్రమైన సరస్సు భక్తులకు ఉపయోగ పడే విధంగా లేదని దుర్భర పరిస్థితిలో ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన బందుర సరస్సును గ్రామస్తుల సమక్షంలనే పరిశీలించారు. ఈ బందుర సరస్సును భక్తులకు ఉపయోగ పడేవిధంగా తయారు చేయాలని వీసం రామకృష్ణ కోరారు. భక్తులకు సరైన సౌకర్యాలు లేవని, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని స్పందించి మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని పారిశుద్య సమస్య పరిష్కరించాలని కోరారు. గతంలో మరుగుదొడ్లు శుభ్రపరిచేందుకు హేవేంజర్ ఉండేవారని, వారిని విధుల నుంచి తొలగించారని తక్షణమే ఆయన స్థానంలో నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన టీటీడీ ఈ.ఓ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి జగదీష్, తోలేటి శ్రీను, నక్కపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగానాగేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



ఎస్.రాయవరం, డిసెంబర్14,ప్రభాతవార్త

పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయం ప్రకారం ఇంటిలో ఎవరైన మరణిస్తు ఆ కుటుంబంలో ఉన్న కుటుంబ సభ్యులుగాని, రక్త సంబంధీకులు కాని చనిపోయిన వారికి ఉండే బంధుత్వాన్ని బట్టి దహన సంస్కారాలు నిర్వహిస్తూ వచ్చే సాంప్రదాయం. కానీ కుమారులు లేని తండ్రులకు కుమార్తెలే తలకొరివె పెట్టే సంఘటన ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధిలో బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన చూసిన ప్రతీ ఒక్కరూ కన్నీరు మున్నీరై విలపించారు. చల్లపల్లి చిన శ్రీను, బుధవారం అకాల మరణం చెందడంతో కుమారులు లేకపోవడం, ఇద్దరూ కుమార్తెలే ఉండటంతో పెద్దకుమార్తె విజయ తలకొరివిపెట్టి తల్లి రుణం తీర్చుకుంది. ఈ దహన సంస్కారాలు ఆడబిడ్డ నిర్వహించిన తీరును చూసి కుటుంబ సభ్యులుకన్నీటి పర్యాంతమయ్యారు.

# లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు జన్మదినోత్సవ వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త కె కోటపాడు మండలం లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు 50వ జన్మదినోత్సవ వేడుకలు ప్రముఖ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ పవన్ ఆక్వాటెక్ అధినేతలు దాసరి



శ్రీనివాస్, ఈ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్తలు, గోగుల రామారావు, డాక ్టర్ మస్తాన్, బిక్కిన శ్రీనివాస్, లెక్కల నాయుడుబాబు, రొంగలి సూర్యనారాయణ, జర్నలిస్ట్, మల్లు రాజేశ్, ఎన్ఆర్ఐ గొర్లే మహేష్, ప్రవీణ్‌శంకర్ (బాచి),



ప్రముఖ వ్యాపారవేత్త ప్రవీణ్, దొరబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దరొబాబు మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# తక్కువ వడ్డీ రేట్లతో యుబిఐ వాహన రుణాలు

## గీతంలో మెగా కార్‌లోన్ మేలా ప్రారంభించిన బ్యాంక్

రుషికొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా అతితక్కువ వడ్డీ రేట్లుతో వాహన, గృహ రుణాలను అందిస్తోందని బ్యాంక్ ప్రాంతీయ అధిపతి నటరాజ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్‌తో కలిసి బుధవారం మెగా కార్‌లోన్ మేలాను ఆయన ప్రారంభించారు బ్యాంక్ రుణాల మంజూరు సమయంలో ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులను లేకుండా త్వరిత గతిన రుణాలు మంజూరు చేస్తున్నామని యుబిఐ అధికారి వెల్లడించారు గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ ఖాతాదారుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా బ్యాంక్ సేవలను మెరుగు పరుకోవాలని సూచించారు. దేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ప్రశంసనీయ సేవలు అందిస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో యుడిఐ మేనేజర్లు సింధుసాగర్, రమేష్ కొండవీటి, గీతం ఛీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ రవిశ్రీనివాస్, డిప్యూటీ ఫైనాన్స్ ఆఫీసర్ కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల దృష్టికి పలు సమస్యలు



నక్కపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త:

జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహార్ దృష్టికి ఔషద పరిశ్రమ పైపులైన్ల విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రం అందజేశారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు ఆధ్వర్యంలో మత్స్యకార నాయకులు పిక్కి స్వామితో పాటు పలువురు జనసేన కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. సుమారు సంవత్సరం కాలం పాటు జరిగిన పోరాట వివరాలను తెలియజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులుతో మాట్లాడి సమస్యలు వ రిషా ్కరా ని కి మీతోపాటు జనసేన ఉంటుందని వారికి తెలియజేశారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
.....విశ్వాసానికి మరోపేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్ : వైజాగ్
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్.వి.ఆర్స్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వి.ఐ.పి. రోడ్డు, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూల్ 3తో కలిపి చదవవలసిన సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **తేది. 30.06.2022 నాటికి (ప్రిన్సిపల్ + ఇంట్రెస్ట్ కలిపి) ఖాతా నెం.లు. 448100NC00000859 మరియు 448100990000243 కు రూ.24,33,863.85 పై (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) తేది.01.07.2022** నుండి తదుపరి వడ్డీతో కలిపి వారి బకాయి సొమ్ము ఈ నోటీసు తేది / స్వీకరించిన తేది నాటి నుండి 60 దినములలోగా పూర్తి చెల్లింపు అగువరకు వర్తించు తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ పసుపురెడ్డి నారాయణ రావు** వారిని కోరుతూ **తేది. 19.07.2022 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు ఆ తరువాత **తేది. 19.05.2022** న ఎన్.పి.ఎ ఖాతాగా మార్చబడినది.

ముఖ్యంగా ఋణగ్రహీతకు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో 8వ రూల్‌తో కలిపి చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.09.12.2022 న స్వాధీనం** చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఋణగ్రహీత'లు / హామీదారు'లు / తనఖాదారు'లు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.30.06.2022 నాటికి రూ.24,33,863.85 పై (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) తేది.01.07.2022** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లింపు పూర్తి అగునంతవరకు వర్తించు తదుపరి వడ్డీతో కలిపి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

శ్రీ పసుపురెడ్డి నారాయణ రావు గారి పేరున ఉన్న ఆస్తి :

విశాఖపట్నం-530008, కంచరపాలెం, జై భరత్ నగర్, నూకాంబిక గుడి దగ్గర, సర్వే నెం. 6/5 ప్రకారం 95.33 చ॥గ॥లు విస్తీర్ణంలోని డి.నెం.36-92-288 తో గల దక్షిణం భాగం నందు ఉన్న నివాసయోగ్యమైన ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడినది. **ఆస్తి హద్దులు : తూర్పు** : ఎమ్.ఎ.రఫీ యొక్క ఇల్లు, **దక్షిణం** : వి.ఆదిబాబు & పెంట బుచ్చిబాబు, శర్మ యొక్క ఇల్లు, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : నిస్తాల అన్నపూర్ణ యొక్క ఆస్తి.

తేది : 09.12.2022
స్థలం : విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 21-12-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312, 8500297996

## జిల్లా మెడికల్ ఆరోగ్య శాఖాధికారిగా పేడాడ జగదీశ్వర్‌రావు



మాధవధార, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ప్రముఖ వైద్యులు డా.పేడాడ జగదీశ్వర్‌రావు జిల్లా మెడికల్ ఆరోగ్య శాఖాధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు కె.వి.రమణ డాక్టర్ స్వగృహంలో కలిసి అభినందించారు. కె.వి.రమణ మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత ఉన్న జిల్లా అధికారిగా నియమితులు కావడం ఆనందంగా ఉందన్నారు. అతి పిన్న వయస్సులో అధికారిగా నియమితులైనందున రాష్ట్ర అధికారి స్థాయికి ఎదిగే అవకాశాలు ఆశిస్తున్నట్టు అన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన మనో విజ్ఞానయాత్ర బృందం



మాధవధార, డిసెంబర్ 14 ప్రభాతవార్త

గాజులరేగ పరిధిలో వున్న సీతం ఇంజనీరింగ్ కళాశాలకు బుధవారం మనో విజ్ఞాన యాత్ర బృందం విచ్చేసింది. ఈ మనో విజ్ఞాన యాత్రను గత నెల నవంబర్ 17న అదిలాబాద్‌లో ప్రారంభించి రోజుకో జిల్లా చొప్పున తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సందర్శిస్తూ బుధవారం 14 డిసెంబర్‌న సీతం కాలేజ్‌కి విచ్చేశారు. ఈ మనో విజ్ఞానయాత్ర ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రముఖ మనస్తత్వవేత్త సుధీర్ సంద్ర విద్యార్థులను ప్రేరణ కలిగించే ఉపన్యాసంతో ఉత్తేజ పరిచారు. ఈ నేపథ్యంలో సీతం మేనేజ్‌మెంట్ ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డా.టి.డి.వి.ఏ నాయుడు, కళాశాల ప్రధానోపాధ్యాయులు డా.డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండ్యూస్ తుపాన్‌కు నీట మునిగి మొలకెత్తిన వరి పంట



నక్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల గొడిచెర్ల గ్రామంలో మండుస్ తుపాన్ కారణంగా 100ఎకరాల్లో వరిపంట నీట మునిగి మొలకెత్తి రైతుకు కంట నీరు తెప్పించింది. పండిన పంట తీరా చేతికి వచ్చే సరికి ఇలా నష్టం కలిగించిందని వరి మొలకు రావడం జరిగిందని రైతులు నిట్లా గోవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పంట మునిగన విషయం వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లామని అయితే ఉన్నత అధికారులు నుండి పంట నష్టం నమోదు కొరకు ఆదేశాలు లేవని మండల స్థాయి అధికారులు తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికార్లు, జిల్లా అధికారులు రైతుకి కలిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు





ఎస్.రాయవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

తారతమ్యాలు, రాజకీయ పార్టీలు అంటూ చూడకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. బుధవారం 2వ రోజున చిన్నగుమ్ములూరు గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. నవరత్నాల కరపత్రాలను ఇంటింట పంపిణీ చేపట్టారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజానురంజకంగా పరిపాలిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో గడప గడపకు వెళ్ళిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది. అర్హులైతే చాలు అని వారికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నామని, పెన్షన్లు, అమ్మఒడి తదితర పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం/ఆనందపురం డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (కుటుంబ డాక్టర్ విధానం)పై ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల లొడగలవానిపాలెం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు సందర్శించి ఓపి- 43, గర్భిణులు-5, బి.పి-9, డయాబెటిక్-11, మంచానికి పరిమితమైన వాళ్లు -6 డా.వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా డిశ్చార్జ్ ఐన వారు -1ను కలిసి అందరితో సంభాషించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందరికి వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. తదుపరి ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తనిఖీ చేశారు. అక్కడ గల రికార్డ్స్, రిపోర్ట్స్, ఫార్మసీ, ల్యాబ్, వార్డ్, 7 థియేటర్ పరిశీలించారు. వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రసవాల సంఖ్య పెంచాలని, అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి సంతకం పెట్టని వాళ్ళని వివరణ కోరాలని మెడికల్ ఆఫీసర్ ఆదేశించి పలు సూచనలు చేశారు. డా.బి.ఉమావతి వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్ల నియామకాల్లో సొంత నిర్ణయాలు తగవు : మాజీ జెడ్పీటీసీ




హుకుంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సీపీ సచివాలయ కన్వీనర్ల నియామకాల్లో అరకు ఎమ్మెల్యే తన సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని మాజీ జెడ్పిటిసి కొర్ర కాసులమ్మ, మాజీ మండల అధ్యక్షులు తరవాడ వెంకటరావు, మాజీ ఎంపీటీసీ రామదాస్, రేగం రమేష్‌లు ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరకు నియోజకవర్గ పరిధిలో గల ఆరు మండలాల్లో సచివాలయ కన్వీనర్ల నియామకాల్లో ఏ ఒక్క కార్యకర్తలు చర్చించకుండా తన పార్టీ అనుచరులకు తన అనుచరులకు నియమించుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇటువంటి ధోరణి అవలంబించడం వలన పార్టీకి తీరని నష్టం కలుగుతుందని వారన్నారు. మాజీ సర్పంచులు అప్పలరాజు, మజ్జి చంద్రబాబు, సందడి కొండబాబు, సుభాష్, భీమరాజు, పరుశురాం, వెంకటకృష్ణంనాయుడు, పాంగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా అందజేత

హుకుంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన గిరిజనుడు కుర్ర నాకరాజు కుటుంబానికి స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి చేతులు మీదుగా వైఎస్ఆర్ బీమా మొత్తం రూ.90,000 అందజేశారు. ఆమె మాట్లాడుతూ నాకరాజు మరణంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడిందని వారిని ఆదుకునేందుకు వైఎస్ఆర్ బీమా సొమ్మును దహన సంస్కరణ నిమిత్తం రూ.10,000 అందజేసి మిగతా రూ.90,000 సొమ్మును అందజేస్తున్నామన్నారు. ఈ వైఎస్ఆర్ బీమా ద్వారా కుటుంబం కొంతవరకు ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడగలరని ఆమె తెలిపారు. సర్పంచ్ వెంట సూపర్ సర్పంచ్ మురళి కార్యదర్శి పరశురాం వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యవతి వాలంటీర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

హుకుంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న నాడు నేడు భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని పాడేరు జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ అధికారులు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో రూ.55 లక్షలతో నిర్మిస్తున్న నూతన భవనాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిర్మిస్తున్న నాడు నేడు కార్యక్రమ భవనాలు పూర్తిచేసి అందించడం వలన విద్యార్థులకు వసతి కరువు తగ్గుతుందన్నారు. అనం తరం స్థానిక కేజీబీవీలో రూ.52 లక్షలతో నిర్మిస్తున్న నూతన భవనాలను పరిశీలించారు. ఒక తరగతి గదిలో కొంతమంది విద్యార్థినిలు నేలపై కూర్చుని ఉండడం గమనించి వారిని మీరు ఎందుకు నేలపై కూర్చుంటున్నారని ప్రశ్నించగా బెంచీలు తక్కువగా ఉండడం విద్యార్థినిలు నేలపై కూర్చుంటున్నామని సమాధానం ఇచ్చారు. ఇకమీదట ఏ విద్యార్థిని కూడా నేలపై కూర్చునే విధంగా చూడవద్దని హెచ్ఎం జయప్రదను ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి రామ్ చంద్రరావు కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు రమేష్ దేవుడు పాల్గొన్నారు.

## ఎకో పల్పింగ్ కాఫీ ప్రాజెక్టును పరిశీలించిన పిఓ గోపాలకృష్ణ



గూడెంకొత్తవీధి డిసెంబర్ 14 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న ఎకో పల్పింగ్ కాఫీ ప్రాజెక్ట్ కేంద్రాన్ని పాడేరు ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ పరిశీలించారు. వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 200 మంది గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు మార్కెట్ సదుపాయాలు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర కాఫీ రైతులు పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే పల్పింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని గోదాం పనులు పూర్తయితే కాఫీ పల్పింగ్ పనులు మొదలుపెట్టి ఉపాధి అవకాశాలు అందించడానికి అవకాశం ఉంటాయని త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రారంభ దశకు తీసుకురావాలని ఆదేశించారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసిన వెంకటరావు

### నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై చర్చలు



యలమంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను యలమంచిలి టీడీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఏటికొప్పాక గ్రామానికి చెందిన అన్నం వెంకట్రావ్ కలిశారు. లోకేష్‌కు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. యలమంచిలి పరిధిలో టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పార్టీ కార్యక్రమాలు లోకేష్‌కు వివరించినట్లు ఆయన తెలిపారు. అన్నం వెంకటావ్ మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐటీ శాఖ మాత్యులు, యువ నాయకులు నారా లోకేష్ బాబును కలవడం సంతోషకరమైన విషయమన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి నారా లోకేష్ అడగగా పార్టీ పరిణామాలు మొత్తం కూలంకుషంగా వివరించామన్నారు. నియోజకవర్గ, మండల స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ అభివృద్ధి కొరకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఆయన సలహా సూచనలు తూచా తప్పకుండా పాటిస్తానని చెప్పారు. పార్టీ బలోపేతానికి తానెప్పుడు కృషి చేస్తున్నానని తెలిపారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకే వైఎస్సార్ భీమా



యలమంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామానికి చెందిన కర్ణం గిరిబాబు ఈ నెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. వైఎస్సార్ బీమా తక్షణ సహాయం ద్వారా మృతుడు గిరిబాబు భార్య పూర్ణకు రూ.10వేలు అందజేసినట్లు యలమంచిలి జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంతకుముందు అమలులో ఉన్న బీమా పథకానికి కేంద్రం అందజేసే ఆర్థిక సహాయం నిలిపివేయడంతో ఈ పథకానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచిత బీమాను అందజేస్తోందన్నారు. దీని ద్వారా సాధారణ, ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. ఎంపీటీసీ నగిరెడ్డి అమ్మాజి అచ్చినాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలరాజులు ఉన్నారు.

## ప్రధాన మంత్రి అవాస్ యోజన ఇళ్లను పరిశీలించిన బీజేపీ నేతలు

జి.మాడుగుల, డిసెంబర్ 14 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం గాంధీ నగరం గ్రామంలో బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలకు ఇచ్చిన ప్రధాన మంత్రి అవాస్ యోజన ఇళ్లను పరిశీలించారు. బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఇన్‌చార్జి పరశు రామరాజు పాల్గొన్నారు. గ్రామంలో మొత్తం 8 ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇల్లులు మంజూరు అయ్యాయని బీజేపీ నేతలకు తెలిపారు. ఐతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000లు ఇళ్ల నిర్మాణానికి సరిపోవని రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాగా రూ.లక్ష లబ్ధిదారులకు ఇస్తే ఇళ్ల నిర్మాణం వేగవంతం అవుతాయని బీజేపీ నేతలు అన్నారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పరశు రామరాజు మాట్లాడుతూ జి.మాడుగుల మండలంలో మొత్తం 1170 ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లను తమదిగా చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీతగా భావించిన వ్యక్తి జగన్ ఒక్కరే

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి -సీలేరు గ్రామ సచివాలయం పరిధిలో రెండో రోజూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం



గూడెంకొత్తవీధి, డిసెంబర్14, ప్రభాతవార్త

ఎన్నికల మేనిఫెస్టోను ఓ భగవద్గీతలా భావించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అసెంబ్లీ హాల్ దగ్గర నుంచి పల్లెల్లో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల వరకూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఎన్నికల మేనిఫెస్టోను అతికించి మరి స్వచ్ఛమైన పాలన అందిస్తున్న ఏకైక వ్యక్తి జగన్ అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎన్నికల ఇచ్చిన ప్రతి హామీని 98 శాతం నెరవేర్చిన ఘనతను ఇప్పటివరకూ ఎవరూ సాధించలేదని భాగ్యలక్ష్మి అన్నారు. జీకే వీధి మండలం సీలేరు గ్రామ సచివాలయం పరిధిలోని బుధవారం రెండో రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై దుర్గా వీధి, అల్లూరి వీధిలో 180 గడపలను సందర్శించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల రూపంలో పొందిన లబ్ధిని ప్రజలు ఏ విధంగా ఉపయోగించుకున్నారు? ఆర్థిక పురోభివృద్ధిని ఏ విధంగా సాధిస్తున్నారన్న విషయాలపై ఆరా తీసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షం అనేది కనపడకుండా పోతుందని చెప్పారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివ రత్నం, సీలేరు ఎంపీటీసీ సాంబమూర్తి, ఎంపిటిసి పి.నాగమణి, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ రామకృష్ణ, సీనియర్ నాయకులు బలరాం, గణేష్ తిరుపతి, స్వర్ణలత, వెంకట్రావు, అంజి, బుజ్జి, చంద్ర, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు



భీమునిపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జీవిఎంసి 1వ వార్డులో పరిధిలో పాత 8వ నందు గల రామవీధి - శ్రీనగర్ - ఎస్సి కోలనీ రామానాయుడు, పందిరి విజయ్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం ఘనంగా నిర్వహించారు. పందిరి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అవంతికి అడుగడుగునా స్థానికులు సాదర స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు 336 ఇళ్ళు గడప గడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. ముస్లిం కాలనీ సోదరీమణులు గత ప్రభుత్వాలలో ఇళ్ళు కోసం పెట్టుకున్నా రాలేదని జగనన్న ప్రభుత్వంలో ఇళ్ళు వచ్చాయని చెప్పారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంతో చెప్పారన్నారు. వార్డులో సమస్యలు విని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేశారు. వార్డు కార్పోరేటర్‌లు వార్డు ఇన్‌చార్జ్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా



ఆనందపురం 14 ప్రభాతవార్త

ప్రవాస్ యోజనలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు ఆనందపురం మండల ఇన్‌చార్జి ఉప్పాడ అప్పారావు, బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియాలో కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ హాజరై ప్రసంగించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, ముద్ర రుణాలు బిజెపి కార్యకర్తలకు, ఎస్సీ రుణాలు, అందరికీ మంజూరు చేయించడం జరిగిందని, 6000 ఈ- శ్రమ్ కార్డులు చేయించడం జరిగిందని, బిజెపి కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆనందపురం మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బిజెపి మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు అలమండ లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి, గంగ్రెడ్డి వెంకటరావు, పిల్లా చిన్నా రావు, బోర శ్రీను, యువ మోర్చ, మహిళా మోర్చా, ఎస్సీ మోర్చా, ఓబీసీ మొర్చా అధ్యక్షులతో మండలంలో వెల్లంకి, వేముల వలస, పెద్ది పాలెం, సొంత్యం, నగరపాలెం, బంటుపల్లి వారి కళ్ళాలు, పర్యటించారు.

## పాడేరులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా.వి రామిరెడ్డి పర్యటన



పాడేరు, డిసెంబర్14,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా.వి. రామిరెడ్డి బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో ఆకస్మికంగా పర్యటించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ మొదటిగా మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈదులపాలెం పరిధి బూరుగుచట్టు గ్రామంలోని ప్రభుత్వ సంక్షేమ పాఠశాల (టి.డబ్ల్యు) లోని విద్యార్థులకు నిర్వహించిన ఫైలేరియా స్క్రీనింగ్ సర్వేను పరిశీలించారు. గ్రామాలలోని పాఠశాలలో వైద్య సిబ్బంది హాజరై సర్వేను నిర్వహించి త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామంలో గర్భిణులకు రోగులకు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను వారికి ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం పి.హెచ్.సి మినుములూరులో సందర్శించి అన్ని వార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మాతృ, శిశు మరణాల రేటును తగ్గించుటకై పి.హెచ్.సిలలో సుఖ ప్రసవాలు అధికంగా జరుగునట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసక్తి గలవారికి వ్యాసెక్టమి (మగ) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తున్నందున సంతోషం వ్యక్తం చేశారు. ఆపరేషన్లు నిర్వహిస్తున్న పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్‌కి అభినందించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి చేరుకొని ప్రోగ్రామ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో ముగ్గురు వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని డి.ఎం.హెచ్.ఓ హెల్త్ డైరెక్టర్ దృష్టికి తెలుపగా త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్‌భాషా, డి.ఐ.ఓ డా.ప్రభావతి, ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా.టివిశ్వేశ్వర రావు, విశాఖపట్నం జిల్లా డి.ఎం.ఓ మణి, అల్లూరి జిల్లా డి.ఎం.ఓ సాంబమూర్తి, పి.హెచ్.సి వైద్యాధికారి డా.వి.ప్రవీణ్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



ముంచంగిపుట్టు, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలో గల కిలగాడ పంచాయితీ కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వారా రూ.90లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్రలు రిబ్బన్ కత్తిరించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మందులు ఆరోగ్య కేంద్రాలపై ఆధారపడి ఉన్న గ్రామాల వివరాలను వైద్యాధికారి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ద్వారా నిత్యం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య సేవలు మెరుగుపడ్డాయని గ్రామ స్థాయిలో పీహెచ్‌సీలు ఆరోగ్య ఉపకేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ మన్యంలో వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు వల్ల గిరిజనులు వైద్య రంగంలో కూడా ఎదగాలన్నది ముఖ్యమంత్రి జగనన్న ఉద్దేశ్యమని ఫ్యామిలీ డాక్టర్ విధానం వల్ల గిరిజనుల గడప వద్దకే వైద్యం అందించడం ఆంధ్రాలో తప్ప ఏ రాష్ట్రంలోను జరగడం లేదరన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యాధికారులకు, సిబ్బందికి సహకరిస్తూ వైద్య సేవలు పొందాలన్నారు.

### నూతన బాలికల వసతి గృహం ప్రారంభం...

మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ కేంద్రంలో రూ.3కోట్ల 50 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల వసతి గృహాన్ని బుధవారం అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రలు ప్రారంభించారు. పాఠశాలకు వసతి సమస్య తీరడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయా కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాంబాబు, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఏడిఎం అండ్ హెచ్‌వో లీలా ప్రసాద్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, పిఆర్ ఏఈఈ మురళీకృష్ణ, ఎస్ఐ రవీంద్ర, ఐసిడిఎస్ సీడీపీఓ రాజేశ్వరి, సర్పంచ్‌లు శివశంకర్, నీలకంఠం, రమేష్, రత్న, ఎంపీటీసీలు కొండమ్మ, కమల, వైసీపీ మండల నేతలు జగబంధు, జెవివిఎన్ మూర్తి, సూరయ్య, అప్పారావు, కొండలరావు, అర్జున్, దాసు, పులిరాజు వెంకట్ దామోదరం, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ మాఫియా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన గిరిజన సంఘం నేతలు



చింతపల్లి డిసెంబరు 14 ప్రభాతవార్త

చింతపల్లి మండలం ఎర్రవరం గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించడం వ్యతిరేకిస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాలీ నిర్వహించి కార్పొరేట్ మాఫియా దిష్టిబొమ్మను గిరిజన సాంప్రదాయ ఆయుధాలతో దగ్ధం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చేసిన నిర్మాణానికి క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని నరేంద్ర మోడీ ఖబడ్దార్, గిరిజనుల జోలికి వస్తే ఖబడ్దార్, గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఆదానీ గ్రూప్‌కి ఇచ్చిన చట్టాలను రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. గిరిజన సంఘం జాతీయ నాయకుల అప్పల నరసయ్య మాట్లాడుతూ మండలంలోని ఎర్రవరంలో హైడ్రోప్లవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం ఈ నెల డిసెంబర్ 23న కేంద్ర అటవీ పర్యావరణ అనుమతి ఇవ్వడంతో జగన్ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్లో ఈ నిర్ణయం జరిగిందన్నారు. ఆదాని గ్రూపుకు సాయి కన్‌స్ట్రక్షన్ వారికి ఈ ప్రాంతం అప్పగించడం జరిగింది. గిరిజన ప్రాంతంలో ప్రైవేట్ సంస్థలు అప్పగించడం నేరం గిరిజన హక్కులను గిరిజన చట్టాలను తుంగలోకి తొక్కి అడ్డదారిన జగన్ ప్రభుత్వం నరేంద్ర మెడి ప్రభుత్వం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని ఉపసహరించుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రతిఘటన ఉంటుందన్నారు. గిరిజన సంఘం నాయకులు బోనంగి చిన్నయ్య పడాలు ధనుంజయ, ఎర్రవరం గ్రామస్తులు పాల్గొన్నారు. ఇందుకు నిరసనగా 17న చింతపల్లి కొయ్యూరు జికె వీధి మండలాలకు బందుకు పిలుపునిచ్చారు.

## రచ్చబండలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చ్చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ పరిధి జీవీఎంసీ మూడో వార్డ్ తోటవీధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మం పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు విచ్చేసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిపై రచ్చబండ ఏర్పాటు చేసి వైఎస్సార్సీపి ప్రభుత్వం ప్రజలను ఏ రకంగా మోసం చేస్తుందో వివరణ ఇచ్చి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకి ఈ ప్రభు త్వం చేస్తున్న దురాగతానికి వ్యత్యాసాన్ని ప్రజలకు పూసగొచ్చినట్టు వివరించారు. తగిన ఆదా యపు వనరులను సృష్టించుకుని రాష్ట్రాన్ని సుభిక్షంగా తయారు చేయగల సత్తా ఉన్న నాయ కుడు నారా చంద్రబాబు నాయుడేనని, ఒక్క ఛాన్స్ అని వచ్చిన వాడిని ఇదే ఆఖరి చాన్స్ అని ఇంటికి పంపించి రాబోయే ఎలక్షన్లకు సైకో పాలను తరిమికొట్టి తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకువచ్చే బాధ్యత ప్రతి ఓటర్ పైన ఉందని తెలియజేశారు. చురకల రమణ అద్దపాక గురునాథ్ నొల్లి చిన్న రమణ వాడమదుల రాంబాబు కొప్పుల గురుమూర్తి గండి బోయిన పోలిరాజు మారోజు సంజీవ్ కుమార్ కాసరాపు ఎల్లాజీ కొక్కిరి అప్పన్న గుండు చిన్నబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన

మాడుగుల డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రజలందరూ వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చొరవతో మాడుగుల మోదమాంబ కాలనీలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ వి రామ ధర్మజ చెప్పారు. బుధవారం కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్‌కు భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మాడుగుల ప్రభుత్వాసుపత్రి ఆధునికరణ చేయడంతో పాటు కొత్త భవనాలు కూడా నిర్మించడం జరుగుతుందని, ఫోటో స్థాయిలో డాక్టర్లను సిబ్బందిని నియమించడంతోపాటు కావలసిన అన్ని రకాల మందులు అందుబాటులో కి వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో హెల్త్ క్లినిక్‌ల ద్వారా కూడా వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ కే మహేశ్వరి, షేక్ ఉనిస, సహకార సంఘం అధ్యక్షుడు పి వెంకటరావు, వార్డు సభ్యులు జై వరహాలు ఎస్ వాసు, వైసిపి నాయకులు బి శ్రీనివాసరావు, కే మోదకొండ, ఎన్ నాగ శంకర్, కాలనీ ప్రతినిధులు ఎం వి రమణ, జి జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో ఇదే రాష్ట్ర కార్యాలయం కావాలి

7వపేజీ తరువాయి

కాం గ్రెస్ పార్టీ కార్యాలయం అవుతుందని 45 నుంచి 60 రోజుల్లో పార్టీ కార్యాలయమం మొదటి దశపనులు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యాలయం నిర్మిణ అనంతరం కార్యకర్తలకు ప్రజలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో 24గంటలు కాల్ సెంటర్లు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. జనవరిలో భోగాపురం ఎయిర్ పోర్ట్ కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. అదానిడేటా సెంటర్ అందుబాటులోకి వస్తే విశాఖలో 40వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయన్నారు. కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో ఆనందం పంచుతున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజానీకమంతా అండగా ఉండ ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అన్ని జిల్లాల్లోనూ పార్టీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించుకుందని, పార్టీ అదే పని చేస్తే పని తప్పుడు ప్రచారం చేస్తూ తమ పార్టీపై బురద జల్లుతున్నారని అమర్నాథ్ విమర్శించారు. ప్రతిదాన్ని రాజకీయం చేసి మొసలి కన్నీరు కార్చడం తప్ప మరేమి ఉండదని అన్నారు తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ బాధ్యతను కార్యకర్తలు నాయకులు, భుజాన వేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగాది నాటికి ఈ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని అమర్నాథ్ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పార్టీ విజయపతాక ఎగరవేయాలని దీనికి పునాది విశాఖ నుంచి ప్రారంభం కావాలని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో విశాఖ నగరంలో కోల్పోయిన సీట్లను ఈసారి మన ఖాతాలో వేసుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు అమర్నాథ్ పిలుపు నిచ్చారు. విశాఖ రాష్ట్ర భవిష్యత్తు కాబోతుందని ఆయన అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విశాఖ లో నిర్మిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాష్ట్రానికి ఆదర్శం కావాలని పేర్కొన్నారు. పార్టీ ఏర్పాట్లు చేసి 11ఏళ్లు పూర్తి అయి 12వ ఏట అడుగుపెడుతున్న తరుణంలో విశాఖలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం ముదావహమని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఈ కార్యాలయం అందుబాటులో ఉంటూ పార్టీ ని మరింతగా బలోపేతం చేయడం వల్ల ఎన్నికల్లో పార్టీ జయకేతనం ఎగురవేయడం మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ విశాఖలో పార్టీ కార్యాలయం నిర్మాణం వల్ల ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరుతాయని తెలిపారు. కార్యకర్తల్లో నూతన ఉత్తేజంతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింతగా పటిష్ఠం కానుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దక్షిణనియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ యాదవ్, సమన్వయకర్త కె కె రాజు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎవి రమణమూర్తి, చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, మాజీ మంత్రి బాలరాజు, దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్, బొల్లవరపు జాన్‌వెస్లీ, సనపల్లి కృష్ణారావు, సతీష్‌వర్మ, కాళీ విశ్వనాథ్, కొల్లి సింహాచలం, రవిరెడ్డి, మంత్రి రాజశేఖర్, భరణికాన రామారావు, బెహరా భాస్కరరావు, వివిఎన్ఎం రాజా, పీఎస్ఎన్ రాజు, ద్రోణంరాజు శ్రీవత్సవ, మొల్లి అప్పారావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

7వపేజీ తరువాయి

తెలియజేశారు. తక్షణమే ఎస్పీ హెచ్చరి సుభాని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ మహారాణి, హెడ్ సత్యనారాయణ, పిసి కిరణ్‌లు వెంటనే వారి ఇంటికి తక్షణమే వెళ్లి అస్వస్థత స్థితిలో ఉన్న భార్యాభర్తలను కెజిహెచ్‌కు తరలించారు. ప్రాణహాని తప్పి, ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. పోలీసుల విచారణలో పిల్లలు అమెరికా, కువైట్‌లో ఉంటున్నారని అందువలన ఒంటరి తనంతో ఒత్తిడి వల్ల ఈ చర్యకు పాల్పడ్డారని తెలుసుకొన్నారు. అనంతరం భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. తక్షణమే అప్రమత్తమై, సంఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యను నివారించిన భార్యాభర్తలను రక్షించిన సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అభినందించారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో డిడి కొండలరావు ఆకస్మికంగా తనిఖీలు

7వపేజీ తరువాయి

తనిఖీలు చేసారు.మెనూ విషయంలో ఆశ్రమ నిర్వాహకులు రాజీ పడకుండా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయాలని సంబంధిత నిర్వాహకులకు ఆదేశించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఉందని డిడి సూచించారు.అంతేకాకుండా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎవరికి జ్వరం వచ్చినా వెంటనే వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిడి కొండలరావు ఆదేశించారు.ఆశ్రమ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా ఎవరైనటి వ్యవహరించి ఆశ్రమాలు జరిగినచో ఆశ్రమ నిర్వాహకులు ఆక్షమమౌతారు ఉండాలన్నారు.అలాగే డిడి ఆయా ఆశ్రమాల విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని మెనూ ప్రకారం భోజనం పుడుతున్నారా లేదా అడిగారు. దీంతో డిడి ఆరా తీసారు.మారుమూల ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో డిడి ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో ఆశ్రమ నిర్వాహకులకు కొంత మేరకు ఆందోళన కలిగించింది.

# డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన డి.ఎస్ శాస్త్రి

నక్కపల్లి, డిసెంబర్14,ప్రభాతవార్త



నక్కపల్లి తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. నాలుగునెలల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా అనకాపల్లి ఆర్డీఓ కార్యాలయం నుంచి ఇక్కడికి తహశీల్దార్‌గా వచ్చారు. వచ్చిన నాలుగు నెలలకే డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన డిఎస్ శాస్త్రిని కార్యాలయ డి.టి నీరజ, డి.టిలు నీరజ, తాతాచార్యులు, మండల సర్వేయర్ ఆర్.ఐలు నర్సింగరావు, శ్రీపాద ప్రసాద్, వలువుల రెవెన్యూ ఉద్యోగులు కామరాజు, కొప్పిశెట్టి చిట్టిబాబు, రమేష్‌తో పలువురు సత్కరించి అభినందనలు తెలిపారు.

# స్విమ్మింగ్ పోటీల్లో రేవుపోలవరం హైస్కూల్ విద్యార్థులు



ఎస్.రాయవరం, డిసెంబర్14,ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం విద్యార్థుల అండర్ -14 విభాగంలో ఈతల పోటీల్లో విజేతలుగా నిలిచారు. సి.హెచ్.నాగరాజు తోపాటు అండర్ -17లో సిహెచ్ మహేష్, ఎస్. అవర్, వై. రాజేష్, కె.సతీష్, వి. వర్ధ వర్ధన్‌లు విజేతలుగా నిలిచారు. వీరిని ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పి.ఇ.టి కె.అమ్మోరయ్యలు అభినందించారు.

# దాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభం

గొలుగొండ డిసెంబర్ 14,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి నేరుగా దాన్యం కోనుగోలు చేసేందుకు భరోసాకేంద్రాల్లో దాన్యం సేకరణ ప్రారంభిచినట్లు ఎంపిపి గజ్జలపు మణికుమారి,జెడ్పిటీసి సుర్ల వెంకట గిరబాబు అన్నారు.మండల కేంద్రంలో ఉన్న ఐకెపి కేంద్రంలో బుదవారం దాన్యం కోనుగోలు కేంద్రాన్ని ఎపిసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ అధ్వర్యంలో ప్రజా ప్రతినిదులు ప్రారంభించారు. పూర్తి స్థాయిలో రైతుకు మద్దత్తు ధర అందించేందుకే నేరుగా ప్రభుత్వం కోనుగోలు ప్రారంభిదన్నారు. ప్రతీ రైతుకు ధళారీ వ్యవస్థనుండి విముక్తి పోంది పండిన పంటకు నేరుగా ప్రభుత్వమే తూకం వేపి కోనుగోలు చేస్తుదన్నారు. అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోని దాన్యం స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో తూకం వేసుకోవచ్చు అని అన్నారు. క్వింటాల్ ధర అర్‌జిఎల్ 2000వేలకు కోనుగోలు చేస్తామని చైర్మెన్ తెలిపారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అదేశాలతో మండలంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా కోనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీఎంపిపిలు సుర్ల అదినారాయణ,జక్కు నాగమణి,చోద్యం,చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,యిసంశెట్టి రామకృష్ణ,ఐకేపి ఎపిఎం మంగ,మండల వ్యవసాయ అధికారిని సుధారాణి,ఎంపిఓఓలు,వ్యవసాయ సలహామండల సభ్యులు,ఐకేపి సిబ్బంది,రైతులు పాల్గోన్నారు.

# ఆపదలో మహిళలకు అండగా కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు

గాజువాక, డిసెంబర్14, ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు కోరాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపడుతున్న మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం గత మూడు రోజులుగా జరుగుతుంది. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చిట్టిబోయిన లక్ష్మీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితం అయిపోయింది. దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడడంతో సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆమెకు ఒక స్టాండ్‌ను అందించి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. టీడీపీ నాయకులు బొంతు ప్రకాశ్, నాగేష్, జోగినాయుడు, వేణుగోపాల్ నాయుడు, గుప్త గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# త్వరలో జగదాంబ థియేటర్‌లో ప్రారంభం కానున్న ఎస్‌పి4కె-55

అల్లిపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఎస్‌పి4కె-55 అనేది పరిశ్రమ భాగస్వాములతో సన్నిహిత సహకారంతో రూపొందించడిన సిరీస్ 4 పోర్ట్‌ఫోలియోలో భాగం. కంటెంట్ క్రియేషన్, ఎగ్జిబిషన్, టెక్నాలజీలో మార్కెట్ ట్రెండ్‌లను పరిగణలోకి తీసుకున్నారు. ఫలితం అన్ని సినిమా స్క్రీన్‌ల కోసం తదుపరి తరం లేజర్ ప్రొజెక్షన్ కుటుంబం ఎస్‌పి4కె. విస్తృత శ్రేణి ప్రకాశం ఎంపికలు, బార్కో లెన్స్‌లు 3వ పార్టీ లెన్స్‌లు రెండింటికి అనుకూలత అలాగే టచ్ డిస్‌ప్లే, లైవ్ స్ట్రీమింగ్ ఎంపిక, మీ నిర్దిష్ట అవసరాలకు సరిపోయేలా అందుబాటులో ఎంపికలతో సినిమాలు ఆడండి. అద్భుతమైన చిత్రం సిరీస్ 4 కుటుంబానికి చెందిన ఎస్‌పి4కె మోడల్‌లు స్థానిక రిజల్యూషన్, మెరుగైన అధిక కాంట్రాస్ట్, ఏకరూపతను సినిమా థియేటర్‌లోకి తీసుకువాస్తాయి బార్కో యాక్టివ్ ఇమేజ్ మేనేజ్‌మెంట్ టిఎం కాలక్రమేధా పదునైన స్థిరమైన చిత్ర నాణ్యతకు హామీ ఇవ్వడానికి పేటెంట్ సాంకేతికతను కలిగి ఉంది. రేపటికి సిద్ధంగా ఉంది. ఈరోజు ఎస్‌పి4కె మోడల్‌లు, వాటి ఆర్‌జిబి లేజర్ లైట్ సోర్స్‌తో, కలర్‌జెనిక్ టిఎం టెక్నాలజీ 98.5 శాతం కంటే ఎక్కువ ఆర్ఇసిని తెరుస్తుంది. దీనిని మరిచిపోయిన సిరీస్ 4ప్రొజెక్టర్లు యొక్క మాడ్యులర్ డిజైన్ ఖర్చుతో కూడిన నిర్వహణను అనుమతిస్తుంది. అన్ని లైట్ సోర్స్ కాన్ఫిగరేషన్‌లను అందించడానికి కేవలం ఆరు బార్కో లేజర్ ప్లేట్ టిఎం విడిబాగాలు మాత్రమే ఉన్నాయి. టూల్‌లెస్ కవర్ ఫిల్టర్ హ్యాండ్లింగ్ కారణంగా ఎవరైనా ఫిల్టర్‌లను భర్తీ చేయవచ్చు మీ ప్రస్తుత సెటప్‌లో సజావుగా కలిసిపోతుందని తెలిపారు.

# సాయం అందించిన స్నేహాంజలి



మాడుగుల డిసెంబర్ 14 ప్రభాతవార్త

స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజషన్ ద్వారా మాడుగుల మోదమాంబ కాలనీలో ఫైలేరియాతో భాదపడుతున్న గోలుకొండ రవికి ఈమధ్య గుంటూరులో ఆపరేషన్ జరిగి ప్రస్తుతం మంచానికి పరిమితమై పూటగడవడానికి ఆ కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నదని ఈ విషయం తెలిసిన స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజషన్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్గనైజషన్ వ్యవస్థాపక సభ్యులు భోగేష్, పరదేశి మాస్టారు, లక్ష్మీరావు, పెలూరి జగన్ పాల్గొన్నారు.

# దేశం నుంచి వైసీపీలోకి...

చోడవరం డిసెంబర్ 14 ప్రభాతవార్త



చోడవరం మండలం, రాయపురాజుపేట గ్రామం లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది టీడీపీ నాయకులు అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అయినా దాడి అప్పారావు దాడి నరసింగరావు, దాడి భాస్కరరావు, పసుపులేటి ఈశ్వరరావు దాడి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అందరూ సుమారు 20 మంది టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. వారికి శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చోడవరం మండలం వైసీపీ అభివృద్ధికి విజయానికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మాడుగుల మార్టులో విశాఖ డైరీ పాల పదార్థాలు



మాడుగుల డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాడుగుల గ్రామంలో ఈ నెల 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించిన మహిళ మార్ట్‌లో విశాఖ డైరీకి చెందిన పాల ఉత్పత్తులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ వి.రామధర్మజ చెప్పారు. బుధవారం డైరీ ఉత్పత్తులను ఆయన ప్రారంభించి మార్ట్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మార్ట్‌లో ప్రతి వస్తువు బయట మార్కెట్ కన్నా తక్కువ ధరకు లభించడంతోపాటు, నాణ్యమైన వస్తువులు కూడా అందించడం జరుగుతుందని కాబట్టి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఆర్బీకే చైర్మన్ కే శ్రీధర్, వైసిపి నాయకులు బి శ్రీనివాసరావు, వై హేమంత్, విశాఖ డైరీ ప్రతినిధి జోగినాయుడు, వెలుగు ప్రతినిధులు బి.సత్య, డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యవరంలో దేశం ఇదేం ఖర్మ

మాడుగుల డిసెంబర్ 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడుగుల మండలం, సత్యవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని చర్చించారు. ఈ చర్చలో భాగంగా అధిక ధరలు, రైతు పంటకు గిట్టుబాటు ధరలు లేవని, రాష్ట్ర అభివృద్ధి కుంటి పడిందని, నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నదని, స్థానికంగా పెద్దేరు రిజర్వాయర్ చానెళ్ళు మరమ్మత్తులు లేక చివర ఆయ కట్టు భూములకు నీరు అందలేదని, ఈ అనర్థాలు అన్ని పోవాలంటే జగన్ పోవాలి.. బాబు రావాలి అనే నినాదాన్ని ఇన్‌చార్జ్ పివిసి కుమార్ తెలిపారు. ఈ అసమర్థత ప్రభుత్వం పోవాలి అంటే ప్రజలందరూ రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకొని, తెలుగు దేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లా రైతు అధ్యక్షులు గొల్లవెళ్ళి శ్రీరామ్ మూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్ పుప్పాల రమేష్, యూనిట్ ఇన్‌చార్జి జెర్రిపోతుల సూర్య నారాయణ, స్థానిక సర్పంచ్ జెర్రిపోతుల నాగమణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, జాజుల శ్రీను, కొండలరావు, సత్యవతి, బోర రాజు, జె.అప్పారావు, జి.సూరిబాబు, ఎం.బంగారమ్మ, రాజులమ్మ, లక్ష్మణ్‌రావు, నాగేష్, సాంబమూర్తి, కొండలరావు, నాగేష్, రామకృష్ణ, సోమునాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషి



ఎస్.రాయవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోని వైకాపా పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య తెలిపారు. బుధవారం సాయంత్రం కొరుప్రోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయన ఎమ్మెల్యే బాబూరావు సమక్షంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నుండి నాయకులు గొల్ల బాబూరావుకు అనుకూలంగా తమ అభిప్రాయాలను తెలియచేస్తూనే విభేదిస్తున్న నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ చింతలపూడి మాట్లాడుతూ రాష్ట్రంలో సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి నవరత్నాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. గాంధీ, అంబేద్కర్‌ల ఆశయాలను గ్రామస్థాయిలో అమలు దిశగా లక్షా డబ్బై వేల కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు గాని శాశ్వత మిత్రులు గాని ఉండరన్నారు. నియోజకవర్గంలో వ్యతిరేక వర్గం నాయకుల ఫోన్ నెంబర్లు ఇవ్వాలని వారితో మాట్లాడి మండలాల వారీగా ఎమ్మెల్యే సమక్షంలో కూర్చుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు సచివాలయ కన్వీనర్ల నియామకాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు సాగి దత్తుడు బాబురాజు మాత గురునాథరావు జనపరెడ్డి శేషారత్నం ధనిశెట్టి బాబురావు పోలిశెట్టి పెద ఈశ్వరరావు ఇస్సరపు తాతారావు లోడగల చంద్రరావు సీరం నరసింహమూర్తి గొర్ల బాబురావు ఎలమంచిలి తాతబాబు అద్దేపల్లి నూక నాయుడులు పాల్గొన్నారు.


# జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఏడుగురు ఎంపిక

నర్సీపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



జాతీయస్థాయి కరాటే పోటీలకు నర్సీపట్నంకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరు ఉత్తర ప్రదేశ్ బెనారస్ యూనివర్శిటీలో ఈ నెల 18వ తేదీ నుంచి జరగబోయే జాతీయ కరాటే పోటీలకు నర్సీపట్నం నుంచి క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో పోటీ పడుతున్న వీరిని చైర్మన్ వెలగా నారాయణరావు, కిశోర్, కోచ్ చిన్నా వీరికి అభినందనలు తెలిపి పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# అప్రమత్తంగా ఉండాలి : సీఐ నారాయణరావు



ఎస్.రాయవరం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని నక్కపల్లి సర్కిల్ సీఐ వి.నారాయణరావు సూచించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఎస్ఐలతో సమావేశం అయ్యారు. ప్రధానంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా వాహనదారుల్లో చైతన్యం తీసుకువచ్చినట్లు పలు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నేరస్తుల్లో పరివర్తన తీసుకొచ్చినట్లు కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా సర్కిల్ ఎస్ఐలు శిరీష, ప్రసాద్‌లను సిఐ అభినందించారు. తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోవడానికి వీల్లేదని ఆ విధంగా ఉండాలని కోరారు. రాత్రికి గస్తీల్లో అప్రమత్త వ్యవహరించి, పండుగ సమయాల్లో పాటించాల్సిన నిబంధనలు గ్రామస్తులు తెలియజేయాలని నారాయణరావు ఎస్ఐలకు తెలిపారు. కోటవురట్ల ఎస్ఐ ఉన్నారు.



ఉప్మాక వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న బందరు సరస్సును శుభ్రం చేయాలని కోరుతూ టీటీడీ అధికారులకు వినతిపత్రం చేస్తున్న గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, కొండబాబులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# వైఎస్సార్సీపీ సీనియర్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



విశాఖపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్సీపీ మైనారిటీ నేత ముజీబ్ ఖాన్ నేతృత్వంలో గాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 36 వార్డు సీనియర్ కార్యకర్త హానిస్‌కి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబ్జి, లియాఖాత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు ఘన స్వాగతం పలికిన నగర మేయర్

విశాఖపట్నం డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గురువారం విశాఖపట్నం విమానాశ్రయంలో నగర ప్రథమ పౌరురాలు గొలగాని హరి వెంకట కుమారి ఘన స్వాగతం పలికారు. బుధవారం విజయనగరం జిల్లా నెల్లిమర్ల శాసనసభ్యులు బి.అప్పల నాయుడు పెద్ద కుమారుని వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో ట్రాన్సిట్ హాల్ట్ సందర్భంగా ఆమె ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# పేదలకు రౌండ్ టేబుల్ సభ్యుల భారీ అన్నదానం



విశాఖపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రౌండ్ టేబుల్ సభ్యులు మక్సూద్ అహ్మద్, వారి మిత్ర బృందం కలిసి శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో 10 రోజులపాటు నిర్విరామంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ 5వ తేదీ నుంచి, 14వ తేదీ వరకు వరుసగా 10 రోజులపాటు పేద వారికి, అన్నదానం చేశారు. 14న నారాయణ సేవకు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారికి అన్నదానం చేయడం చాలా తృప్తిగా ఉందని, దీనికి సహాయం అందించిన శ్రీ స్వామి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ రౌండ్ టేబుల్ సభ్యుల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వివేకానంద సంస్థ ఆశ్రమ వాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భారీగా ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారు రౌండ్ టేబుల్ సభ్యులు, మక్సూద్ అహ్మద్, కళ్యాణ్ ఆదిత్య, ఆదిత్య ముప్పిడి, మల్లిక్, అనిక్ హీరావత్, టిఎస్ఎస్ వినయ్, వికాస్ భాటియా, సుష్మా, రిచా, డాక్టర్ జబి అహ్మద్, ఇనాయ, ఇషిక పాల్గొన్నారు. సంస్థ సభ్యులు సత్తిబాబు, ఎల్లాజీ, బానోజీరావు, సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, రత్న, సావిత్రి వెంకటి పాల్గొన్నారు.

# యువతకు బ్యూటీషియన్ కోర్సునందు ప్రత్యేక శిక్షణ

విశాఖపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఎఫ్ఎక్స్‌బి ఇండియా సురక్షా, వేదాంత కార్గో లిమిటెడ్ ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహాయ సహకారాలతో వన్ టౌన్ ఏరియా నుంచి అన్ ఎంప్లాయి యూత్‌ని సెలక్ట్ చేసి 23మంది యువతకు బ్యూటీషియన్ కోర్సునందు ప్రత్యేక శిక్షణనిచ్చి వారికి మొబైల్ బ్యూటీషియన్ కిట్స్ ఇచ్చారు. వీరిలో 5గురు యువతను ఏరియాకి ఒకరి చొప్పున సెలక్ట్ చేసి వారి ఇంటి వద్దే మినీ బ్యూటీ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పద్మానగర్, వన్‌టౌన్ ఏరియా నియర్‌కురపాం మార్కెట్ నందు ఎస్.మాధవి అనే యువతికి మినీ బ్యూటీకేర్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు. ఈ మినీ బ్యూటీ కేర్ సెంటర్‌ని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం చైర్మన్ అయినకొల్లి సింహాచలం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వేదంతా సీఎస్సార్ మేనేజర్ శ్రీలక్ష్మి ఎక్స్‌ఎక్స్‌బి ఇండియా ప్రతినిధులు వై.అశోక్‌కుమార్, పోలినాయుడు పాల్గొన్నారు.

# మాడుగుల నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఆకస్మిక తనిఖీ



మాడుగుల, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని డా.పి.రాణి ప్రమీల, ప్రొఫెసర్, హెచ్ రాష్ట్ర స్థాయి పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం, పశు వైద్య విశ్వ విద్యాలయం, తిరుపతి, డా.పి.మోహినికుమారి, ఉప సంచాలకులు ప్రాంతీయ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగ శాల, విశాఖపట్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఈ పశు వ్యాధి నిర్ధారణ కేంద్రంలో నియోజకవర్గంలో ఉన్న పశువైద్యశాలల నుంచి వచ్చే అన్ని రకాల రక్త, పేడ, పాల నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. దీని వలన పశువులలో వచ్చే వ్యాధులను సకాలంలో గుర్తించడంద్వారా పశు సంపదను రక్షించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాడుగుల పశు వైద్యశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.వి.చిట్టినాయుడు, సహాయ సంచాలకులు, వి.మాడుగుల, డా.హిమజ, పశు వైశుఅధికారి ఏడిడిఎల్, విశాఖపట్నం జిల్లా, ఆర్.వి.వి.కుమారి, ల్యాబ్ టెక్నిషియన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ధరణిని అభినందించిన కెఎన్ఆర్

గాజువాక, డిసెంబర్14, ప్రభాతవార్త



దువ్వాడ విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని పొదిలాపు ధరణి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో నవంబరు 29న జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన ధరణి జేఎన్టీయూ వాలీబాల్ జట్టులో స్థానం దక్కించుకుంది. కేరళలోని కొట్టాయంలో ఈనెల 27నుంచి 31వరుకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ 4వ సంవత్సరం చదువుతున్న ధరణిని గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆయన క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని ధరణి కూడా జాతీయ స్థాయి పోటీలలో తన సత్తా చూపించాలని అన్నారు.

# మంత్రిని కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

గాజువాక, డిసెంబర్14, ప్రభాతవార్త



నగరంలో వైసీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి విడదల రజనిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చారు. గాజువాక నియోజకవర్గంలో వైసీపీలో మొదటి నుండి నేటి వరుకు పార్టీలో కష్టపడిన నాయకులకు నామినేటడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని అలాగే వైసీపీ పార్టీలో కూడా ప్రాధాన్యత కల్పించాలని గాజువాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు గేందోశి శ్రీనివాస్‌రెడ్డి, సపయ్య బ్రహ్మయ్య, పిట్టారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, మార్టుపూడి ప్రదీప్ చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో అవకతవకలు విచారణ చేసి న్యాయం చేయాలి

మాకవరపాలెం డిశంబరు 14 ప్రభాతవార్త

పైడిపాలలో జగనన్న కాలనీలో జరిగిన అవకతవలపై విచారణ చేసి న్యాయంచేయాలని సర్వసభ్యసమావేశంలో దళితులు అంధోళనకు దిగారు. ఈమేరకు మండలంలోని పైడిపాల గ్రామానికి చెందిన కొంతమంతి ధళితమహిళలు జగనన్న కాలనీకి సేకరించిన భూమిలో ప్రభుత్వం అందించిన నష్టం పరహారం అందలేదని వారు అవేదన వ్యక్తపరిచారు. నిజమైన భూమి హక్కుదారులకు నష్టపరిహారం ఇవ్వకుండా స్థానిక సర్పంచ్ భర్త రెవిన్యూ అధికారులు కాజేశారని వారు డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే తమకు న్యాయం చేయాలంటూ సభలో గంధరఘోళం చేసారు. ఒక దశలో ఎంపిపి ఎంపిడిఓలు కులుగచేసుకొని సర్దిచెప్పే పయత్నం చేసినా వారు వారించడం కష్టమయ్యింది.దీంతో స్థానిక ఎస్సై రామకృష్ణారావు వచ్చివారితో చర్చించారు. తహశీల్దార్‌కు వినతి అందచేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. దీనిపై తహశీల్దార్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ కుటుంబంలోని నలుగురు అన్నదమ్ములకు సమాన న్యాయంగా నష్ట పరిహారం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# నాల్గు లీటర్ల సారాతో ఒక్కరు అరెస్టు

గొలుగొండ డిసెంబర్ 14,ప్రభాతవార్త

నాటుసారాతో ఒక్క వ్యక్తిని అదుపులోకి తీసుకోని కేసునమెదు చేసినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిదిలో గల రత్నంపేట గ్రామానికి చెందిన అరిమెల నారాయణ నాల్గు లీటర్ల సారాతో కొంగసింగి గ్రామ సరిహద్దులో పట్టుబడ్డారని అన్నారు. అదుపులోకి తీసుకోని కేసునమెదు చేసామని ఎస్ఐ తెలియజేసారు. అలాగే గ్రామాల్లో సారా అరికట్టేందుకు స్థానిక ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## నియోజకవర్గంలో రహదారులకు ప్రాధాన్యత

**– మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి**



**కురుపాం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో మారుమూల గిరిసీమలకు రోడ్లు వేస్తూ అధిక ప్రాధా న్యత ఇచ్చినట్లు మాజీ ఉప ముఖ్య మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాపుల పుష్పశ్రీవాణి అన్నారు. బుధవారం మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ దండుసూర నుంచి జియ్యమ్మవలస మండలంలోని పిటి మండ వరకు నూతనంగా 5కోట్ల రూపాయలు తో 5.6కిలోమీటర్లు మంజూరైన బిటి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రహదారులు లేని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి, మారుమూల గిరిసీమలకు బస్ సౌకర్యం కూడ కల్పించినట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు, పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మండల ఉపాధ్యక్షుడు బిద్దిక అన్నజీ, కురుపాం మండల పార్టీ అధ్యక్షుడు గౌరీశంకరరావు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం అవసరం



**బొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం అవసరమని ఎంపిపి చల్లచలంనాయుడు అన్నారు. మండలంలోని గొట్లాం గ్రామంలో గల సచివాలయాన్ని బుధవారం ఎంపిపి చల్లచలంనాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వ్యక్తి పథకం అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని అయితే ఈ పథకం అందుకున్న ప్రతి లబ్దిదారులనకు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని స్పష్టం చేయాలని కోరారు ముఖ్యంగా వలంటీర్లను అనుసంధానం చేసుకుంటూ సచివాలయ సిబ్బంది పథకాలు ప్రచారం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈయన వెంట ఎంపిడిఒ ఎ.వేదవతి, వి.ఎ.ఎ.ఎల్ అధ్యక్షులు మహంతి రమణ, వైకాపా నాయకులు మీసాల తులసీరాం, గ్రామ కార్యదర్శి నారాయణ, విఆర్ఒ దుర్గ తదితరులు ఉన్నారు.

## ఆశాజనకంగా వరి పంట దిగుబడులు



**పాచిపెంట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలో జరుగుతున్న పంట కోత ప్రయోగాలను బట్టి వరి పంట దిగుబడులు గత సంవత్సరము కంటే ఈ ఏడాది దిగుబడు బాగున్నాయని పంట కోత ప్రయోగాల ఫలితాల ఆశ జనకంగా ఉందని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు. మండలంలో బుధవారం మోసూరులో గల అలజంగి గౌరమ్మ మరియు కొల్లి రవణమ్మ పంట పొలాల్లో జరిగిన పంటకోత ప్రయోగాలను ఆయనపరిశీలించగా ఒకరికి 13. 5 కేజీలు మరియొకరికి 11.25 కేజీలు వచ్చాయని మండలంలో కొన్నిచోట్ల 15 కేజీలు కూడా వచ్చినట్లు అనగా 23 బస్తాల నుండి 30 బస్తాల వరకు దిగుబడులు నమోదు అవుతున్నాయని ఆయన తెలిపారు.గత సంవత్సరం కంటే ఒక బస్తా దిగుబడి అధికంగా వచ్చినట్లుగా పంట కోత ప్రయోగాల ఫలితాల ఆధారంగా తెలుస్తుందని ఆయన అన్నారు. రైతులు కూడా ఇదే అభిప్రాయాలను వ్యక్తపరిచారని తెలిపారు. ఈ సంవత్సరం వరి పంట నాటడం కాస్త ఆలస్యం అయినప్పటికీ పురుగులు తెగుళ్ల బెడద గత ఏడాదితో పోలిస్తే తక్కువగా ఉందని రైతులు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రభుత్వం వరి పంటకు గ్రామం యూనిట్‌గా పంటల బీమాను నిర్ధారించిందని ఈ సంవత్సరం పార్వతీపురం మన్యం జిల్లాకు ఏఐసి ఆఫ్ ఇండియా సంస్థను ఇన్సూరెన్స్ సంస్థగా గుర్తించిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాలకు ఏఐసి ఆఫ్ ఇండియా సూపర్‌వైజర్ జగదీష్, విఏఏ బాలకృష్ణ పాల్గొన్నారు.

## ధాన్యం గొనుగోలు కేంద్రం ప్రారంభం



**బొబ్బిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** కలవరాయి, గోపాలరాయుడుపేటలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి మండల పార్టీ నాయకులు శంబంగి వేణు గోపాలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడి మజ్జి శ్యామ్ సుందర్ సర్పంచి బొత్స నటరాజ్ ఎంపిపిటిసీ పాటూరి సింహాచలం, తాహశీల్దార్ నమ్మిరాజారావు, సిఎస్‌టిటి సాయికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పాదర్శికంతో కూడుకున్న రైతు భరోషా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీని ద్వారా రైతులకు అన్నివిధాలుగా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో బొత్స విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వితరణ చేసిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి



**రామభద్రపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** భవిత కేంద్రం రామభద్రపురం, బాడంగి మండలాల్లో చదువుతున్న 50 మంది దివ్యాంగ విద్యార్థులకు 20 వేల విలువగల నిత్యవసర వస్తువులను స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న గొల్లుపాలేనికి చెందిన వేమలి గోపినాథ్, రూపాల కుమారుడు ఛాత్విక్ పుట్టినరోజు సందర్భంగా ఎంఈఓ తిరుమల ప్రసాద్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గోపినాథ్‌లా మనసున్న దాతలు దివ్యాంగులకు తోడ్పాటు అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఐఈఆర్పీ రాజేశ్వరి,అచ్చుతరావు సత్యన్నారాయణ, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## 18న దళిత గిరిజన జేఏసీ రాష్ట్ర సదస్సు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** విజయవాడలో కందుకూరి కల్యాణ మండపంలో ఈ నెల 18వతేదీన దళిత గిరిజన రాష్ట్ర సదస్సును నిర్వహించను న్నట్లు దళిత గిరిజన జెఎసి ప్రతినిధి జొన్నాడ చిన్నారావు తెలిపారు. నగరంలోని డిబిఎస్ కార్యాలయంలో ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత మూడేళ్ళుగా దళిత గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని చెప్పారు. ఈ సదస్సుకు వేలాది మంది దళిత గిరిజనులు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎస్.ఇ జిల్లా నాయకురాలు పీరు బండి సత్యవతి, డొమస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధి కె.వరలక్ష్మి, అషినాబేగం పాల్గొన్నారు.

## దొంగల హల్‌చల్... పలు దుకాణాల్లో దొంగతనాలకు యత్నం!

**గజపతినగరం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** గజపతినగరం బజారు వీధిలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేసారు. పలు దుకాణాలలో దొంగతనాలకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఓ దుకాణంలో 2వేలు నగదు తప్ప ఎటువంటి వస్తువులు,బట్టలు చోరీకి గురికాలేదని వ్యాపారులు అందించిన వివరాలు బట్టి తెతుస్తోంది. ఓ బట్టలు దుకాణం తలుపులు విరగ్గొట్టి దుకాణంలోని క్యాష్ కౌంటర్‌ను తెరిచారు. అలాగే దుకాణాల్లో కూడా దొంగలు తాళాలు విరగ్గొట్టి దుకాణంలో వస్తువులను చిందరవందర చేసి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఇదే వీధిలో ఇదే తరహాలో దొంగలు చోరీలకు ప్రయత్నించి భంగపడినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

## రామతీర్ధంలో ఘనంగా శ్రీరామ పట్టాభిషేక ఉత్సవం

**– 30 మంది రుత్విక్కులతో పారాయణ**



**నెల్లిమర్ల, డిసెంబరు 14 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో బుధ వారం విజయనగరం శ్రీ భగవత్ రామానుజాచార్యుల దాస బృందం కన్వీనర్ రాజ గోపాలాచార్యులు (రాజా) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం, శ్రీరామ పట్టాభిషేకం ఉత్సవాలు జరిగాయి. జిల్లా లోని మండల కేంద్రం కొత్తవలసకు చెందిన భోగి సావిత్రమ్మ రాసిన రామకోటి పుస్తకాల సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం, సింహాచలం, విజయనగరం ప్రాంతాలకు చెందిన సుమారు 30 మంది రుత్విక్‌లతో పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే రామాయణం, భగవద్గీత, విష్ణు పురాణం, స్తోత్ర పారాయణం నిర్వహించారు. విజయనగరానికి చెందిన భగవతి నృత్య కళామండలి కి చెందిన చిన్నారులు మత్స నాచ్ని, టొంపల ఊహ ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజయనగరానికి చెందిన బెహర్లత, శివకుమార్,ఈశ్వరమ్మ ఈ కార్యక్రమానికి వాయిద్య సహకారం అందించారు.కందాళ రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు, అర్చకులు ఖండవిల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు చివరి వరకు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం, కొత్తవలస ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపు చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ. శంకరరావు,అసిస్టెంట్ లైన్మెన్ సాసుబిల్లి.ఆది అప్పలనాయుడులు తెలిపారు. నాగూరువిద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా వెళుతున్న విద్యుత్తు లైనులకు సమీపంలో ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ మెయింటినెన్స్ పనులు కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదలచేయనున్నామని వినియోగదారులు ఈ విషయమును గమనించాలని ఏఈ శంకర్రావు ఏ.ఎల్.ఎం. అప్పలనాయుడులు కోరారు.

## చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రం సంక్షేమం

**– నియోజకవర్గ ఇన్‌ఛార్జి సంధ్యారాణి**



**సాలూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** సాలూరు మండలం మావుడి, కొత్త వలస పలు గిరిజన గ్రామాలలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ల నిర్వహించారు. బుధవారం ఉదయం సంధ్యారాణి ఆ గ్రామాల్లో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయా న్ని, రాష్ట్రం అప్పుల పాలుతున్న వైనాన్ని వివరించారు. అనంతరం మాట్లాడుతు గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు గిరిజనులకు ట్రైకార్ రుణాలు, 90 శాతం సబ్సిడీతో ఇన్నోవా కార్లు, రైతు రథాలు, గిరి జనుల అభివృద్ధి కొరకు కోళ్లు, గొర్రెల పెంపకంనకు ప్రోత్సాహం, అర్హులైన ప్రతి గిరిజనులకు పెన్షన్, రేషన్ కార్డులు మంజూరు చేసి సంక్షేమ పాలన అందించారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుం దని, ఓటు వేసి అనుభవిస్తున్నామని రైతులు బాధప డుతున్నారన్నారు.ఈ మధ్యన తుపాను కారణంగా క ళ్లాల్లోనే ధాన్యం తడుస్తున్నాయని,పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. అందువలన రైతులందరూ నష్టపోకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల చురుకుదనానికి క్రీడలు అనివార్యం



**గరివిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** క్రీడలు దేహదారుడ్యానికి విద్యార్థుల మెదళ్ళు చరుకుదనానికి తోడ్పడతాయని కాపుశంభాం పిఎసిఎస్ అద్యక్షులు లెంక శ్రీరాములునాయుడు అన్నారు. విద్యతో పాటు ఆటల్లో ఉత్సాహంగా ప్రతీ విద్యార్థి పాల్గొనాలని ఆయన సూచించారు. కాపుశంభాం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లాస్థాయి రోప్ స్కిప్పింగ్ క్రీడా ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఉద్దేశించి ఆయన ఉపన్యసించారు. ప్రతీ విద్యార్థి విద్యకే పరిమితం కాకూడదని ఆరోగ్యం మెదడు చురుకు తనానికి క్రీడలు అనివార్యమన్నారు. ఆటల్లో ప్రావీణ్యత సాధనకు ప్రతీ ఒక్కరూ నిరంతర సాధన చేయాలన్నారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ఆటల్లో పాల్గొనాలని గెలుపు ఓటములు సహజమన్న ఆలోచనతో సాగాలన్నారు. కాపు శంభాం ఓటములు సహజమన్న ఆటోచనతో సాగాలన్నారు. కాపుశంభాం సర్పంచ్ లెంక సుశీల ఆధ్వర్యంలో జరిగిన క్రీడా సంబరాలు ఎంపికలో కాపుశంభాం ప్రాదేశిక సభ్యుడు టి.సంజీవరావు హెచ్ఎం, పిఇటి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా రోప్‌స్కిప్పింగ్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించుకున్నారు. అనేక పాఠశాలల విద్యార్థుల రాకతో కాపుశంభాం ఉన్నత పాఠశాల క్రీడా పాంగణం విద్యార్థులతో కళకళలాడింది.

## ఊహ మహంతికి అంతర్జాతీయ అవార్డు



**దత్తిరాజేరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత 30 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న "రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ" డైరెక్టర్ ఊహ మహంతికి మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు బుధ వారం ప్రశంసించారు. బాల్య వివాహాల నిర్మూలన బాలకార్మికుల ఉజ్వల భవిష్యత్తుకు చేపడు తున్న సేవా కార్యక్రమాలు, సామాజిక రుగ్మతలపై చేస్తున్న అవగాహన కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం లభించింది. మిజోరం గవర్నర్ హరిబాబు ఈ పురస్కారాన్ని ఊహ మహంతికి బుధవారం విశాఖలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనులసేవ దైవసేవతో సమానమని, సామాజిక సేవ కార్యక్రమాలకు ముందుకురావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి వారి పరివర్తనకు రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ తరఫున ఊహ మహంతి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయక అన్నారు. సంస్థ కార్యక్రమా లపై ఆయన హర్షం వ్యక్తం చేశారు అనంతరం అవార్డు గ్రహీత యువ సామాజిక చైతన్యకర్త ఊహ మహంతి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తనకు రావటం గర్వంగా ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల పట్ల తన బాధ్యత మరింత పెరిగింది అన్నారు. ఇకపై రెట్టింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మిజోరం గవర్నర్ హరి బాబు వంటి ప్రముఖుల ప్రశంసలు అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సురేష్ మహంతి మాట్లాడుతూ చైల్డ్ ట్రాఫికింగ్, గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు రుతుక్రమం గురించి అవగాహన కల్పించి వారికి ఉచితంగా సానిటరీ నాప్కిన్స్ పంపిణీ మరియు విద్యార్థిని విద్యార్థులకు ఎడ్యుకేషన్ మెటీరియల్‌తో కూడిన స్కూల్ బ్యాగులు ఉచితంగా అందిస్తూ నిరంతరం గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. మా సంస్థకు ఈ అవార్డు రావడం జాతీయ గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చర్ కల్చరల్ యూత్ అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత శ్రీ ఆర్ రవికుమార్, వర్ధన్ మహంతి, సుధా మహంతి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 15 డిసెంబర్ 2022

## నెల్లిమర్ల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి

**– నూతన వధూవరులు మణిదీప్, స్నేహాలకు ఆశీర్వాదం, శుభాకాంక్షలు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** విశాఖపట్టణం జిల్లా దాకమర్రి గ్రామ పరిధిలోని రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుడి వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల ఎదురుగా ఉన్న ఎన్.సి.సి. మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా కళాశాల లోపల ఏర్పాటు చేసిన వివాహ వేదిక వద్దకు చేరుకొని నూతన వధూవరులైన మణిదీప్, స్నేహాలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబీకులతో బృంద చిత్రం దిగారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల సభ్యులతో ముఖ్యమంత్రి కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే అప్పలనాయుడు కుటుంబీకులు ఉన్నారు.

## విద్యుత్ పొదుపు చేస్తే దేశానికి సేవ చేసినట్లే

**– ఇంధన పొదుపు ర్యాలీని ప్రారంభించిన డిఆర్వో గణపతిరావు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** విద్యుత్‌ను పొదుపు చేస్తే దేశానికి సేవ చేసినట్లేనన్ని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు అన్నారు. ఇంధన వారోత్సవాల్లో భాగంగా ఎపి ఎపిడిసిఎల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి చేపట్టిన ర్యాలీని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన పొదుపు చేయడం ప్రతి ఇంటిలో రోజు వారి అలవాటుగా మారాలన్నారు. విద్యుత్ పొదుపు చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పరోక్షంగా సహకరించినట్లు అవుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడడం ద్వారా భావి తరాల మంచి భవిష్యత్ ఇచ్చినట్లు అవుతుందన్నారు. ప్రధానంగా ఇంధన పొదుపు చేయడం విద్యార్ధి దశ నుంచే నేర్పించాలని కోరారు. పొదుపు వారోత్సవాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఏసీలు వాడడం 24 డిగ్రీలు నుంచి ఆ పైన ఉంచి వాడడం వలన పొదుపు చేయడం అవుతుందన్నారు. ర్యాలీలో విద్యుత్‌శాఖ ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, డీఈలు, విద్యుత్‌శాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## ఏపిఎన్జీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా మురళి, సురేష్



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా ఏపిఎన్జీవోల సంఘం అధ్యక్షుడుగా జె.మురళి, కార్యదర్శిగా ఎ.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎన్జీవో భవన్‌లో జిల్లా సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అసోసియేట్ అధ్యక్షుడుగా జి.వి.ఆర్.ఎస్ కిశోర్, ఉపాధ్యక్షులుగా కె.ఆదిలక్ష్మి, కె.బి.శ్రీనివాసరావు, ఎన్.నీలాంద్రినాయుడు, జె.విక్టర్, ఆర్.శ్రీస్వప్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆర్.వేణుగోపాలరావు, సహాయక కార్యదర్శులుగా జి.వి.ఎన్.ఎన్.ఎన్.మూర్తి, ఎ.కనకరాజు, పి.శ్రీధర్‌బాబు, ఎల్.తవుడు, టి.శ్రీవిద్య, కోశాధికారిగా ఎస్.వి.సుధాకర్ ఎన్నికయ్యారు.

## క్రీడల్లో సత్తా చాటాలి : ఎమ్మెల్సీ ఇందుకూరి



**శృంగవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** క్రీడలలో ప్రతీ ఒక్కరూ సత్తా చాటాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని స్పార్టాన్ ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్ 14,17 బాలబాలికల బాడ్మంటన్ ఎంపిక పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించి అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను కనబరచాలని జిల్లాస్థాయిలో అలాగే రాష్ట్రస్థాయిలో బాగా రాణించి ఎస్.కోట నియోజకవర్గంకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన పలు సూచనలు అందించారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి బాలబాలికలు హాజరయ్యారు. ఈ కార్యక్రంలో ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, స్పార్టాన్ బాడ్మింటన్ అకాడమీకు చెందిన విజయరామరాజు, మోహన్ స్నేహ స్వచ్ఛంద సంస్థ వి.రాము, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి పి.శ్రీరాములు, పిడి లక్ష్మణరావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుగా పూసర్ల



**గజపతినగరం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** గజపతినగరానికి చెందిన వ్యాపార వేత్త పూసర్ల మోహన్ కుమార్ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (డబ్ల్యుఎం) జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ విషయాన్ని బుధవారం మోహన్‌కుమార్ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం విజయనగరంలో నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పిడి వెంకటరమణ పర్యవేక్షణలో ఏకగ్రీవంగా జరిగినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఉపాధ్యక్షులు ముప్పిడి వెంకట రమణల నమ్మకాన్ని వమ్ము చేయనున్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారాలకే పరిమితం కాకుండా రాజకీయాలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాల్సిన సమయం అసన్నమైందన్నారు. తనతో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.సన్యాసిరావు, బంఆరు నూకరాజు, ప్రధాన కార్యదర్శిగా బత్తుల కామేష్, కోశాధికారిగా బోండా రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా హనుమాన్ శెట్టి, నానాజీ నియమితులైనట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్సీ విజయరామరాజు



కురుపాం, ప్రభాతవర్త :

రాష్ట్రం అభివృద్ధి అభివృద్ధి పదంలో నడవాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. బుధవారం మండలంలో కాకితాడ పంచాయతీ ఉదయపురం లో మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు గారు , కురుపాం నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి గారి ఆధ్వర్యంలో లిఇదేమి ఖర్మ మన రాష్ట్రానికిలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కావాలంటే మళ్లీ చంద్రబాబు రావాలని ముఖ్యమంత్రి కావాలని మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్లవిజయరామరాజు అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అరాచక పాలన సాగుతుందని ఆరోపించారు. అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా రావాలన్నారు గ్రామాల్లో సిసి రోడ్లు కాలువలు అభివృద్ధి పనులు జరగాలంటే తెలుగుదేశం పార్టీని రానున్న రోజుల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పిల్లలు భవిష్యత్తు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ రావాలన్నారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు .కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టి జగదీశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి సంక్షేమము జరగలేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మంచి రోజులు వస్తాయన్నారు .ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలిసెట్టి వెంకట కొండయ్య,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, అరుకు బీసీ సెల్ అధికార ప్రతినిధి కిమిడి రామరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయకో,మండల ప్రధాన కార్యదర్శి శంకర్, సీనియర్ నాయకులు చిలకలపల్లి వెంకటరావు, బి.హెచ్.వి రమణ కుమార్, ఆకుల రమేష్, బోటు గౌరీ, సాయి, ఆర్తాపుమహేష్బుడ్డు,సింహాచలం,చిరంజీవి,మల్లికార్జున్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

### – టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి ఆరోపణ



నెల్లిమర్ల, డిసెంబరు 14 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆరోపించారు. మండలంలోని పూతికపేట, కొండగుంపాం, గరికిపేట గ్రామాల్లో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'మాటా మంతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సువ్వాడ వనజాక్షితో పాటు మహిళా నాయకురాళ్లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడారు. వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మహిళలకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు.సంక్షేమ పథకాలకు అర్హత ఉన్నా ప్రభుత్వం విధించిన నిబంధనలు అడ్డంకిగా మారాయని ఆమె విమర్శించారు. మహిళలు వైసిపి ప్రభుత్వ పాలనా తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక హైమావతి,పార్టీ మహిళా నాయకురాళ్లు చిల్ల పద్మావతి, చీకటి సుహాసిని, కోట్ల సునీత, మడ్డు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**తంగుడుబిల్లిలో 'ఇదేం ఖర్మ, :**

వైసిపి ప్రభుత్వ హాయాంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పతివాడతో పాటు పార్టీ నాయకులు వీధుల్లో తిరిగి వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. వారి అభిప్రాయాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు మాట్లాడుతూ చట్టాలు అధికార పార్టీ నాయకులకు చుట్టాలుగా మారాయని అన్నారు. ఎదురు ప్రశ్నిస్తే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటీ అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిది దన్నాన రామ్మూర్తి,ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు,సారిపల్లి బాబూరావు పాల్గొన్నారు.

## బొబ్బిలి-నారశివునిపేట రోడ్డుకు 50 లక్షలు మంజూరు



బొబ్బిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

బొబ్బిలి నుంచి మక్కువ మండలానికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్న వాహానదారులకు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు శుభవార్త తెలియజేసారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గత కొంతకాలంగా ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నానాఆవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే శంబంగి సోదరులు ముందు గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. వెంటపే స్పందించి జిల్లా అధికార్లుకు ప్రతి పాధనలు పంపించారు. దీనినితో జిల్లా కలెక్టర్ రోడ్లు భవనాల శాఖలు వారు తో మాట్లాడిరోడ్డు వేయడానికి నిధులు మంజూరి చేసారని అన్నారు. అతి తొందరగా టెండర్లుపూర్తిచేసి రోడ్డు వేయడానికి అధికార్లు చర్యలుతీసుకుంటారని అన్నారు.గడపగడపకు కార్యక్రమంలో బాగంగా మంజూరైన నిధులు పనులు చేపడతున్నామన్నారు. సచివాయాలు 93కు 45 పూర్తి చేసారన్నారు. కంచరిగెడ్డకు నిధులు మంజూరయ్యాయని వాటి పనులు తొందరలో పెడతామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



గంట్యాడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి అన్నారు. మండలంలోని బుడతనాపల్లి, లక్కిడాం, మురపాక గ్రామాలలో గల రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారీల పాలు కాకుండా ప్రభుత్వమే ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉన్న అధికారులు అలసత్వం ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.గతంలో పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు రైతుల చాలా ఇబ్బందులు పడే వారిని కానీ ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుల మందులు రాయితీపై ఇస్తున్నారని ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. వ్యవసాయ అధికారి శ్యామ్ కుమార్ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## భార్య కూతురు అదృశ్యంపై భర్త ఫిర్యాదు

గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని పెదగుడబ పంచాయితీ పరిధిలోని సన్యాసిరాజుపేట గ్రామానికి చెందిన ముంతల. తిరుపతిరావు తన భార్య వెంకటలక్ష్మి చిన్న కుమార్తె భవ్య గడిచిన 16 రోజులుగా కనిపించడం లేదని బుధవారం ఫిర్యాదు చేయడం జరిగిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం రాజేష్ తెలిపారు.ఈ మేరకుగత నెల 28వ తేదీన కన్నవారు గ్రామమైన గెడ్డ తిరువాడ గ్రామముకుచిన్న కూతురుతో కలిసి బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు.అయితే గెడ్డ తిరువాడ వెళ్లలేదనిఎక్కడికి వెల్లిందో తెలియకపోవడంతో ఆచూకీ కోసం వెతకడం జరిగిందని అయితే ఆచూకీ దొరకకపోవడంతో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.ఈమేరకు భర్త తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వీరి ఇరువురి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే గరుగుబిల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రాజేష్ మొబైల్ నెంబర్ 9121109469 కుసమాచారం అందించాలని కోరారు.

## రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్ ఆంధ్రాగా మార్చిన ఘనత వైకాపాదే!




విజయనగరం (ప్రభాత వార్త) :

ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చే ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెందుతుందని విజయనగరం టిడిపి తెలుగు యువత అధ్యక్షులు వేముల చైతన్యబాబు దుయ్యబట్టారు. బుధవారం విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రోడ్డుపై తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం చైతన్యబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి లేక నిరుద్యోగం అధికంగా పెరిగిపోయిందన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే లక్ష కేజీల పైబడి గంజాయి దొరికిందంటే అది ఈ వైకాపా ప్రభుత్వం అసమర్థతేనన్నారు. లక్ష కేజీలకుగాను 1700 కేసులు నమోదు కావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీని వెనుక ప్రభుత్వ నాయకుల హస్తమున్నట్లు యువత భావిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గాల యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

### – చైర్‌పర్సన్ కేసలి అప్పారావు



గుర్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

బాలికలు అన్ని రంగాల్లో రాణిం లంటే ఇప్పటి నుంచే పోటీ తత్వం అల వర్చు కోవాలని అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. బుదవారం స్థానిక కేజీబీవి పాఠశాలను సందర్శించారు. పాటశాలలో మౌలిక సదుపాయాలు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు తీరును పరిశీలించారు. విద్యాప్రమాణాలు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యంగా లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటిని సాధించడానికి ప్రణాళికలు రచించుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాలలు విషయంలో అధిక ప్రాధాన్యతను ఇచ్చి విద్య, వైద్యం కోసము అధిక నిధులు మంజూరు చేస్తున్నారనిఅన్నారు, మధ్యాన్న భోజన పథకం లో పోషక విలువలు కలిగిన బోజనం, పాఠశాల, వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటు న్నారని చెప్పారు. పిల్లలు తల్లి దండ్రులుకు చదువు విషయంలో భారం పడకుండా ఉండేందుకు మంచి పథకాలును ప్రభుత్వం అమలు చేయడం జరుగు చున్నదని తెలిపారు .బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఉపాధ్యాయ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు ఫిజియోతెరఫీ కోర్సు ను ఎంపిక చేసుకొని చదుతున్నందుకు అభినందనలు తెలిపి, వృత్తి విద్యా కోర్సు లు నేర్చుకోవాలని తెలిపారు. పిల్లలు గుడ్ టచ్, బేడ్ టచ్ గురించి అవగాహణ కలిగి ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, బాలలు కోసం రూపొందించబడిన చట్టాలను తెలుసుకోవాలని చెప్పారు. బాలికలు అందరూ తల్లి దండ్రులుతో స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ప్రిన్సి పల్ డబ్బాడ జానకి, సిబ్బంది, సర్పంచ్ ఇజ్జిరోతు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గుంతలు పూడ్చివేత



శృంగవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ఎస్ కోట ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో గత కొంత కాలంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు వలన వాహన దారులు రాకపోకలలో నానా ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈమేరకు ఎస్.కోట సిఐ సింహాద్రినాయుడు స్పందించి కాంప్లెక్స్ పరిధిలో ఏర్పడిన గుంతల పూడ్చివేత కార్యక్రమం ఖుదవారం చేపట్టారు. అయితే ఈ కార్యక్రమం సంబంధిత అర్అండ్‌బి అధికారులుగానీ మనం ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు గానీ చర్యలు చేపట్టవలసి ఉన్నప్పటికీ ఒక మానవత దృక్పథంతో పోలీసు శాఖ చేపట్టడం అద్భుతం. ఈమేరకు ఎస్ కోట ప్రజానీకం పోలీసులకు జైకోడుతున్నారు.

## అందరి సహకారంతోనే పంచాయితీల అభివృద్ధి



వంగర, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారీ విజయవంతంగా పూర్తి కావాలంటే అందరి భాగస్వామి అవసరం అని ఎంపీపీ యు.సురేష్ ముఖర్జీ, జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు అధ్యక్షతన బుధవారం గ్రామాల అభివృద్ధి ప్రణాళికల తయారీపై 2023-2024 సంబంధించి గ్రామపంచాయతీల సర్పంచులకు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు, ఇతర అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొని ప్రణాళికల తయారీ పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు, తాసిల్దార్ డి.ఐజాక్, డిప్యూటీ తాసిల్దార్ సుందరావు, ఎంపీడీవో సూపరింటెండెంట్ త్రినాధరావు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ కిషోర్, ఎంఈఓ వై దుర్గారావు, పి ఆర్ జె ఈ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ, ఏపీఓ సంగం నాయుడు, ఎపి ఎం చక్రపాణి, పీహెచ్ సిహెచ్ఓ చొక్కాపు రామారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సవర్ణముఖి నదిలో పడి వృద్ధుడు మృతి



మక్కువ, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలో డి.శిర్లం గ్రామ సమీ పంలో గల సువర్ణ ముఖి నదిలో, తుడుము గవరయ్య (75) వృద్ధుడు ప్రమాదవ శాత్తు పడి మృతి చెందినట్లు ఎస్సై పైడిరాజు విలేకరులకు తెలిపారు. పోలీ సులు వివరాలు ప్రకారం మండలంలో కోన, పంచాయితీలో గల గోపాలపురం గ్రామానికి చెందిన గౌరయ్య గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లారని సాయంత్రా నికి ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికిన అప్పటికే జాడ కానరాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈరోజు మండలంలో డి.శిర్లాం సువర్ణముఖి నదిలో వృద్ధుడు శవం లభ్యం అయినట్లు సమాచారం వచ్చిందని ఆ మేరకు సంఘటన స్థలానికి చేరుకునే పరిశీలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కు కొండలక్ష్మీపురం విద్యార్థులు



గరివిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటుకి కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపిక య్యారు. అండర్ 14 విభాగంలో జి. చైతన్య, కె.దుర్గాప్రసాద్, ఎ.రవిరాజు, అండర్-17 విభాగంలో ఆర్.జశ్వంత్, జె.డిల్లీశ్వరరావు, పి.వేణుగోపాల్ ఎంపికై అనంత పూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంటులో పాల్గొనున్నారు. నెల్లిమర్లలో జరిగిన జిల్లాస్థాయి ఎంపికలో ఈ విద్యార్థులు అత్యుత్తమ క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీటోర్నమెంటుకి ఎంపికవడం పట్ల పాఠశాల ప్రదానోపాధ్యాయులు పి.వి.బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రమేష్, రామయ్య తదితరులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని వారు ఆకాంక్షించారు.

## యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ల మరమ్మతులు



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

నగరానికి మంచినీరు అందించే ప్రధాన పైపులైన్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. 24 గంటల్లో నీటి పంపిణీని పునరుద్ధరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముషిడిపల్లి నుంచి నగరానికి పంపిణీ జరిగే ప్రధాన పైపులైను జాతీయ రహ దారి నిర్మాణపనుల్లో భాగంగా మరమ్మతులకు గురైంది. ఈ మేరకు పైపులైన్లు పరిస్థితి చేపట్టాల్సిన చర్యలు గురించి సమీక్షించేందుకు కమిషనర్ శ్రీరాములునాయుడు తామరాపల్లి జంక్షన్ వద్ద ఇంజనీరింగ్ అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పైపులైన్ల మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి పంపిణీని పునరుద్ధరించాలని ఇంజనీ రింగ్ అధికారులను ఆదేశించామన్నారు. మరమ్మతుపనులు పూర్తయ్యేంతవరకు ఇంజనీరింగ్ అధికారులు పనుల వద్దనే ఉండాలని ఆదేశించారు. విశాఖపట్నం నుంచి వెల్డింగ్, కటింగ్ వంటి భారీ యంత్రాలను తరలించి మరమ్మతు పనులు చేపడుతున్నామన్నారు. సాధ్యమైనం తవరకు అతి త్వరగా నీటి పంపిణీని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఇంజనీర్ (వాటర్‌వర్క్స్) ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి!



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, ప్రధాన కార్యదర్శి జె.కామేష్ కోరారు. ఈ మేరకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. సంక్రాంతి పండుగ వస్తున్నందున కార్మికులకు బట్టలు, నూనె, పాదరక్షకులు పంపిణీ చేయాలని కోరారు. కార్మికులకు ప్రతీ ఆదివారం శెలవు ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా..!

### – కమిషనర్ శ్రీరాములునాయుడు



విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

నగర పరిధిలోని 30వ వార్డు ధర్మపురిలో గత కొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మురుగునీటి కాలువ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని నగరపాలక కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో సుమారు 15ఇళ్లు ఉన్నాయి. అక్కడ ఇళ్లనుండి వచ్చే వాడకం నీరు బయటకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడం వలన ఇళ్ల ముందరే నిలిచిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. దీనిపై పలుమార్లు పత్రికలలో వార్తా కథనాలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉంటున్న స్థానికులు అంతా కలిసి నగరపాలక సంస్థ కమిషనర్‌ను కలిసారు. సమస్యను విన్న ఆయన త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## పేదల కోసం పని చేస్తున్న ప్రభుత్వం

### – ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్




వీరఘట్టం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీలను అమలుచేసి పేదల కోసం ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. బుధవారం వీరఘట్టం మేజర్ పంచాయతీ పరిధిలోని అచ్చెపువలస, బిసీ కాలనీల్లో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నవరత్నాల్లోని ఎన్నో రకాలైన సంక్షేమ పథకాలు పంపిణీ చేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ పి.గౌరమ్మ, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఎపిఎం జి.శివునినాయుడు, ఎపిఓ జి.సత్యం నాయుడు, పిఎసిఎస్ డైరెక్టర్లు బి.లక్ష్మినారాయణ, రంభ శ్రీనివాసరావు, భోగి మాణిక్య చంద్రశేఖర్, చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తెదేపాతోనే గిరిజనాభివృద్ధి : ఇన్‌ఛార్జ్ జయక్రిష్ణ



సీతంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కిల్లాడ, దారపాడు పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన దంజుపాయి, చింత మానుగూడ, అప్పన్నగూడ, జగ్గడుగూడ, బూర్జగూడ, కోసంగి, దబర గ్రామాల్లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. మళ్లీ తెదేపా ప్రభుత్వం వస్తేనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బి.చందర్రావు, మాజీ సర్పంచ్ సొడంగ, స్వామినాయుడు, సుబ్బారావు, మహిళా నాయకురాలు సువర్ణ, మండంగి ప్రకాశం, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని దుర్మరణం



పాలకొండ, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

పాలకొండ పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణ ఎదురుగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీకొని బస్సు వెనుకవైపున ఒరిగిన సంఘనటలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. స్థానిక ఇందిరానగర్ కాలనీకి చెందిన రాజశేఖర్ (21)ఈ ప్రమాదంలో మరణించాడు. ప్రమాదసంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. పాలకొండ పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన రామ్మూర్తి కుమారుడు రాజశేఖర్ ఏలాం జంక్షన్ నుండి కాంప్లెక్స్ వైపు వస్తున్నాడు. ఎదురుగా పట్టణానికి చెందిన దుప్పాడ ప్రవీణ్ వాహనంపై వస్తుండడంతో బస్సును క్రాస్ చేసే ఉద్దేశ్యంలో ఎదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో పక్కవైపుగా వెళ్లున్న ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు వెనుక చక్రాల వైపు రాజశేఖర్ పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైన రాజశేఖర్‌ను వెంటనే 108 వాహన సిబ్బంది స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్ఐ బి.శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ప్రమాద సంఘటనకు సంబంధించి ద్విచక్రవాహణ దారుడు ప్రవీణ్, బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.



# వీరసింహారెడ్డి ..సుగుణ సుందరి

నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ వీరసింహారెడ్డి..గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్ ట్రీట్ అందించబోతూనన్రు. సినిమాను జోరుగా ప్రమోట్ చేస్తున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ రోజురోజుకీ అంచనాలను పెంచుతోంది. వీరసింహారెడ్డి సెకండ్ సింగిల్ సుగుణ సుందరి..ని ఈనెల 15న విడుదల చేయనున్నారు.. ఈ మేరకు ఒలట్లీ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ ప్రకటన చేశారు. పోస్టర్‌లో బాలకృష్ణ యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా కన్పించారు.. శ్రుతిహాసన్ మల్టీ కలర్ డ్రెస్‌లో ఆకట్టుకుంటోంది.. ఈ డ్యూయల్‌లో లీడ్ పెయిర్ అద్భుతమైన డాన్స్ మూమెంట్‌తో అలరించబోతున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.సాయిమాధవ్ బుర్రా డైలాగులుఅందిస్తున్నారు. ఈ చిత్రం లో చివరి పాటను షూట్ చేయటంతో మేకర్స్ త్వరలోనే చిత్రీకరణను పూర్తిచేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. భారీ అంచనాలున్న ఈచిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.

# ఆది పినిశెట్టి హారర్ 'శబ్దం'






ప్రముఖ నటుడు ఆది పినిశెట్టి బుధవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన కొత్తసినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.. కాగా ఆది పినిశెట్టి తనకు బ్లాక్‌బస్టర్ హిట్ మూవీ 'వైశాలి'ని అందించిన దర్శకుడు అరివళగన్ వెంకటాచలంతో చేతులు కలిపారు. ఈచిత్రానికి 'శబ్దం' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు ఈమేరకు ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ రిలీజ్ చేశారు. హారర్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని 7జి ఫిల్మ్స్ , అల్ఫా ఫ్రేమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. థమన్ సంగీతం అందించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి

# క్రైమ్ డ్రామాగా 'జగమే మాయ'

ధన్య బాలకృష్ణన్, తేజ ఐనంపూడి, చైతన్యరావ్, పృధ్వీరాజ్ ప్రధానపాత్రల్లో నటించిన సినిమా జగమే మాయ..ఈ చిత్రాన్ని జ్యాపీ స్టూడియోస్ పతాకంపై ఉదయ్‌కిరణ్ కోటా, విజయ్ శేఖర్ అన్నే నిర్మించారు.. క్రైమ్‌డ్రామా కథతో దర్శకుడు సునీల్ పుప్పాల ఈచిత్రాన్ని తెంపైక్కించారు. ఈచిత్రాన్ని ఈనెల 15 నుంచ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది..



తాజాగా హైదరాబాద్‌లో చిత్ర ప్రీమియర్‌షో ఏర్పాటు చేశారు. ధన్య బాలకృష్ణన్ మాట్లాడుతూ, ఒక చిన్న ఇంట్రెస్టింగ్ ఐడియా మీద వెళ్లే సినిమా అన్నారు.. మనలో ఎవరూ బ్లాక్ అండ్ వైట్ లాంటి వ్యక్తిత్వం కలిగి ఉండటం అందరిలోనూ గ్రే షేడ్స్ ఉంటాయని చెప్పే కథ అన్నారు. దర్శకుడు సునీల్ నాకు కథ చెప్పినపుడు మీ కళ్లతోనే నటించాల్సి ఉంటుందని అన్నారని, ఆ పాత్రలోని ఇంటెన్సిటీ అపుడే అర్థమైందన్నారు.. నేను బాగా నటించానని అనుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో తేజ ఐనంపూడి, సంగీత దర్శకుడు అజయ్ అరసాద, దర్శకుడు సునీల్ ఉప్పాల, చిత్ర నిర్మాతలు తదితరులు మాట్లాడారు.

# అమ్మ,నాన్న పేర్లు కలిసున్న దేవాలయం తారకరామ: బాలకృష్ణ

కాచిగూడలోని తారకరామ థియేటర్ వైభవంగా పున: ప్రారంభమైంది.. నటసింహ నందమూరి బాలకృష్ణ, నారాయణ్ కె.దాస్ నారంగ్, ఆయన కుమారుడు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ దివంగత నందమూరి తారక రామారావుపై ఉన్న అభిమానంతో ఏషియన్ తారకరామ థియేటర్‌లను పునరుద్ధరించారు. బుధవారం ఏషియన్ తారకరామ థియేటర్ పున : ప్రారంభ కార్యక్రమం బాలకృష్ణ, నిర్మాత శిరీష్ చేతులమీదుగా గ్రాండ్‌గా జరిగింది.. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ నా తండ్రి, గురువు, దైవం అన్నారు. ఆ కారణజన్ముడికి ఈ శతజయంతి సందర్భంగా ఆయనకు నా అభినందనలు తెలియజేసుకుం టున్నానని అన్నారు. తారకరామ థియేటర్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. నాన్నగారు ఏదిచేసిన చరిత్రలో నిలిచేలా చేస్తార న్నారు. చిత్ర పరిశ్రమ మద్రాసులో ఉన్నపుడు ఇక్కడ ఎన్టీఆర్ ఎస్టేట్ ప్రారంభించి ఉమ్మడి తెలు రాష్ట్రాల్లో ప్రస్థానం మొదలు పెట్టారన్నారు. ఇక్కడ ఎస్టేట్ కూడ ఒక పర్యాటక కేంద్రంగా ఉండేదన్నారు. అలాగే తారకరామ థియేటర్ కూడ ఉందన్నారు.



అమ్మపేరు నాన్నపేరు కలిసివచ్చేటట్టు కట్టిన దేవాలయం అన్నారు. 1978లో అక్బర్ సలీమ్ అనార్కలీ మూవీతో ఈ థియేటర్ ప్రారంభం జరిగిందన్నారు. 95లో కొన్ని అనివార్య కారణాలతో మళ్లీ ప్రారం భించటం జరిగిందన్నారు. ఇది మూడోసారి అన్నారు. డాన్ సిని మా ఇక్కడ 525 రోజులు ఆడిందన్నారు. నా సినిమాలు కూడ అద్భుతంగా ఆడా



యన్నారు. అందరం కలిసి మంచి సినిమాలను అందించాలని, ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారన్నారు. థియేటర్లలో పొందే అనందం వేరుగా ఉంటుందన్నారు. కార్య క్రమంలో సునీల్ నారంగ్, నందమూరి మోహనకృష్ణ, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, శిరీష్, సదానంద్ గౌడ్, భరత్ నారంగ్, డైరెక్టర్ వైవీఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

vaartha.com

# నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సులో జాన్వీ సందడి






జాన్వీకపూర్.. కుర్రకారు కలలరాణిగా పేరొందింది.. చేసింది 6 సినిమాలే అయితేనేం ఎవ్వరికీ లేనంత క్రేజీను సొంతంచేసుకుందీ భామ.. ఇక ఈవెంట్లలో జాన్వీషో స్టాపర్‌గా ఎపుడూ నిలుస్తూనే ఉంటుంది.. విమర్శలొస్తున్నా. చాలా సార్లు జాన్వీ బోల్డ్‌లుక్‌లో కన్పించేందుకు వెనుకాడదామె.. తాజాగా జాన్వీ నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సు 2022లో పాల్గొని అదరగొట్టింది. నియాన్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో అబ్బురపరిచింది.. ఈ ఈవెంట్‌లో జాన్వీకపూర్ కేంద్ర ఆకర్షణగా నిలిచింది.. ఈ వేడుకల్లో జాన్వీ హద్దులు చెరిపేసి సందడి చేసింది. ఈవెంట్ టైటిల్‌కు తగ్గట్టు ప్రదర్శనలో అదరగొట్టింది.. నైకా వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫల్గుణి నాయర్ సహా పలువురు టాప్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ముంబై జరిగిన్న అత్యున్నత అవార్డుల కార్యక్రమం ఇది. ఇదిలా ఉండగా జాన్వీ సోషల్‌మీడియా క్వీన్‌గా వెలిగిపోతోంది.. లక్షల్లో ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది.. కేవలం ఇన్‌స్టాలో దాదాపు 2.3కోట్ల (20.3 మిలియన్లు) ఫాలోవర్స్‌తో దుమ్మురేపుతోంది.

# మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ 'క్రిస్టి'



మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ హీరో హీరో యిన్లుగా నటించిన చిత్రం క్రిస్టి.. అల్విన్ హెన్రీ దర్శ కత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను పృధ్వీరాజ్, మంజు వారియర్ జయ సూర్య, టోవినో థామస్ జో మాథ్యూ , నవీన్ పౌలీ, సన్నీ, ఉన్నిము కుందన్ తదితరులు తమ సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు స్టార్ రైటర్స్ బెన్‌యమిన్, జి.ఆర్. ఇందుగోస్ ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే అందించారు. రాకీ మౌం టెయిన్ సినిమాస్ బ్యా నర్‌పై సజయ్ సెబాస్టి యన్, కన్నన్ సతీశన్ ఈసినిమాను నిర్మించారు. రొమాంటిక్ ఫీల్‌గుడ్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని తిరువనంతపురంలోని పూవర్, మాల్దీవులు లొకే షన్స్‌లో చిత్రీకరించారు. నిజ ఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందించారు.

# 'వాల్తేరు వీరయ్య' ఈవెంట్ అక్కడేనా..



రానున్న సంక్రాంతికి విడుదల కాబోతున్న భారీ చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య ఒకటి. ఈసినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఈక్రమంలో యూనిట్ ప్రమోషన్స్ వేగం పెంచేస్తోంది.. ఈ సినిమాకు సంబంధించి ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారనే విషయం అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. కాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను వైజాగ్‌లో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా భావిస్తున్నారు. సినిమా బ్యాక్‌డ్రాప్ కూడ అదే కావటంతో అక్కడే బెటర్ అని ఆలోచిస్తున్నారని తెలిసింది.. కాగా హైదరాబాద్‌నుంచి విశాఖకు ఫ్యాన్స్ రావటానికి ప్రత్యేకంగా ఒక ట్రైన్‌ను ఏర్పాటుచేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది..

# ఆది సాయికుమార్ 'టాప్‌గేర్'



వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు ఆది సాయి కుమార్.. ఇపుడు టాప్‌గేర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. కె.శశికాంత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను శ్రీధన లక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య మూవీస్ ఎంటర్ టైన్‌మెంట్స్ సమర్పణలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా తెరకెక్కిస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందేలా రూపొందిస్తున్న ఈసినిమా ప్రస్తుతం చివరి దశ పనుల్లో ఉంది. అందమైన లొకేషన్స్‌లో షూట్ కంప్లీట్ చేశారు. గత కొన్ని రోజులుగా శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి..ఇవి చివరి దశకు చేరుకున్నాయి.. ఈ సినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 18న విడుదల చేస్తన్నారు. మూవీని డిసెంబర్ 30 విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ చేపట్టిన టాప్‌గేర్ మూవీకి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఆది సాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపీ, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు.

# 'ఎస్ 5 నో ఎగ్జిట్' రిలీజ్‌కు రెడీ

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఎస్5 నో ఎగ్జిట్.. భరత్ కోమలపాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్ , షైక్ రెహీమ్, మెల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా ఈసినిమా ఈనెల 30న థియేటర్లలో విడుదల



కానుంది. తాజాగా టీజర్‌ను విడుదల చేశ్రారు. అవినాస్ కాలేజీ విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలోన నాయిక నందితా శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. తనను హారర్ క్వీన్ అని పిలుస్తుంటారనే విషయం మీకు తెలుసు అని, నేను చేసిన సినిమాలు నాకు అలాంటి పేరు తీసుకొచ్చాయన్నారు.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రాన్ని థియేటర్లలో చూడండి అని పేర్కొన్నారు. దర్శకుడు భరత్ కోమలపాటి, సినిమాటోగ్రాఫర్ గరుడవేగ అంజి మాట్లాడారు.

# మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ: సాయేషా



యువహీరో ఆర్య, యువ హీరోయిన్ సాయేషాను వివాహం చేసుకున్న సంగతి విదితమే, వీరిది ప్రేమ వివాహం. ఏడాది క్రితం ఒక పాపకు జన్మనిచ్చారు..అయితే పాపకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాం టి ఫొటోలను విడుదల చేయలేదు. కాగా ఇటీవల పాప మొదటి పుట్టినరోజు సందర్భంగా సాయేషా వారి పాప ఫొటోను సోషల్‌మీడియా ఫ్యాన్‌ఫాలోవర్స్‌కు పరిచయం చేశారు. పాప పేరు ఆరియానా అంటూ మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ అని క్యాప్షన్ పెట్టారామె. ఇలా తొలిసారిగా తన కూతురుఫొటోను అభిమానులతో పంచుకుని సర్‌ప్రైజ్ చేసింది.. ఆరియానా కూడ చాలా క్యూట్‌గా ఉందని కామెంట్లు వస్తున్నాయి.. ఆర్య ప్రస్తుతం తమిళంలోరెండు ప్రాజెక్టులు చేస్తున్నారు. సాయేషా మాత్రం పాపకు జన్మనిచ్చిన తర్వాత మూవీస్‌కు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును ఏర్పాటు చేసిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో తేలుకుంచి రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు. అనంతరం తేలుకుంచిలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్కత నూకయ్యరెడ్డి, ఆశి పురుషోత్తం, ప్రేమ్‌కుమార్, ఉప్పాడ రాజారెడ్డి, ఆర్.చిట్టిబాబు, బీన ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మున్సిపల్ ఆస్తిపన్ను బకాయి వసూళ్లు మందకొడిగా ఉన్నాయని వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. కమిషనర్ ఎన్.రమేష్ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది,సచివాలయం వార్డు అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖాళీ స్థలం పన్ను, కొళాయి పన్నులు వసూలు చేయాలని, ఫిబ్రవరి నెలాఖరునాటికి 90 శాతం పూర్తి చేయాలని కోరారు. రూ.3.68 కోట్లకు గాను రూ.2.64 కోట్లు బకాయిలున్నాయని, ఖాళీ స్థలం పన్ను రూ.1.28 కోట్లుకు గాను రూ.1.25 కోట్లు బకాయిలు ఉన్నాయని, కొళాయిపన్ను సర్‌చార్జ్ రూ.45.13 లక్షలకు గాను రూ.40.28లక్షలు బకాయిలు ఉన్నాయని చెప్పారు. ప్రతివారం లక్ష్యాలు నిర్దేశించుకుని వసూలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ హరిమోహన్, ఆర్ఐ అమర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రొబిన్‌కుమార్ పాడి అన్నారు. యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రొజెక్ట్‌మేనేజర్ ఎం.మాధవరావు, అధ్యాపకులు పాండవ సంతోష్‌కుమార్, బృందావనం, దుర్యోధన, లోకేష్, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



హౌసింగ్ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన లొద్దపుట్టి సచివాలయాన్ని పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీని పరిశీలించారు. లోతట్టు ప్రాంతంలో జగనన్న కాలనీ స్థలాలు కేటాయించడంతో ఎవరూ ఇళ్లు కట్టేందుకు ముందుకు రావడం లేదని వేరే చోట స్థలం గుర్తించాలని పలుమార్లు చెప్పినప్పటికి అధికారులునిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం చెందారు. ఇటీవల ఈ విషయాన్ని పలాస ఆర్‌డిఓ పి.సీతారామ్మూర్తి కూడా హౌసింగ్ అధికారులను ఆదేశించినప్పటికి నిర్లక్ష్యంగా ఉండడంపై డిఈ కె.రామకృష్ణ, ఎఇ రెయ్యి దిలీప్‌కుమార్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఒకానొక దశలో సస్పెండ్ చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రత్తకన్న జగనన్న కాలనీ స్థలాన్ని పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈసేవ నందు గల సచివాలయాలను తనిఖీ చేశారు. ప్రతి ధరఖాస్తును పరిష్కరించాలని ఆదేశించారు. జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, విఆర్వో రాజారెడ్డిలు కలెక్టర్‌ను కలిసి నూతన తహశీల్దార్ కార్యాలయ భవనం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈదుపురం, బూర్జపాడు, డొంకూరు, దర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వంట శాలలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు తీసుకు వెళ్లారు. మణికంఠ థియేటర్ వెనుక గల స్థలం వివాదంలో ఉండడంతో జగనన్న కాలనీ లబ్ధిదారులకు వేరే చోట స్థలం గుర్తించాలని కోరారు. ఎఐఐబి ప్రాజెక్టు కింద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం స్థలం కేటాయించాలని కోరారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యుల నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రత్తకన్నకు వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లీనిక్ మంజూరు చేయాలని వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కోరగా బెల్లుపడ, పురుషోత్తపురం క్లీనిక్‌లు పూర్తయిన తర్వాత కొత్తవి ప్రతిపాదనలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, సుగ్గు ప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డెపుపేట శివాలయం నిర్మాణానికి లోల్ల రాజేష్ వితరణ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండలం మండపల్లి పంచాయతీ బుడ్డెపుపేట శివాలయం నిర్మాణానికి నియోజకవర్గ జనసేన నాయకులు లోల్ల రాజేష్ ఆర్థిక సాయం అందజేశారు. 10వేల రూపాయల నగదును విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొండాడ మహేష్, తులసీదాస్ పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి బెల్లుపడ కబ్జా సమస్య

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



ఇచ్ఛాపురంలో మంగళవారం పర్యటించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాఠకర్ దృష్టికి బెల్లుపడ కబ్జా సమస్యను తీసుకు వెళ్లారు. అచ్చెంపేటలో పార్కు కోసం కేటాయించిన స్థలం కబ్జాకు గురైనట్లు గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెల్సిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుదారులు మరోసారి ఫిర్యాదుచేసి సమస్య వివరించారు. లోపింటి ఖగపతి, బడియా దొరబాబురెడ్డి, తదితరులు ఫిర్యాదుచేయడంతో వెంటనే పరిశీలనచేసి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.



## 21వ వార్డులో 'క్లాప్'

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడు రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తడిచెత్త, పొడిచెత్తపై వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ అవగాహన కల్పించారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,ఆర్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బందితోర్యాలీ నిర్వహించారు.షరాబువీధిలో కరెంటు వైర్లు కిందికి వేలాడుతుండడంతో విద్యుత్‌శాఖ సిబ్బందితో మరమ్మతులు చేయించారు. హోం కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించారు. 6వ వార్డులో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపతి కోటేశ్వరరెడ్డి వార్డు సచివాలయం అడ్మిన్ షేక్ దీనత్, ఆర్‌పిలు, వాలంటీర్లుతో తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన కల్పించారు.

## లోకరక్షకుడు యేసు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

లోకరక్షకుడు యేసుక్రీస్తు అని విశాఖపట్నం ఆర్వెస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.జెస్సీ రత్నకుమార్ అన్నారు. స్థానిక గ్యాస్ ఏజెన్సీ సమీపంలో టౌన్ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఇచ్ఛాపురం కవిటి మండలాల పాస్టర్ ఫెలోషిప్ మరియు సంఘ స్థాపరుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఎంపిపి బోర పుష్ప, జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు డిఎస్‌విఎస్ కుమార్, ఆంధ్రా బాపిస్టు చర్చ్ అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు ప్రతి విజయ్‌కుమార్, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, డి.ఏలియా, ఎ.సుందరరాజు, మాచర్ల సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ

**మందస, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలో దన్నపూరు పంచాయతీ పరిధిలో గల మొగలుపాడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త దున్న బాబూరావుని ప్రముఖ విద్యావేత్త, మత్స్యకార నాయకులు, పలాస నియోజకవర్గపు తెలుగుదేశం నాయకులు జుత్తు తాతారావు బాబూరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల్ని కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. మండలంలో విస్తృత పర్యటన చేస్తున్న తాతారావుకు మత్స్యకార నాయకులు అభినందనలు తెలిపారు. తాతారావుతో పాటు శ్రీనివాసరావు, జెటిఆర్ యువసేన సభ్యులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## లండన్ యూనివర్శిటీ పీజీ పట్టా పొందిన ఎమ్మెల్యే తనయుడు

**కొత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి తనయుడు రెడ్డి క్షంశ్రీకృష్ణ లండన్ మాంచెస్టర్ యూనివర్శిటీ నుంచి మెడిసిన్ అండ్ హెల్త్ విభాగం మెడికల్ మైక్రో బయాలజీ కోర్సులో ఫ్యాకల్టీ ఆఫ్ బయాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి ద్వితీయ పుత్రుడు రెడ్డి ఓంశ్రీకృష్ణకు పాతపట్నం నియోజకవర్గ యావన్మంది ప్రజానీకం అలాగే పలువురు వైకాపా నేతల నుంచి హార్థిక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నట్లు కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తెలిపారు.

## ఆప్సా ఆధ్వర్యంలో రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

**నరసన్నపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఆప్సా) వారి ఆధ్వర్యంలో ప్రపంచం నేటి గణిత మేధావులలో ఒకరైన మన దేశానికి చెందిన శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో గణిత ప్రతిభా పరీక్షను పాఠశాల స్థాయిలో తేదీ 15వ తేదీ గురువారం నిర్వహించనున్నట్లు నరసన్నపేట ఆప్సా కార్యవర్గ సభ్యులు ఈగల వేణుగోపాలరావు, ఇప్పిలి రవికుమార్‌లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇవ్వనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు తెలియజేశారు. తదుపరి నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలియజేశారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్

**సోంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



సోంపేట మండలం జింకిభద్ర గ్రామ సచివాలయ పరిధిలో 20లక్షలు నిధులతో మూడు సామాజిక భవనాలు మరియు ఎంపియుపి పాఠశాలకు కళావేదిక మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయ సాయిరాజ్. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఓటిఎస్ లబ్ధిదారులకు సంపూర్ణ గృహహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు మరియు జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, వార్డు మెంబర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సిఎఫ్‌లు, ఆశా వర్కర్లు, అగ్నికుల క్షత్రియ పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. పేట 1:

## మంజూరైన 3700 ఇళ్లు ఎక్కడంటూ 'కలమట' సూటి ప్రశ్న

**కొత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



అబద్దాలు ఆడటంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మించిపోయిన ఘనత స్థానిక ఎమ్మెల్యే రెడ్డమ్మదేనని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. బుధవారం మాతల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా 2019-22 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా సుమారు 97లక్షల ఇళ్లు పూర్తి చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యల్పంగా కేవలం 5 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని స్వయంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రే ప్రకటించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్రంలో గల పేదలకు 30లక్షల ఇళ్లు కట్టిస్తామని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి నేటి వరకు రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేని పరిస్థితి నెలకొనడం విచారకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి మించిన అబద్దాలు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆడుతూ పాతపట్నం నియోజకవర్గానికి సుమారు 3700 ఇల్లు మంజూరయ్యాయని చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. పాతపట్నం నియోజకవర్గానికి మంజూరైన ఇల్లు ఏ గ్రామంలో ఎవరెవరికి మంజూరు చేశారో చెప్పే ధైర్యం రెడ్డమ్మకి ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. పాతపట్నం నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైన వాళ్లు. వారిని మోసం చేస్తున్న నీకు ఢిల్లీ వెళ్లేంత వరకు తరిమేస్తారన్నారని ఎద్దేవా చేశారు. మీడియా సమావేశంలో ఎల్ఎన్‌పేట మండల ప్రధాన కార్యదర్శి కొమరాపు చిరంజీవి ఉన్నారు.

## ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి అప్పలరాజు

**పలాస, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



గుంటూరు జిల్లా నిడబ్రోలులో ఏరియా వెటర్నరీ హాస్పిటల్ రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ అంబులెన్స్‌ను మంత్రి అప్పలరాజు ప్రారంభించారు. మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, పశుసంవర్ధక శాఖ జెడి, మండల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పి నుంచి నూతన స్మార్ట్ ట్యాంక్ ప్రింటర్లు

**అరసవిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

హెచ్‌పి ఇండియా నేడు నూతన శ్రేణి స్మార్ట్ ట్యాంక్ ప్రింటర్స్‌ను విడుదల చేసింది. గృహ వినియోగదారులు, చిరు, సూక్ష్మ వ్యాపారుల రోజువారీ ప్రింటింగ్ అవసరాలను తీర్చేందుకు దీనిని తీర్చిదిద్దారు. నేటి హైబ్రిడ్ ప్రపంచంలో భారతదేశంలో గృహ, చిరు వ్యాపారాలు తమ డిజిటల్ పరివర్తన కోసం సాంకేతికతపై ఆధారపడుతున్నాయి. అవి అత్యంత అందుబాటులోని, అతి సులభంగా వినియోగించతగిన మరియు స్మార్ట్ ప్రింటింగ్ పరిష్కారాల కోసం చూస్తున్నాయి. ఔత్సాహిక వ్యాపారవేత్తలు మరియు వ్యాపార సంస్థలకు మద్ధతు అందించేందుకు, హెచ్‌పి స్మార్ట్ ట్యాంక్ మెరుగైన వినియోగదారుల అనుభవాలను అత్యంత సహజ సిద్ధమైన, సౌకర్యవంతమైన సెటప్, స్మార్ట్ ఫీచర్లు, సెల్ఫ్ హీలింగ్ వైఫై, అత్యుత్తమ కనెక్టివిటి అందిస్తుంది. హెచ్‌పి యొక్క నూతన ఇంక్ ట్యాంక్ ప్రింటర్లు ముందుగానే ఫిల్ చేయబడిన ఇంక్ సరఫరాతో 18వేల బ్లాక్ పేజీలు లేదా 6వేల కలర్ పేజీలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రింట్ చేసుకోవచ్చు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు భారతీయ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన వృద్ధి చోదకాలు. భారతదేశపు జీడిపికి దాదాపు 30శాతం ఇవి తోడ్పాటునందిస్తున్నాయి.




## బైక్ ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

**పాతపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

పాతపట్నం ప్రశాంత్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఏరుకోల వెంకటరమణ ఉపాధ్యాయుడు టెక్కలిలో పని చేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా బుధవారం ఉదయం పాతపట్నం మండలం సింగపురం జంక్షన్ వద్ద పాతపట్నం టెక్కలి రోడ్డు నందు కోత మిషన్ వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి తాను డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడడంతో రక్తసిక్తమైన గాయాలు కావడంతో వైద్యం నిమిత్తం పాతపట్నం కమ్యూనిటీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఆయన భార్య కవిత, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా, దీనిపై ఎస్సై కామేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న వైద్యులు సేవ పరీక్షలు జరిపారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకి అప్పజెప్పినట్లు ఎస్సై కామేశ్వరరావు తెలిపారు.

## పంట మార్పిడితో రైతులకు మేలు


**బూర్జ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



పంట మార్పిడితో రైతులు ఆర్థికంగా ఎదగడంతో పాటు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైఎస్సార్ ఉద్యానవన శాఖ అధికారి బి.వి.కె.భగవాన్ అన్నారు. బుధవారం పెద్దపేట వైఎస్సార్ ఉద్యానవనంలో రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జను ఒక ఏడాది పాటు దత్తత తీసుకుని పంటలు పండించడంలో బంగారు బూర్జగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తారతరాలుగా ఒక్క వరి పంట పండించడం వలన పంటలకు తెగుళ్లు రావడం, భూమి సారవంతం కోల్పోవడం జరుగుతుందన్నారు. కొబ్బరి, జీడి, మామిడి కాయగూరలు వంటి పంటలు వేయాలని సూచించారు. ఈ ప్రాంతంలో సాగునీరు పుష్కలంగా ఉందని పంట మార్పిడి చేయడం వలన ఉద్యానవన పంటల ద్వారా ఎకరాకు ఏడాదికి లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బేజిపూరపు రామారావు, ఎంపిపి ప్రతినిధి కర్నేని నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. జగనన్న పాలనలో రైతులను రాజుని చేయాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాలను అందిస్తున్నారన్నారు. ఎంపిడిఓ కె.కిరణ్‌కుమార్, ఎఓ రాజేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చేతుల మీదుగా రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ

**కొత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం గురండి పంచాయతీ పరిధిలోని శోభనాపురం రెవెన్యూలో జగనన్న భూహక్కు భూరక్ష సర్వే అనంతరం బుధవారం గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు చేతుల మీదుగా పలువురు రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్వో తోట సత్యన్నారాయణ, శంకరరావు, సర్పంచ్, సింహాద్రినాయుడు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పెర్నాడ్ రికార్డ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా పాల్ రాబర్ట్ బౌహియర్

**బలగ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**


పెర్నాడ్ రికార్డ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా పాల్ రాబర్ట్ బౌహియర్‌ను నియమించడం 1 జనవరి 2023 నుంచి అమలులోకి వస్తుంది. వారి కొత్త ఉద్యోగంలో పాల్ రాబర్ట్ పెర్నోడ్ రికార్డ్ ఆసియా చైర్మన్ మరియు సిఇఓ ఫిలిప్ గ్వెట్టాట్కు రిపోర్ట్ చేస్తారు. పెర్నోడ్ రికార్డ్ ఆసియా ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యులు. పెర్నోడ్ రికార్డ్ ఇండియా వ్యాపార వ్యూహాన్ని పరివర్తన చెందించడం వేగవంతం చేయడం, సంస్థ వ్యక్తులను అభివృద్ధి చేయడం స్థిరమైన లాభదాయకమైన వ్యాపార వృద్ధికి కొత్త అవకాశాలను కనుగొనడంలో పాల్ రాబర్ట్ బాధ్యత వహిస్తారు.ఈ నియమకాన్ని ప్రకటించిన పెర్నోడ్ రికార్డ్ ఆసియా చైర్మన్ ఫిలిప్ గ్వెట్టాట్ మాట్లాడుతూ పాల్ రాబర్ట్‌ను పెర్నోడ్ రికార్డ్ ఇండియాకు స్వాగతం పలకడం నాకు సంతోషంగా ఉంది. పాల్ రాబర్ట్ నాయకత్వంలో మా పరివర్తన ఎజెండాకు అనుగుణంగా ప్రీమియమైజేషన్, ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మరియు సస్టైనబిలిటీ, రెస్పాన్సిబిలిటీపై మా దృష్టి మరింత వేగవంతం అవుతుందని నేను విశ్వసిస్తున్నాను అన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years




## గ్రామీణ ప్రాంతంలో మౌళిక వసతులు కల్పనకు చర్యలు

**ఆమదాలవలస, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌళిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఏపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం పొందూరు మండలం ఎరుకులపేట గ్రామంలో రూ.35 లక్షల రూపాయలతో, నరసాపురం గ్రామంలో 55లక్షల రూపాయల అంచనాలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రోడ్డు కనెక్టివిటీ మెరుగుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మండలంలో 29 పంచాయతీల్లోనూ ప్రతి గ్రామం సర్వాంగ సుందరంగా రూపు దిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని ఏపి శాసనసభాపతి అన్నారు. గడచిన మూడున్నరేళ్లుగా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపునేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. మూడేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటిసి లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, వైస్ ఎంపిపి వండాన వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడన సునీల్,పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు గుడ్ల మోహన్, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.




## ప్రజావ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తనను కలిసిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా మండలంలోని విశ్వనాథపురం పంచాయతీ దువ్వారపుపేట గ్రామానికి చెందిన టీడీపీ ఎస్‌సి విభాగం మండల ప్రతినిధి దువ్వారపు సింహాచలం ఎస్‌సిలకు సంబందించిన పలు సమస్యలను ఆయనకు వివరించారు. అలాగే టెక్కలి మండలం, సంతబొమ్మాళి మండలం, కొటబొమ్మాళి, నరసన్నపేట మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

## భూరీసర్వే ద్వారా రైతులకు మేలు


**కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



భూరీసర్వే ద్వారా రైతులకు మేలని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. బుధవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా భూరీసర్వేను డ్రోన్ ద్వారా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందుతాయన్నారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్‌వారు భూసర్వే నిర్వహించారని, ఇప్పుడు వైఎస్సార్ ప్రభుత్వంలో భూరీసర్వే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ ఆర్.యోగేశ్వరరావు, ఎంపిటిసి కమ్మకట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, ఇర్రి చిరంజీవి, తంగుడు మురళి, మండల సర్వేయర్, విఆర్వోలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఆప్సా ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజచార్యుల జయంతి


**మెళియాపుట్టి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం సభ్యులచే శ్రీనివాస రామానుజాచార్యుల జయంతోత్సవాలు సందర్భంగా 6 నుంచి 10వ తరగతి వరకు పోటీ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం మూడు స్థాయిలలో ఈ పోటీ పరీక్షలు ఉంటాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాస్థాయిలో సుమారు 100కు పైగా పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు. అలాగే పాతపట్నం నియోజకవర్గస్థాయిలో సుమారు 13 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు. మొదటి దశ పాఠశాల స్థాయిలో ఈ నెల 15న మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఆప్సా స్టేట్ సెక్రటరీ ఎం.జనార్ధనరావు, జిల్లా అధ్యక్షులు ఆర్.పాపారావు, మిగిలిన కార్యవర్గ సభ్యులు పటిష్టంగా నిర్వహిస్తున్నారు.

## జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి


**కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికి పనులు కల్పించాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు కోరారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది,సర్పంచ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులు రెండు పూటలా తప్పనిసరిగా పని చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం పని చేస్తే 250 రూపాయల వరకు దినసరి వేతనం అందుతుందని ఆయన తెలిపారు. క్షేత్రసహాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలతోను సమన్వయం చేసుకుని గ్రామాభివృద్ధికి ముఖ్య పనులు గుర్తించి పనులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సులో మండల ఉపాధ్యక్షురాలు దుక్క రోజారాణి, ఎపిడి మురళీకృష్ణ, ఇంజనీరింగ్ అధికారి జి.హరిప్రసాద్, ఎపిఓ అరుణకుమార్, సర్పంచ్‌లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు

**పాతపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



పాతపట్నం మండలంలో జాతీయ రహదారి, ఆర్‌అండ్‌బి రహదారుల సరిహద్దుల్లో ఉన్న ఆయా పంచాయతీల టర్నింగ్ పాయింట్‌లో స్పీడ్ బ్రేకర్లును, జీబ్రా క్రాసింగ్‌లను, స్టాపర్లును స్థానిక ఎస్సై ఎస్.కామేశ్వరరావు, మహిళ కానిస్టేబుల్, పోలీస్‌సిబ్బందితో మండలంలో అనేక చోట్ల ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆయా సచివాలయాల కార్యాలయాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, ప్రజలతో మమేకమై ప్రమాదాల నివారణకు చైతన్య సదస్సులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమావళి నిబంధనలు గూర్చి వివరిస్తూ కలియ తిరిగారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు చైతన్య సదస్సులతో పాటు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంలో జిల్లాలోనే పాతపట్నం మండలం ముందంజలో ఉంది. జిల్లా ఎస్‌పి జిఆర్ రాధిక, ఎస్సై కామేశ్వరరావును అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. దీనికి సిఐ వినోద్‌బాబు ఎస్సైను అభినందించారు.

## పొలంబడి ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానం

**పాతపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**



పొలంబడి ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానానికి ఎంతగానో మేలు చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ అన్నారు. మండలం సింగుపురం గ్రామంలో మంగళవారం డోల జగన్నాయకులు అనే రైతు పొలంలో పొలంబడి నిర్వహించారు. పొలంబడి ద్వారా రైతు వ్యవసాయ విధానంలో తనకు తాను ప్రకృతి వ్యవసాయ విధానాన్ని నిర్వహించుకునే అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని అందించారు. ప్రతి రైతు ఒక శాస్త్రవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకుంటానని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలు పాటు ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా చేయడం ద్వారా ఇటువంటి దిగుబడి సాగిస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో ఉండే 25 మంది లీడ్ ఫార్మర్స్ హాజరయ్యారు.


ప్రభాత వార్త

# రిపోర్టర్లు కావలెను

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు— స్థానికంగా నివాసం— ఇంటర్ లేదా డిగ్రీ

శ్రీకాకుళం క్రైమ్,(శ్రీకాకుళం స్టాఫ్‌రిపోర్టర్),రాజాం, పొందూరు, జి. సిగడం, ఎచెర్ల,భామిని వజ్రపు కొత్తూరు, నందిగామ, పోలాకి , రిపోర్టర్లు కావలెను సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు :9848306312,9848997281

# ప్రాణమిత్రులు ఇప్పుడు ప్రత్యర్థులు

## ఫిఫా టోర్నీలో ఎంబాపే, హకీమీలే అట్రాక్షన్



**దోహా:** ఖతార్ వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో బుధవారం మొరాకో, ఫ్రాన్స్ మధ్య రెండో సెమీఫైనల్ జరుగుతోం ది. గెలిచిన జట్టు అర్జంటీనాతో జరిగే ఫైనల్‌లో పాల్గొంటుంది. మ్యాచ్‌సంగతి అలాఉంచితే ఫ్రాన్స్ సూపర్‌స్టార్ కైలియన్ ఎం బాపే, మొరాకో డిఫెండర్‌అష్రాఫ్ హకీమీలు ప్రాణస్నేహితులు. ప్రస్తుతం ప్యారిస్ సెయింట్ జర్మెన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు నెలన్నవ్యవధిలో పుట్టారు. దేశాలు వేరయినా ఇద్దరిమనసులు ఒకటే. ఎంబాపే గోల్‌కొడితే అష్రాఫ్ హకీమి సెలబ్రేట్‌చేస్తాడు. అలాగే హచీమీ గోల్‌కొడితే ఎంబాపే సంబరాలుచేస్తాడు. హాలిడే టూర్‌వెళితే ఇద్దరు కలిసే వెళతారు. ఈ ప్రాణస్నేహితులు ఇపుడు దేశంకోసం ప్రత్యర్థులుగా మారారు. ఫ్రాన్స్‌తరపున ఎంబాపే, మొరాకో తరపున హకీమిలు ఎదురుపడుతున్నారు. ఈటోర్నీలో ఇప్పటికే ఐదు గోల్స్‌చేసిన ఎంబాపే మరిన్న గోల్స్‌చేస్తానంటున్నాడు.



# క్రోయేషియాపై గెలుపు

## ఫైనల్స్‌కు దూసుకువచ్చిన మెస్సీ అర్జంటీనా జట్టు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్ టోర్నీలో సూపర్‌స్టార్ లియోనల్ మెస్సీ తన జట్టును ఫైనల్స్‌కు చేర్చాడు. క్రోయేషియాతో జరిగిన ఈమ్యాచ్‌లో ప్రత్యర్థి డిఫెన్స్‌ను చాకచక్యంగా విచ్ఛిన్నంచేసిన మెస్సీ సూపర్ ఆటతీరుచూపించాడు. అంతకు ముందు క్వార్టర్‌ఫైనల్స్‌లో ఫేవరేట్ బ్రెజిల్‌నూ డించి వచ్చిన క్రోయేషియా పెనాల్టీ షూటౌట్‌ద్వారా ఆమ్యాచ్‌నెగ్గింది. అదే ఊపులో అర్జంటీనాను కూడ ఆ ఓడించి మరో సంచలనం నమోదుచేయాలనిభావించింది. చాలా కాలిక్యులేటెడ్‌గా ఆడిన మెస్సీ క్రోయేషియా ఆశలపై నీళ్లుచల్లాడు. అర్జంటీనాకు కూడా క్వార్టర్‌ఫైనల్స్‌లో కొంత ఇబ్బంది ఎదురైంది. అయితే పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను 4:3 తేడాతో ఓడించి అర్జంటీనా సెమీస్‌కు చేరింది. ఈ మ్యాచ్ ప్రారంభంనుంచి మిడ్‌ఫీల్డ్‌ను క్రోయేషియా కంట్రోల్‌చేసింది. అద్భుతమైన డిఫెన్స్‌తో అర్జంటీనాకు గోల్‌చేసే అవకాశమే ఇవ్వలేదు. అయితే బాక్స్‌లో అర్జంటీనా ప్లేయర్ లూకా అల్వారెజ్ కిందపడటంతో జట్టుకు పెనాల్టీ కిక్‌దొరికింది. వెంటనే అందిపుచ్చుకున్న లియోనల్ మెస్సీ స్ఫూర్తితో గోల్‌చేసాడు. తర్వాత మరో ఐదునిమిషాల్లోనే అల్వారెజ్‌మరోసారి క్రోయేషియా డిఫెన్స్‌ను చిత్తుచేస్తూ తొలిగోల్‌చేసాడు. తొలి అర్థభాగంలో అర్జంటీనా 2:0తో పైచేయిగా ఉంది. సెకండాఫ్‌లో అయినా అర్జంటీనాను అడ్డుకుని గోల్‌చేయాలని క్రోయేషియా చేసినప్రయత్నాలు ఫలించలేదు. అద్భుత టెక్నిక్‌తో క్రోయేషియా ఫుట్‌బాలర్ల మతులు పోగొట్టిన మెస్సీ బంతిని మరోసారి అల్వారెజ్‌కు పంపించాడు. సులువుగా గోల్‌చేయడంతో 3:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత క్రోయేషియాకు ఛాన్స్‌రాకపోవడంతో అర్జంటీనా 3:0తో గెలిచింది. ఫైనల్‌కు దూసుకువచ్చింది.




# ఫస్ట్ టెస్ట్ ఫస్ట్‌డే!

## టీమిండియా 278/ 6

**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పోరాడుతోంది. ఫస్ట్‌డే ఆట ముగిసేసమయానికి టీమిండియా ఆరువికెట్లు నష్టపోయి 278 పరుగులుచేసింది. పుజారా 203 బంతుల్లో 90 పరుగులుచేసాడు. 11 ఫోర్లు చేసినా సెంచరీ మిస్ అయ్యాడు.శ్రేయస్ అయ్యర్ 169 బంతుల్లో 82 పరుగులుచేసి పదిఫోర్లుతో నాటౌట్‌గా నిలిచాడు. సెంచరీ దిశగా ఉన్నాడు. చివరిలో పుజారా, అక్షర్‌పటేల్ వికెట్లు స్వల్ప విరామంలోనే భారత్ కోల్పోయింది. దీనితో మ్యాచ్ ప్రస్తుతం మంచి ఆసక్తికరంగా మారింది. రెండోరోజు టీమిండియా ఆశలన్నీ శ్రేయస్ అయ్యర్‌పూనే ఉన్నాయి. బంగ్లా బౌలర్లలో తైజూల్ ఇస్లామ్ మూడు వికెట్లు తీస్తేమహ్మద్ హసన్ మిరాజ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఖలీద్ అహ్మద్ ఒకవికెట్‌తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తొలిసెషన్‌లో ఏకంగా మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. అయితే లంచ్ విరామం తర్వాత భారత్‌కోలుకుంది. రిషబ్‌పంత్ 45 బంతుల్లో 46 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు రెండు సిక్సర్లు చేసాడు. వన్డే తరహా బ్యాటింగ్‌చూపించాడు. కీలకసమయంలో పెవిలియన్‌కు చేరాడు. దీనితో 112 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. శ్రేయస్ అయ్యర్,పుజారాలు ఇద్దరూ ఐదో వికెట్‌కు 149 పరుగుల కీలకభాగస్వామ్యంతో టీమిండియా ఇన్నింగ్స్ నిలిచింది. అంతకుముందు కెప్టెన్ కెఎల్‌రాహుల్ 54 బంతుల్లో 22 పరుగులుచేసాడు. శుభమన్‌గిల్ 40 బంతుల్లో 20 పరుగులుచేసి తొలివికెట్‌కు 41పరుగులుజోడించారు. అక్కడినుంచి భారత్ వెనువెంటనే మూడు వికెట్లు నష్టపోయింది.స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ గిల్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే రాహుల్ వికెట్లమీదకు బంతిని ఆడుకుని బౌల్డ్ అయ్యాడు. మూడో వన్డేలో సెంచరీచేసిన కోహ్లీ ఒకటి, తైజుల్ ఇస్లామ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఒకదశలో 41/0గా ఉన్న భారత్‌కేవలం ఏడుపరుగుల వ్యవధిలో మూడు కీలక వికెట్లను నష్టపోయింది. లంచ్ విరామానికి భారత్‌మూడు వికెట్లకు 85 పరుగులతోనిలిచింది. తర్వాత బ్యాటింగ్‌కొనసాగించిన భారత్ దూకుడు చూపించింది. రిషబ్‌పంత్ వేగంగా పరుగులుచేసాడు. బంగ్లాదేశ్ బౌలింగ్‌ను చెల్లాచెదురుచేసాడు. మెదీ హసన్‌మిరాజ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌బాదిన ఆతడు అదే ఓవర్‌లో మరో భారీషాట్‌కు యత్నించి బంతిని వికెట్లమీదుకు ఆడుకున్నాడు. దాంతో పంత్ పుజారాల 64 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో శ్రేయస్ అయ్యర్, పుజారాలు జట్టుబాధ్యత తీసుకున్నారు. ఆచితూచి ఆడుతూనే వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. టీ విరామానికి మరో వికెట్‌పడకుండా చూసుకున్నాడు. ఆ తర్వాత తమ భాగస్వామ్యంతో టీమిండియాను మంచి స్థితిలో నిలిపారు. అయితే చివరిలో పుజారా, అక్షర్ ఔట్ అవడంతో టీమిండియా ఆరువికెట్లు కోల్పోయి వెనుకబడింది.

# తండ్రికి తగ్గ తనయుడు అర్జున్

## రంజీమ్యాచ్‌లో అరంగేట్రంలోనే సెంచరీ



**పనాజి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించాడు. రంజీట్రోఫీలోభాగంగా బుధవారం రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ సెంచరీ బాదేసాడు. గోవాతరపున బరిలోకి దిగిన అర్జున్ నైట్ వాచ్‌మెన్‌గా బ్యాటింగ్‌కు దిగి సెంచరీ బాదాడు. దీనితో గోవా భారీ స్కోరు దిశగా దూసుకువెళ్లింది. గతంలో సచిన్‌కూడా తన తొలిరంజీ మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టాడు. 1988 రంజీట్రోఫీలోకి కేవలం 15 ఏళ్ల వయసులో అరంగేట్రంచేసిన సచిన్ మొదటిసెంచరీని చేసాడు. ఏడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ 15 బంతుల్లో నాలుగు పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు. రెండోరోజుమాత్రం తన సత్తా చూపించాడు. 207 బంతుల్లో 16 ఫోర్లు, రెండు సిక్సులసాయంతో 120 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. మరో బాటర్ సుయాంశ్‌ప్రభుదేశాయ్ 212తో కలిసి అర్జున్ గోవా ఇన్నింగ్స్‌ను నిలిపాడు. ఇద్దరూ కలిసి ఆరోవికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. దీనితో గోవాజట్టు ఆటముగిసేసమయానికి 493/8గా భారీస్కోరుచేసింది. 2018 శ్రీలంక పర్యటనలోభాగంగా అండర్19 క్రికెట్‌లో అరంగేట్రంచేసిన అర్జున్‌ప్రపంచకప్ జట్టులోమాత్రం ఆడలేకపోయాడు. భారత టి20 లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ కొనుగోలుచేసిన తర్వాత ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడలేదు. ఈ విషయమై హెడ్‌కోచ్ మహేల జయవర్ధనే స్పందిస్తూ ఆటపరంగా ఆతడింకా కొన్ని అంశాల్లో మెరుగుపడాలని అన్నాడు. ఇటీవల ఆజట్టునుంచి ఎన్ఒసి పొంది ప్రస్తుతం గోవాజట్టులోకి మారిపోయాడు.



# ఫిఫా టోర్నీలో ఫ్రాన్స్‌కుభారీ షాక్

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ 2022లో భాగంగా ఫ్రాన్స్ మొరాకోజట్లమధ్య రెండోసెమీఫైనల్ మ్యాచ్‌జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కుముందు డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టుకు చెందిన ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అనారోగ్యం బారినపడినట్లు పుకార్లు వెలువడ్డాయి. స్టార్టర్లు డయోట్ ఉపమెకనో, ఆడ్రెయిన్‌రేబియట్‌లు అనారోగ్యం కారణంగా ఈరోజు ప్రాక్టీస్‌కు హాజరుకాలేదని తెలుస్తోంది. దీనితో ఇద్దరూ మొరాకోతో జరిగే సెమీస్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండేది అనుమానమేనని సమాచారం. పై పేర్కొన్న ఇద్దరిలో డయోట్ ఉపమెకనో సోమవారంకూడా ప్రాక్టీస్‌కు రాలేదు. తీవ్రమైన అనారోగ్యం బారినపడ్డారని తెలుస్తోంది. ఉపమెకనో, రేబియట్ సెమీస్‌కు అందుబాటులో ఉండకపోవడం ఫ్రాన్స్ విజయావకాశాలను దెబ్బతీస్తుందని అంచనా. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రేబియట్ ఒకగోల్‌సాధించి మరోగోల్‌చేసేందుకు సహకరించగా ఉపమెకనో ఖాతా ఇంకా తెరవలేదు. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్ క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌పై 2:1 గోల్స్‌తేడాతో గెలుపొందిసెమీస్‌కు చేరింద.ఇ మొరాకో పటిష్టమైన పోర్చుగల్‌పై సంచలన విజయం సాధించి ఫైనల్‌ఫోర్‌కు అర్హత సాధించింది. ఏమాత్రం అంచనాలులేకుండాప్రపంచకప్‌బరిలోకి దిగిన మొరాకో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్‌లాంటి హేమాహేమీలకు షాక్ ఇచ్చింది. హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఫ్రాన్స్ ఆటతీరు మెరుగుపరుచుకుంది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్‌లో హాట్‌ఫేవరేటల్లలో ఒకటైన అర్జంటీనా, క్రోయేషియాపై 3:0 గోల్స్‌తేడాతో గెలుపొంది ఫైనల్ బెర్త్ ఖరారుచేసింది. ఫ్రాన్స్ మొరాకో మ్యాచ్‌లో విజేత ఈనెల 18న జరిగే ఫైనల్‌లో అర్జంటీనాతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# వాణిజ్యం

# 21 నెలల కనిష్టానికి టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం దిగి వచ్చింది. 21 నెలల కనిష్టానికి చేరి నవంబర్ నెలలో ఇది 5.85 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాలు, చమురు, తయారీ వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం బుధవారం టోకు ధరల ద్రవ్యోల్బణం గణాంకాలను వెల్లడించింది. టోకు ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం 19 నెలలుగా రెండంకెల సంఖ్యపైనే నమోదవుతూ వస్తోంది. అక్టోబర్‌లో ఇది తొలిసారి 8.39 శాతానికి తగ్గింది. గతేడాది నవంబర్‌లో 14.87 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం తాజాగా 5.85 శాతానికి చేరింది. గతేడాది ఫిబ్రవరిలో కనిష్ఠంగా 4.83 శాతం నమోదైన టోకు ధరల ద్రవ్యోల్బణం, మళ్లీ ఇప్పుడు దాదాపు అదేస్థాయికి చేరడం ఊరట నిచ్చే అంశంగా మారింది. ఆహార పదార్థాలు,



టెక్స్‌టైల్స్, కెమికల్స్, కెమికల్ ఉత్పత్తులు, కాగితతం, కాగిత ఉత్పత్తుల ధరలు తగ్గడంతో టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక గత నెల 8.33 శాతంగా ఉన్న ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 1.07 శాతంగా నమోదైంది. కూరగాయల ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 17.61 శాతంగా ఉండగా, ఈ సారి 20.08 శాతం క్షీణత నమోదు చేశాయి. చమురు, విద్యుత్ ద్రవ్యోల్బణం 17.35 శాతంగానూ, తయారీ ఉత్పత్తుల ధరలు 3.59 శాతంగానూ నమోదయ్యాయి. సాధారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటుంది. ఇటీవలే రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు వెల్లడయ్యాయి. అది కూడా 11 నెలల కనిష్ఠంగా ఆర్‌బిఐ లక్షిత స్థాయి దిగువకు చేరి 5.88 శాతంగా నమోదైంది. మరోవైపు రెపో రేట్ల విషయంలో ఇప్పటి వరకు దూకుడుగా వ్యవహరించిన ఆర్‌బిఐ ఫిబ్రవరి నెలలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐడిబిఐ బిడ్ల కోసం గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఐడిబిఐ ప్రైవేటీకరణకు సంబంధించి న ప్రాథమిక బిడ్ల ఆహ్వాన గడువును కేంద్రం పొడిగించింది. గడువు పెంచాలన్న విజ్ఞప్తుల నేపథ్యం లో 2023 జనవరి 7 వరకు బిడ్లను నమోదుకు వెసులుబాటు కల్పించినట్లు దీపమ్ పేర్కొం ది. ప్రభు త్వం, ఎల్ఐసి కలిసి ఐడిబిఐలో తమకున్న 94.71శాతం వాటాలో 60.72 శాతం వాటాను విక్రయించేందుకు అక్టోబరులో బిడ్‌లను ఆహ్వానించిన విషయం విదితమే. ఐడిబిఐ కొనుగోలు చేయాలంటే రూ.22,500 కోట్ల నికర విలువ కలిగి ఉండాలి. గడచిన ఐదేళ్లలో మూడు యేళ్ల




పాటు లాభాలు నమోదు చేసి ఉండాలి. ఒక కన్సార్షియంలో నలుగురు మాత్రమే ఉండాలి. విజయవంతమైన బిడ్డర్లు ఐదేళ్ల వరకు

# 30 కంపెనీలతో అనిల్ అగర్వాల్ డీల్..

**ముంబై, డిసెంబరు 14:** చిప్ తయారీలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముందడుగు వేసిన మొదటి వ్యాపారవేత్త అనిల్ అగర్వాల్. ఈయన తర్వాత టాటా గ్రూప్ కూడా సెమీ కండక్టర్ల వ్యాపారంలోకి ప్రవేశించాలని నిర్ణయించినట్లు ఇటీవల వెల్లడించింది. అయితే దేశంలో సెమీకండక్టర్లు, డిస్ప్లే గ్లాస్ తయారీ కోసం సుమారు 30 జపాన్ కంపెనీలో వేదాంత గ్రూప్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది వ్యాపారం రంగంలో పెద్ద చర్చకు దారితీసింది. జపాన్ రాజధాని టోక్యో నగరంలో జరిగిన వేదాంత అవాన్‌స్ట్రేట్ బిజినెస్ పార్టనర్స్ సమ్మిట్ 2022లో వేదాంత దాదాపు 30 జపాన్ టెక్నాలజీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఎలక్ట్రానిక్స్ తయారీకి కేంద్రంగా మార్చేందుకు వేదాంత కట్టుబడి ఉంది. ఈ రంగంలో అనేక ఉత్పత్తులను దేశంలోనే తయారీ చేసి, దేశంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎగుమతి చేయాలని వేదాంతా గ్రూప్ లక్ష్యంగా పనిచేస్తోంది. ఒప్పందాల ద్వారా సాంకేతికత బదలీ కంటే ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని వేదాంత ముఖ్యమైనదిగా చూస్తున్నట్లు వేదాంత గ్లోబల్‌కు చెందిన డిస్‌ప్లే అండ్ సెమీ కండక్టర్ బిజినెస్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ అగర్వ్ కె హెప్పర్ వెల్లడించారు. వేదాంత గ్రూప్ ప్రస్తుతం మైనింగ్ రంగంలో అతిపెద్ద కంపెనీగా గుర్తింపు పొందింది. గ్రూప్ ఇండియాతో పాటు సౌత్ ఆఫ్రికా, నమీబియా అంతటా వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తూ ప్రపంచంలోని ప్రముఖ చమురు, గ్యాస్ అండ్ మెటల్ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతోంది. అనిల్ అగర్వాల్ కొన్ని నెలల క్రితం తైవాన్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారు ఫాక్స్‌కాన్‌తో భారతదేశంలో సెమీకండక్టర్ చిప్‌లను తయారు చేయడానికి ఒప్పందం కుదర్చుకున్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ 20 బిలియన్ డాలర్ల చిప్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫాక్స్‌కాన్ ఇప్పటికే చెన్నైలో అతిపెద్ద ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కలిగి ఉంది. మహారాష్ట్రకు వెళ్లాల్సి న ప్రాజెక్ట్ గుజరాత్‌కు వెళ్లడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వేదాంత– ఫాక్స్‌కాన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న సెమీకండర్టర్ చిప్ ఫ్యాక్టరీని సుమారు 1000 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇందుకోసం దాదాపు రూ.1.54 లక్షల కోట్లను రెండు కంపెనీలు ఇన్వెస్ట్ చేయనున్నారు.

# బిలియనీర్స్‌లో రెండో స్థానానికి మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** 340 బిలియన్ డాలర్లతో స్పేసస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో ప్రథమస్థానంలో ఉన్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలుతో ఆయన ఆస్తి కరిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ యేడాదిలో ఏకంగా 107 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.84 లక్షల కోట్లను కోల్పోయారు. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానానికి పడిపోయారు. ఆయన స్థానాన్ని బెర్నార్డ్ అర్నాల్డ్ కైవసం చేసుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ తన సంపద జనవరిలో 168. బిలియన్ డాలర్ల నుంచి 100 డాలర్ల పైకి పడిపోయింది. దీంతో బుధవారం నాటికి ఆర్నార్ట్ 172.9 బిలియన్‌ల నికర విలువ కంటే తక్కువగా ఉండడం, బెర్నార్ట్ మస్క్ కంటే 48 శాతం సంపద ఎక్కువ ఉండడంతో మస్క్ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయారు. వరల్డ్ నంబర్ వన్ రిచెస్ట్ జాబితాలో ఉన్న మస్క్ రెండోస్థానానికి పడిపోవడానికి కారణం ఆయనేనని తెలుస్తోంది. సెప్టెంబరు 2021 నుంచి నంబర్ వన్ మల్టీ బిలియనీర్ స్థానంలో ఉన్న మస్క్ ఈ యేడాది 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ కొనుగోలుతో మస్క్ సంపద మంచులా కలిగిపోతూ వస్తుంది. ముఖ్యంగా ఈ డీల్‌ను క్లోజ్ చేసేందుకు తన వద్ద తగినంత నిధులు లేకపోవడంతో ఏప్రిల్‌లో సుమారు 8.5బిలియన్లు, ఆపై ఆగస్టులో మరో 6.9బిలియన్ల విలువైన షేర్లను విక్రయించాడు. దీనికి తోడు ఆర్థిక మాంద్యాన్ని కట్టడి చేసేందుకు ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులు, ఇతర సెంట్రల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను విపరీతంగా




పెంచాయి. వడ్డీరేట్ల పెంపుతో కొనుగోలు దారులు ఖర్చు చేయడం తగ్గించారు. ఖర్చు చేయడం ఎప్పుడైతే తగ్గించారో, ఆటోమొబైల్ తయారీ సంస్థల షేర్లు 50శాతానికి పడిపోయినట్లు తెలుస్తోంది.

# ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ రుణాల సెటిల్‌మెంట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ 2022 సెప్టెంబర్ 30కల్లా రూ.56,943 కోట్ల రుణాలను పరిష్కరించినట్లు తెలియచేసింది. వివిధ ఆస్తుల మానిటైజేషన్ ద్వారా సంస్థల సంఖ్యను కూడా 302 నుంచి 101కు కుదించినట్లు వెల్లడించింది. వీటిలో 88 దేశీయ సంస్థలు కాగా, 13 ఆఫ్‌షోర్ కంపెనీలున్నట్లు పేర్కొంది. జాతీయ కంపెనీ చట్ట అపిల్లేట్ ట్రిబ్యునల్‌కి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ వివరాలు పొందుపరిచింది. రుణ సంక్షోభంలో చిక్కుకున్న కంపెనీలు రిజల్యూషన్ పురోగతిపై తాజాగా సమాచారమిచ్చింది. సెప్టెంబర్ కల్లా అంచనా రుణ పరిష్కారం రూ.55,612 కోట్లు కాగా, మరో రూ.1,331 కోట్ల రుణాలను లాభాల్లో ఉన్న గ్రీన్ సంస్థల ద్వారా చెల్లించినట్లు కంపెనీ ఎండీ నంద్ కిషోర్ తెలియచేశారు. కంపెనీ సంక్షోభంలో కూరుకుపోయే సమయానికి 169 దేశీయ, 133 ఆఫ్‌షోర్ సంస్థలను కలిగి ఉంది. 2018లో తొలిసారిగా రుణ చెల్లింపుల్లో విఫలమైంది. ఇదే సమయంలో రూ.90వేల కోట్ల రుణాలను తిరిగి చెల్లించవలసి ఉండడం విశేషం.

# స్టాక్ సూచీలకు రెండో రోజూ లాభాలే..

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజందా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలు వీచాయి. ఆ అండతో మన సూచీలు ఉత్సాహంగా కదలాడాయి. మరోవైపు దేశీయంగా టోకు ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మన మార్కెట్లకు కలిసొచ్చింది. అయితే సూచీలు గరిష్టాలకు చేరడంతో ఇన్వెస్టర్లు కీలక స్టాక్స్‌లో లాభాలను స్వీకరించారు. దీంతో సెన్సెక్స్ చివరికి 144.61 పాయింట్లు లాభపడి 62,677.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.30 పాయింట్లు పెరిగి 18,660.30 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.



టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి,ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఆరేళ్ల కనిష్టానికి గోధుమ నిల్వలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ గోదాముల్లో డిసెంబరు ఆరంభం నాటికి గోధుమ నిల్వలు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయాయి. మరోవైపు అధిక గిరాకీ నేపథ్యంలో ధరను మాత్రం రికార్డుస్థాయికి చేరాయి. క్రితం యేడాది డిసెంబరు 1న 37.85 మిలియన్ టన్నుల నిల్వలు ఉండగా, ఈ సారి అవి 19 మిలియన్ టన్నులకు పడిపోయాయి. వరుసగా 2014, 2015లో కరువు నేపథ్యంలో 2016లో గోధుమ నిల్వలు 16.5 మిలియన్ టన్నులకు పడిపోయాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే నిల్వలు భారీగా తరిగి పోయాయి. నిల్వలు కరిగిపోతుండడంతో ధరల్ని నియంత్రించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిగణమిస్తోంది.



ఇప్పటికే ఎగుమతులపై నిషేధం వంటి చర్యలు తీసుకున్నా పెద్దగా ప్రయోజనం ఉండడం లేదని నిపుణులు తెలిపారు. ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం ఒకనెలలో అదనంగా రెండు మిలియన్ టన్నుల కంటే ఎక్కువ నిల్వల్ని విడుదల చేయడానికి కుదరదు. కానీ మార్కెట్‌లో డిమాండ్ మ్రాత్రం విపరీతంగా ఉండడం విశేషం. ఎఫ్‌సిఐ గణాంకాల ప్రకారం, నవంబరులో ప్రభుత్వం రెండు మిలియన్ టన్నుల గోధుమల్ని మార్కెట్లోకి వదిలింది. గోధుమల పంట దిగుబడులు ఒక్కసారిగా పడిపోవడంతో కేంద్ర ప్రభుత్వం గత మే నెలలో ఎగుమతులపై నిషేధం విధించింది. అయినప్పటికీ, అప్పటి నుంచి దేశీయంగా ధరలు 28శాతం పెరిగి టన్ను ధర రూ.26,785కు చేరింది. తాజా పంట సీజన్‌లో దిగుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్టోబరుతో మొదలైన తాజా సీజన్‌లో 25.6మిలియన్ హెక్టార్లలో రైతులు గోధుమను సాగుచేస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియ చేస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.